వనిత
గత సారంగి ముజ్ఞ్ పై బలిన్స్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం  fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

4-2-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 4 పేజీలు: 10+4 వెల: 8.00

పంజాబ్ గవర్నర్ పురోహిత్ రాజీనామా

ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్న మహిళా జడ్జి

5వ పేజీ



# ఎన్నికల షెడ్యూలు దగ్గరలోనే..

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముకేష్ కుమార్ మీనా

**విజయవాడ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదల,నోటిఫికేషన్ జారీకి సమయం ఎక్కువగా లేదు. వీలైనంత త్వరగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏరా ్పట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకై తాజా మార్గదర్శకాలన్ని జిల్లాలకు పంపించామని, జిల్లా ఎన్నికల అధికారులు సమగ్ర అవగాహనత చర్యలు తీసుకోవాలన్నారు. వెలగపూడి సచివాలయం నుండి శుక్రవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల వారీగా సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలని పేర్కొన్నారు. 1200 మంది కంటే ఎక్కువ ఓటర్లున్న పోలింగ్ కేంద్రాలలో తప్పనిసరిగా వెబ్ టెలికాస్టింగ్ సదుపాయాన్ని కల్పించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ప్రాంతాల వారీగా వెంటనే మ్యాపింగ్ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామన్నారు.ఎన్నికల్లో దివ్యాంగులు,80 ఏళ్ళుదాటిన వృద్ధులకు ఇంటి వద్ద నుంచే ఓటు వేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.

# అద్వానీకి 'భారతరత్న'



### బిజెపి అగ్రనేతకు దేశ అత్యున్నత పురస్కారం

జనసంఘ్‌లో మొదలై బిజెపి ఆవిష్కర్తగా సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం

వాజ్‌పేయితో కలిసి పార్టీని కేంద్రంలో అధికారంలోకి నడిపిన నేత

విలక్షణ రాజనీతిజ్ఞునిగా ఖ్యాతి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** రాజకీయ కురువృద్ధుడు, బిజెపి అగ్రనేత ఎల్‌కె అద్వానీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్రప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'తో గౌరవించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వెల్లడించారు. దేశాభివృద్ధిలో అద్వానీ పాత్ర కీలకమని కొనియాడారు. 'అద్వానీజీని భారతరత్న పురస్కా >>2

భారత్‌ను ఒకే కుటుంబం, ఒకే పార్టీనుంచి విముక్తి చేసిన అద్వానీ: ప్రధాని మోడీ 2

# మహాపోరుకు 'సిద్ధం'






శనివారం ఏలూరు జిల్లా దెందులూరులో జరిగిన 'సిద్ధం' బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, హాజరైన అసంఖ్యాక ప్రజానీకం

### ఎన్నికల కురుక్షేత్రంలో కౌరవ సైన్యంపై దండెత్తుదాం

### సంక్షేమం, అభివృద్ధిపై దాడి చేయాలని చూస్తున్న విపక్షం

### 57 నెలల్లో 2.55 లక్షల కోట్లు అక్కచెల్లెమ్మలకు జమచేశా

### దెందులూరులో జరిగిన బహిరంగ సభలో సిఎం జగన్

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు :** దుష్టచతుష్టం మీద మహా సంగ్రామానికి నేను సిద్ధం...మీరు సిద్ధమా.. ఎన్నికల కురుక్షేత్రంలో అర్జునుడిలా నన్ను ముందుండి నడిపిస్తే కౌరవ సైన్యంపై పడటానికి నేను సిద్ధం.. రామాయణం, మహాభారతంలో వున్న విలన్స్ అందరూ చంద్రబాబు, పచ్చ మీడియా, దత్తపుత్రుడు, చంద్రబాబు కోవర్టుల రూపేనా ఇక్కడే వున్నారు...తోడేళ్లంతా ఏకమై బాణాలు పట్టుకుని సిద్ధంగా వున్నారు...ప్రతిపక్షం వైపు నుండి చూస్తే జగన్మోహనరెడ్డి ఒంటరిలాగ కనిపిస్తాడు. అయితే నేనెప్పుడూ ఒంటరి కాదు.. నాయకుడి మీద నమ్మకంపై నుండి పుట్టిన సైన్యం నాది...అందుకు ఈ సభ నిదర్శనం...చంద్రబాబు దుష్టసైన్యాన్ని చీల్చి చెండాడటానికి నా సైన్యం, నా కుటుంబ సభ్యులందరూ సిద్ధమేనా అంటూ అశేష జనవాహిని కేరింతలు, హర్షధ్వానాల మధ్య సిఎం జగన్ ప్రసంగం అత్యంత ఉద్వేగపూరితంగా సాగింది. శనివారం ఏలూరు జిల్లాలోని దెందు లూరు జాతీయ రహదారిలో వైఎస్సార్సీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్లనాని అధ్యక్షతన ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లోని 50 నియోజకవర్గాల వైఎస్సార్సీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సిద్ధం ఎన్నికల శంఖారావం బహిరంగ సభలో సిఎం జగన్మోహన రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ గత 57నెలల పరిపాలనలో లంచాలు లేకుండా వివక్షకు తావులేని వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో 175 ఎమ్మెల్యే, 25 మంది ఎంపిలను గెలవాల్సిన అవసరాన్ని తన ప్రజలకు వివరించేందుకే వచ్చాన న్నారు. 1995వ సంవత్సరంలో చంద్రబాబు నాయుడు సిఎంగా పదవి చేపట్టిన నాటి నుండి 14 సంవత్సరాలు సిఎంగా కొనసాగిన కాలంలో ప్రజల భవిష్యత్‌కోసం ఏంచేశారని ప్రశ్నిం చారు. అధికారంలోకి వచ్చేందుకు ప్రక >>2

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ టిడిపిలోకి!

**విజయవాడ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి :** మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలుగు దేశం పార్టీలో చేరనున్నట్లు కీలక సమాచారం.ఈ నెల 8 తరువాత పార్టీ వసంత పార్టీ మారనున్నట్లు ఆయన అనుచరణ వర్గం చెబుతున్నారు. తన నియోజకవర్గంలో మంత్రి జోగి రమేష్ జోక్యంపై అసంతృప్తితో ఆయన పార్టీపై అలిగారు. రమేష్ కారణంగానే కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించట్లేదని ఆవేదనను మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వ్యక్తం చేస్తున్నారు.దీంతో ఆయన టడిపిలో చేరేందుకు సిద్దమయ్యారు. ఈ నెల 8 తరువాత ఆయన పార్టీ మారే అవకాశం ఉంది. సిద్ధం తాను హాజరుకాబోనని కూడా ఆయన ఇప్పటికే స్పష్టంచేశారు. తన నియోజక వర్గంలో మంత్రి జోగి రమేశ్ జోక్యం చేసుకుం టున్నారంటూ వసంత కృష్ణ ప్రసాద్ గతంలో సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లారు. అయితే సీఎం ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదని సమాచారం. మరోవైపు వసంత కృష్ణప్రసాద్ ఇప్పటికే రెండు సార్లు నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలోనే వైకాంగ్రెస్ పార్టీ బిసి వర్గానికి చెందిన జడ్పీటీసీ సభ్యుడు తిరుపతి రావు యాదవ్‌ను >>2

### విశాఖలో రెచ్చిపోయిన ల్యాండ్ మాఫియా

# తహశీల్దార్ దారుణ హత్య

## నిందితుని గుర్తించాం

### ఆరు గంటల వ్యవధిలోనే కేసు కొలిక్కి తెచ్చాం: పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్



**విశాఖ క్రైం- ప్రభాత వార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన విశాఖ రూరల్ తహశీల్దార్ సనపల రమణయ్య హత్య కేసును ఆరు గంటల వ్యవధిలోనే ఛేదించినట్లు పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ప్రకటించారు. శనివారం మధ్యాహ్నం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్వోనుహత్యచేసిన నిందితుడుని గుర్తించినట్లు చెప్పారు. నిందితుడి వేటకై >>2



తహశీల్దార్ రమణయ్య (ఫైల్)

### ఇంటికి వెళ్లి మరీ దుండగుడి దాడి

### నేరస్తుల వేటకై రంగంలోకి దిగిన పది ప్రత్యేక బృందాలు

**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** ప్రపంచ పటంలోనే తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్న విశాఖ మహా నగరంలో ప్రశాంతత కరువైంది. భూ మాఫియా చెలరేగిపోవడంతో తరచూ కిడ్నాప్‌లు, హత్యలు జరుగుతూనే ఉన్నాయి. తాజాతా భూ మాఫియా చేతిలో విశాఖ చినగదిలి రూరల్ తహశీల్దార్ సనపల రమణయ్య బలయ్యాడు. రమణయ్య నివాసం ఉంటున్న కొమ్మాదిలోనే చరణ్ క్యాస్టిల్ అపార్ట్‌మెంట్ వద్దే ఆయన హత్యకు గురయ్యారు. రమణయ్యపై గుర్తు తెలియని వ్యక్తి ఇనుపరాడ్డుతో దాడి చేయగా, ఎమ్మార్వో అక్కడికక్కడే కుప్ప కూలారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాకు నందిగామ మండలం దిమ్మిలాడ గ్రామానికి చెందిన సనపల రమణయ్య (42) విశాఖ రూరల్ ఎమ్మార్వోగా పనిచేస్తూ కొమ్మాదిలోని ఎస్టీబీఎల్ థియేటర్ వెనుకఉన్న చరణ్ క్యాస్టల్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా నాలుగు రోజుల క్రితం రమణయ్య విజయనగరం జిల్లా కొండపల్లి ఎమ్మార్వోగా బదిలీ అయ్యారు. శుక్రవారం నాడు కొండపల్లి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సాయంత్రం ఐదు గంటల సమయంలో కొమ్మాదిలోని తన ఇంటికే చేరుకున్నారు. రాత్రి పది గంటల సమయంలో రమణయ్యకు ఫోన్ రావడంతో అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌కు చేరుకున్నారు. పంచలు కట్టుకున్న ఇద్దరు వ్యక్తులు మాట్లాడి వెళ్లిన తర్వాత మరోవ్యక్తి తహశీల్దార్‌తో మాట్లాడే ప్రయత్నంచేశాడు. కొన్ని నిమిషాల వాగ్వాదం >>2

### వేసవిలో నీటి ఎద్దడి

# నివారణకు చర్యలు

### ప్రణాళిక రూపకల్పన: సిఎస్ జవహర్ రెడ్డి

**విజయవాడ ఫిబ్రవరి3 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో రానున్న వేసవిలో మంచినీటి ఎద్దడి గల గ్రామాలు, ఆవాసాల్లో మంచినీటికి ఇబ్బంది కలగకుండా వెంటనే తగిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో ఆయన కరువు, విపత్తుల నిర్వహణపై తదనంతర చర్యలపై అధికారులతో సమీక్షించారు. ముందుగా రానున్న వేసవి దృష్ట్యా రాష్ట్రంలో తాగునీటికి ఇబ్బంది ఉండే గ్రామాలు, ఆవాసాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా వెంటనే తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభి వృద్ధి శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ రక్షిత మంచినీటి పథకాలు ఇతర తాగునీటి సోర్సులన్నిటినీ పూర్తిగా అందుబాటులో ఉంచుకుని వేసివిలో ఎక్కడా తాడునీటికి ఇబ్బంది కలగకాండా ఉండేందుకు వీలుగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా తీరప్రాంత మండలాల్లోని గ్రామాలు, గిరిజన మారుమూల ప్రాంతాల్లోని ఆవాసాల్లో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది కలగకుండా తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి స్పష్టం చేశారు. గత మిచాంగ్ తుఫానుకు దెబ్బతిన్న పంచాయితీరాజ్, ఆర్ అండ్బి తదితర రహదారుల మరమ్మత్తు పనులను వేగవంతంగా చేపట్టేందుకు కేంద్రం నుండి రావాల్సిన కరువు సహాయనిధులు మంజూరు అయ్యేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.
మిచాంగ్ తుఫాన్ తదనంతరం ఎక్కడైనా పశువులకు దాణా కొరత ఉందా అని సిఎస్ జవహర్ రెడ్డి ఆరా తీయగా ప్రస్తుతం రాష్ట్రంలో దాణా కొరత లేదని వర్చువల్‌గా పాల్గొన్న వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది వివరించారు. అదే విధంగా మిచాంగ్ తుఫానులో పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఇతర పరిహారానికి సంబంధించి కేంద్రం నుండి ఈ నెలలో నిధులు వచ్చే అవకాశం ఉందని సిఎస్ జవహర్ రెడ్డి పేర్కొన్నారు. కరువు ప్రభావిత మండలాలు సహా ఇతర ప్రాంతాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద తగిన ఉపాధి పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పిఆర్ అండ్ ఆర్డీ అధికారులను ఆదేశించారు.

## విఆర్ఎలకు డిఎ రూ. 500కు పెంపు

**విజయవాడ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త ప్రతినిధి:** విఆర్ఏలకు ప్రభుత్వం శుభవార్తను తెలిపింది. వారికిచ్చే డిఎను రూ.300 నుండి రూ.500లకుపెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని సచివాలయ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి వెల్లడించారు. డిఎను పెంచుతూ ఆదేశాలు ఇచ్చిన సిఎం జగన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వాట్సప్ గ్రూపుల్లో తన పేరిట తప్పుడు ప్రచారం జరుగుతోందని, రిటైర్మెంట్ రెండేళ్ల పెంచడం సహా పలు అంశాలలో ఫేక్ మెసేజ్ తిప్పుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదన్నారు. ఉద్యోగులకు 20 శాతం ఐఆర్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరామని, పీఆర్సీ,డిఏ బాయిలు సైతం ఇవ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు. వచ్చే వారంలో గ్రూప్ ఆఫ్ మినిస్టర్ల చర్చలు జరుపుతారని, ఆ సమావేశంలో ఐఆర్ ప్రకటనసహాపలు డిమాండ్లపై ప్రకటన వచ్చే అవకాశం ఉందన్నారు.



### మఠాధిపతులు, పీఠాధిపతుల సూచనలతో

# విస్తృతంగా ధర్మ ప్రచారం

### టిటిడి ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేయడంలో భాగంగా పీఠాధిపతులు, మఠాధిపతులు, స్వామీజీల సముచితమైన సూచనలు,సలహాలు స్వీకరిస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. సనాతన హిందూ ధర్మప్రచారాన్ని చిత్త శుద్ధితో ప్రజలకు చేరువచేస్తున్న తిరుమలతిరుపతి దేవస్థానంపై అవాస్తవ విమర్శల దాడి జరుగుతోందని స్వామీజీలకు విన్నవించారు. మీ ఆశీస్సులతో సలహాలు,సూచనలను శాసనంగా భావించి టిటిడి ధర్మప్రచారానికి పునరంకితం అవుతుందని ఆయన స్వామీజీలకు విన్నవించారు. తమవైపు నుండి ఏవైనా పొరబాట్లు జరిగి ఉంటే తగిన సూచనలు, సలహాలు ఇస్తే వాటిని సవరించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. తిరుమల ఆస్థానమండపంలో మూడురోజులపాటు జరిగే హిందూ ధార్మికసదస్సు శనివారం ఉదయం మఠాధిపతులు, పీఠాధిపతుల సమక్షంలో జ్యోతిప్రజ్వలన >>2

# 'డిఎస్సీ' ఆందోళన ఉద్రిక్తం



జిల్లా కలెక్టర్ కార్యాలయం లోపలికి చొరబడి నిరసనవ్యక్తం చేస్తున్న అభ్యర్థులు

### 'అనంత'లో కదంతొక్కిన అభ్యర్థులు

### డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

### బారికేడ్లు అడ్డుపెట్టినా కలెక్టరేట్ ముట్టడి

**అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో నిరుద్యోగులను దగా చేసే డిఎస్సీ కాదు.. మెగా డిఎస్సీ విడుదల చేయాలంటూ అనంతపురంలో శనివారం నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన డిఎస్సీ, టిటిసి అభ్యర్థులు, నిరుద్యోగులు, నగరంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. టవర్‌క్లాక్ నుంచి కలెక్టరేట్ వరకు వీరి ర్యాలీ కొనసాగింది. సిఎం డౌన్ డౌన్ దగా డిఎస్సీ వద్దు.. మెగా డిఎస్సీ ముద్దు అంటూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వద్దకు వచ్చి బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం అనంతపురం కలెక్టర్ కార్యాలయం ముందు అడ్డంగాఉంచిన బారికేట్లను తొలగించుకొని, పోలీసులను దూసుకుంటూ లోపలికి వెళ్లారు. డివైఎఫ్ఐ నాయకులతో కలిసి కలెక్టర్‌కార్యాలయం ప్రాంగణంలో నిరుద్యోగ అభ్యర్థులు మళ్లీ బైఠాయించి తమ నిరసనను తెలియజేశారు. దీంతో పోలీసులకు నిరుద్యోగులకు తీవ్ర తోపులాటజరిగింది. చివరకువారిని పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు.

**నాలుగేళ్లుగా అదిగో డిఎస్సీ.. అంటూ ప్రభుత్వం నాన్చివేత..**

గతనాలుగున్నర సంవత్సరాలుగా అదిగో మెగా డిఎస్సీ ఇదిగో మెగా డిఎస్సీ అంటూ ఊరిస్తున్న చివరకు మినీ డిఎస్సీ ప్రకటించి నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం నయవంచన చేసిందని డివైఎఫ్ఐ రాష్ట్రనేత రామన్న విమర్శించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరుద్యోగులు >>2



విశాఖపట్నం నావల్ డాక్‌యార్డ్‌లో ఐఎన్ఎస్ సంధాయక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తదితరులు

# ‘డిఎస్సీ’ ఆందోళన ఉద్రిక్తం

>> జైలాయుపు సందర్భంగా డివైఎఫ్ఐ నేతలు మాట్లాడారు.. రామన్న మాట్లాడుతూ.. గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ఊరిస్తూ కేవలం 6100 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. ఇప్పటికే మెగా డిఎస్సీ కోసం డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహించి చివరకు మంత్రి బొత్స ఇళ్లు ముట్టడి, ఛలో సిఎం క్యాంపు కార్యాలయం ముట్టడి, దీక్షలు చేపడితే ఈ సందర్భంగానే వందలాది మందిపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది తప్ప మెగా డిఎస్సీ ప్రకటించ లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీ అభ్యర్థుల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని నోటిఫికేషన్ నాటికి జూన్ వరకు రిటైర్డ్ అవుతున్న ఉపాధ్యాయుల సంఖ్యను కూడా చేర్చి పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెండేళ్ల అప్రెంటీస్ విధానాన్ని తీసుకురావడం ఏమిటి అని ప్రశ్నించారు. ఇది ఎప్పుడో రద్దు చేశారని తిరిగి అప్రెంటీస్ విధానాన్ని తీసుకు రావడం సరికాదన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న డిఎస్సీ అభ్యర్థులను, డివైఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వై.బాలకృష్ణ మాట్లాడుతూ.. 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే 6100 పోస్టులు భర్తీ అనడం నిరుద్యోగులను మోసం చేయడమే అన్నారు. నాలుగు సంవత్సరాల నుంచి 10 లక్షల మంది అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే మెగా డిఎస్సీని ప్రకటించాలని ఇది దగా డిఎస్సీ అని విమర్శించారు. మెగా డిఎస్సీ కోసం ఆందోళనలు కొనసాగుతున్నాయని తెలిపారు. అక్రమ కేసులు బనాయించిన నిర్బంధిస్తే ఉద్యమాలు ఆగవు అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# విస్తృతంగా ధర్మ ప్రచారం

>> చేసి ప్రారంభించారు. తొలిరోజు సదస్సుకు అధ్యక్షతవహించిన టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మప్రచారాన్ని మరింత గొప్పగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ధార్మిక సదస్సు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందుకు హాజరైన మఠాధిపతులు, పీఠాధిపతుల సూచనలు సలహాలతో మరింతగా ధర్మప్రచారాన్ని వేగవతమని ఉద్ఘాటించారు. భారతదేశం పవిత్రభూమి అని, ఇక్కడ వేదాలు ఆవిర్భవించాయన్నారు. సాక్షాత్తు విష్ణుమూర్తి శ్రీరాముడు,శ్రీకృష్ణ రూపాల్లో అవతరించారని చెప్పారు. ఈ దేశంలోనే ధర్మాచరణకు దిక్సూచిగా తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి స్వయంభువుగా అవతరించారని తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో అనేక ధార్మిక, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. హిందూ ధర్మాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేయడంలో భావసారూప్యంఉన్న ఇతర హిందూ మతసంస్థల నిర్వాహకుల నుండి సముచితమైన సూచనలు, సలహాలు స్వీకరిస్తామన్నారు. తాను తొలిసారి టిటిడి ఛైర్మన్‌గా ఉన్న సమయంలో రెండు దఫాలు ధార్మిక సదస్సులు నిర్వహించామన్నారు. దళిత గోవిందం, మత్స్యగోవిందం, గిరిజన గోవిందం వంటి కార్యక్రమాల ద్వారా భగవంతుడిని భక్తుల చెంతకు తీసుకెళ్లామని చెప్పారు.

# మహాపోరుకు ‘సిద్ధం’

>> టీడీపీ మ్యానిఫెస్టోలో కనీసం 10 శాతం హామీలు అయినా చంద్రబాబు నాయుడు హయాంలో అమలు చేశారా లేదా అనేది ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. జగనేపోయే ఎన్నికల సమరంలో వైఎస్సార్సీపీ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రతిపక్షాలు దాడి చేస్తున్నాయని చెప్పారు. చంద్రబాబు హయాంలో అక్క చెల్లెమ్మలకు ఎప్పుడైనా నేరుగా సంక్షేమ కార్యక్రమాలకు సొమ్మును జమ చేశారా అంటూ ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ అధికారం చేపట్టిన తర్వాత 57 నెలల్లో మొత్తం 124 సార్లు బటన్ నొక్కి సంక్షేమ పథకాల క్రింద రూ.2 లక్షల 55 వేల కోట్లు ఆయా ఖాతాలకు జమ చేయడం జరిగిందని వివరించారు. వైఎస్సార్సీపీ అధికారం చేపట్టిన తర్వాత ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యాన్ని ప్రజల చెంతకు తీసుకురావడం జరిగిందని చెప్పారు. కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు ఏ గ్రామంలో చూసినా ఈ సచివాలయ వ్యవస్థ ద్వారా సుమారు 540 రకాల సేవలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. గతంలో 4 లక్షల మంది వరకు మాత్రమే ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు వైఎస్సార్సీపీ అధికారం చేపట్టిన తర్వాత మరో 2.13 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు. ఈ సంక్షేమ పథకాలు, ఉద్యోగాల్లో కూడా తనకు ఇష్టమైన బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు 75 శాతం అవకాశం కల్పించామని చెప్పారు. ప్రతి నెల 1వ తేదీన చిరునవ్వుతో రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల మంది అవ్వ, తాతలకు నెలకు రూ.3 వేల పింఛన్‌ను వాలంటీర్ల ద్వారా అందజేస్తున్నామన్నారు. లంచాలు లేని గ్రామ పాలన తీసుకువచ్చి, ఎటువంటి వివక్ష లేకుండా డిబిటి ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి సొమ్ము జమ చేస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాలు గత టిడిపి హయాంలో ఎప్పుడైనా అమలు చేశారేమో ప్రజలు ప్రతిపక్షాలను ప్రశ్నించాలన్నారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ఇంగ్లీషు మాధ్యమంలో బోధన చేస్తూ సిబిఎస్ఇ సిలబస్ అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. గత 20 సంవత్సరాలుగా భూములపై ఎటువంటి హక్కులు లేని వారికి వైఎస్సార్సీపీ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 35 లక్షల ఎకరాలను శాశ్వత భూహక్కులు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర క్యాబినెట్‌లో 68 శాతం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మంత్రి పదవులు కల్పించడంతో పాటు డిప్యూటీ సిఎం, మండలి ఛైర్మన్, స్పీకర్ వంటి పదవుల్లో సైతం సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ల స్థల పట్టాలు అందించి 22 లక్షల ఇళ్లు నిర్మించి అక్కచెల్లెమ్మలకు అందించడం జరిగిందన్నారు. నామినేషన్ కాంట్రాక్టులకు చట్టం చేసి మహిళల ఆర్థిక పురోభివృద్ధికి వైఎస్సార్సీపీ సహకారం అందించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు నిర్మాణంలో ఉండగా పారిశ్రామిక రంగంవైపు అడుగులు వేస్తూ మరో 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ దశలో పున్నాయన్నారు. ప్రతిపక్షాలకు అసాధ్యం అనుకున్న పనులు సాధ్యం చేశామని, కుల మతాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక పార్టీ ఒక్క వైఎస్ఆర్‌సిపి పార్టీనే అని అన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి వెళ్లి కార్యకర్తలు వివరించాలని కోరారు. జగన్ ఎప్పుడూ ఒంటరి కాదని, తన సైన్యం ప్రజలేనని అన్నారు. పేదింటి భవిష్యత్‌ను మరింత గొప్పగా మార్చేందుకు మరోసారి వైసిపి పార్టీని గెలిపించుకునేందుకు కార్యకర్తలందరూ సైన్యంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు, విద్యా వ్యవస్థపై పెత్తందార్ వ్యవస్థ దాడి చేస్తుందని, దానిని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధంగా వుండాలని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరో చారిత్రక విజయం అందుకునేందుకు వైఎస్సార్సీపీ సిద్ధంగా వుందని సిఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు.

# నిందితుని గుర్తించాం

>> ఇద్దరు ఏసిపిలు, నలుగురు సిఐలు, ఇతర సిబ్బందితో కూడిన పది ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిసి టివి ఫుటేజ్, టెక్నికల్ ఆధారాలు, కాల్ లిస్ట్, వాట్స్ అప్ కాల్స్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. నిందితుడు విమానంలో వెళ్లినట్లు గుర్తించామన్నారు. ఎయిర్‌పోర్ట్ వెరిఫికేషన్ ఆధారంగా నిందితుడు విమానంలో ప్రయాణానికి టికెట్ బుక్ చేసిన ఆధారాలు కూడా ఉన్నాయన్నారు. చాలా సార్లు ఎమ్మార్వో ఆఫీసుకి నిందితుడి వెళ్లినట్లు తేలిందన్నారు. రాత్రి పది గంటల సమయంలో హత్యజరిగిందని, స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ భూవివాదాలే హత్యకు కారణమై ఉండొచ్చన్నారు. నిందితుడి అరెస్ట్ ఒక్కటే పెండింగ్ ఉందని కేసు మొత్తం ఛేదించబడిందనిపేర్కొన్నారు. త్వరలోనే హంతకుడిని పట్టుకుంటా మని ధీమా వ్యక్తం చేశారు.

విశాఖ నగరంలో ల్యాండ్ గ్రాబింగ్ సమస్యలను తమ దృష్టికి తీసుకుని రావాలని పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. స్పందన, వాట్స్ అప్ నెంబర్, డయల్ యువర్ సిపి కార్యక్రమా లలో ఫిర్యాదు చేయాలని తద్వారా త్రిలిటికేషన్ కమిటి, రెవెన్యూ, పోలీస్ ఇతర అధికారుల సమక్షంలో పరిష్కరించబడుతుందన్నారు.



‘పద్మవిభూషణ్’ సాధించిన ప్రముఖ నటుడు చిరంజీవి నివాసానికి వెళ్లి అభినందించిన తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి. చిత్రంలో మంత్రి కోమటిరెడ్డి, రామ్ చరణ్ తదితరులు

# భారత్‌ను ఒకే కుటుంబం, ఒకే పార్టీనుంచి విముక్తి చేసిన అద్వానీ: ప్రధాని మోడీ

**సంబల్‌పూర్,ఫిబ్రవరి 3:** దేశాన్ని ఒకే పార్టీ, ఒకే కుటుంబం హస్తాలనుంచి విముక్తిచేసిన మహనీయుడు లాల్‌కృష్ణ అద్వానీ అని, ఆయనకు భారతరత్న పురస్కారం ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఇచ్చే పురస్కారం అని ప్రధానిమోడీ అన్నారు. ఒడిశాలోని సంబల్‌పూర్‌లో 70వేల కోట్ల విలువైన అభివృద్ధిప్రాజెక్టులుప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ఇద్దరు ఎంపిలతో ప్రారంభం అయిన ఒక పార్టీ ఇపుడు దేశం దాటి నభ్యపంచంలోనే అతిపెద్ద పార్టీగా నిలిచేందుకు కృషిచేసిన మహనీయుడికి ఇచ్చిన గౌరవమని పేర్కొన్నారు. శనివారం రాజకీయ భీష్ముడు కురువృద్ధుడు లాల్‌కృష్ణ అద్వానీకి భారతరత్న పురస్కారం ప్రకటించిన వెంటనే ఆయనకు ఫోన్‌చేసి అభినందించిన మోడీ ఒడిశా సభలో మాట్లాడారు. ఒకప్పుడు బిజెపిని ప్రత్యర్థులు అంటరాని పార్టీగా భావించేవారని అటల్‌బిహారీ వాజ్‌పేయి, అద్వానీలు వారి జీవితాలను పార్టీకి అంకితంచేశారని, ఈతరహా దుష్ప్రచారాన్ని ఖండించి పార్టీని దేశంలోనే అత్యున్నత చోదకశక్తిగా మలచడంలో నిర్విరామకృషిచేసారన్నారు. వంశపారంపర్య వ్యవస్థ, కుటుంబ పాలన, ఒకే పార్టీ హస్తాలనుంచి దేశాన్ని విముక్తిచేయడంలో ఎల్‌కె అద్వాని విశేష కృషిచేసారని, భారత ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత ఉన్నతంగా తీరినచదిద్దారని, జాతీయతాభావాన్ని దేశప్రజలం దరిలోనూ పెంపొందించారని కొనియాడారు. అంతకుముందు సంబల్‌పూర్ ఐఐఎం విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు.

## నా ఆశయాలు, సిద్ధాంతాలకు దక్కిన గౌరవమిది: అద్వానీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నతో కేంద్రం తనను గౌరవించడంపై రాజకీయ కురువృద్ధుడు, బిజెపి అగ్రనేత ఎల్‌కె అద్వానీ స్పందించారు. ఇది తన ఆశయాలు, సిద్ధాంతాలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ భారతరత్న పురస్కారాన్ని అత్యంత వినయం, కృతజ్ఞతతో స్వీకరిస్తున్నాను. ఇది కేవలం నాకు మాత్రమే దక్కిన గౌరవం కాదు. జీవితాంతం సేవ చేయడానికి నేను నమ్ముకున్న సిద్ధాంతాలు, ఆశయాలకు దక్కిన గౌరవంఅని అద్వానీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ శుభ సమయంలో వెన్నుదన్నుగా నిలిచిన కుటుంబ సభ్యులు, ఈ లోకం విడిచి వెళ్లిపోయిన భార్య కమలను గుర్తు చేసుకోవాల్సి న అవసరం ఉందన్న ఆయన వాళ్ల సహకారంతోనే ప్రజలకు సేవ చేయగలిగానని చెప్పారు. వాళ్లే తన బలమని అన్నారు. 14 ఏళ్లలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో వాలంటీర్‌గా చేరినప్పటి నుంచి స్వలాభం కోసం ఏనాడూ ఆలోచించలేదని, నిస్వార్థంగా దేశం కోసమే అంకితభావంతో పనిచేశానన్నారు. ఈ సందర్భంగా భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయతో కలిసి పనిచేసిన రోజులను ఆయన నెమరు వేసుకున్నారు. తనకు ఇంతటి గౌరవం లభించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నాయకులు, సంఘ్ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎల్‌కె అద్వానీని భారతరత్నతో గౌరవిస్తున్నట్లు శనివారం ఉదయం ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా వెల్లడించిన సంగతి తెలిసిందే.

# టిడిపిలోకి!

>> ఇంచార్జ్‌గా ప్రకటించింది. సంక్షేమ పథకాలు పేదలకు బర్త్‌డే కానుక అందుతున్నాయని వసంత ఆరోపించిన బహిరంగంగానే విమర్శించారు.దీని వలన అభివృద్ధి జరుగడం లేదనే అభిప్రాయం వ్యక్తం చేసారు.

నియోజకవర్గంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేదని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. పనులు చేసిన పార్టీ నేతలు ఆస్తులు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:03/02/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 244872
2nd Prize Rs.7000/- 61830
3rd Prize Rs.3500/-
04140 14315 23073 35290 44272
55825 76106 79560 83210 95978
4th Prize Rs.200/-
2017 2218 2222 3856 5243 6652 6895
7835 8568 8986
5th Prize Rs.100/-
0068 1165 1355 5680 6539 6970 7386
7900 9371 9917
6th Prize Rs.50/-
0136 1810 2706 3924 6278 7192 8500
0174 1828 2725 4077 6368 7221 8559
0284 1891 2909 4114 6409 7227 8569
0291 1919 3033 4360 6510 7230 8634
0301 1928 3107 4640 6651 7307 8780
0310 2124 3127 4656 6668 7365 8828
0535 2127 3263 4804 6700 7501 9335
0832 2252 3335 4906 6707 7788 9368
0929 2294 3344 5069 6724 8012 9536
1017 2318 3437 5382 6727 8066 9952
1312 2319 3619 5797 6875 8169
1409 2398 3648 5874 7007 8264
1567 2449 3832 5990 7014 8333
1688 2539 3886 6102 7186 8359
1774 2702 3897 6155 7188 8422

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 347331
2nd Prize Rs.7000/- 86157
3rd Prize Rs.3500/-
00578 09732 11052 25917 29752
39252 46782 61175 77672 79151
4th Prize Rs.200/-
0871 2951 2975 3032 4957 5689 6959
7056 7802 9287
5th Prize Rs.100/-
0150 1595 2085 2559 3651 4595 6442
7397 7530 9470
6th Prize Rs.50/-
0221 2240 3620 4580 5498 6702 8369
0411 2520 3691 4588 5793 6818 8536
1179 2549 3814 4708 5958 6820 8821
1278 2654 4037 4711 5990 6831 8928
1290 2696 4050 4721 6002 6856 8958
1361 2782 4075 4845 6150 6913 9080
1607 2868 4124 4948 6247 7084 9234
1655 3061 4138 5036 6250 7143 9394
1775 3262 4193 5218 6289 7176 9597
1896 3321 4204 5236 6438 7241 9696
1951 3387 4216 5274 6574 7318
2096 3405 4285 5288 6602 7606
2165 3438 4352 5384 6624 7766
2172 3508 4403 5432 6671 8031
2192 3575 4477 5434 6673 8160

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:03/02/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 756131
2nd Prize Rs.7000/- 65067
3rd Prize Rs.3500/-
01806 09338 25376 30316 34572
58213 76950 82807 83623 90571
4th Prize Rs.200/-
0943 2730 2933 4311 4757 5221 6689
8751 9847 9981
5th Prize Rs.100/-
0233 1084 4112 4275 4393 6937 8004
8827 8903 9199
6th Prize Rs.50/-
0173 1700 2595 3817 5014 6876 8663
0201 1719 2619 3856 5722 6886 9054
0266 1831 2798 3879 5749 7141 9313
0523 1899 2831 4011 5767 7327 9347
0558 2082 2862 4094 5819 7430 9387
0578 2091 3153 4097 5898 7569 9461
0722 2107 3250 4143 5950 7580 9648
0892 2181 3276 4211 6020 7739 9687
0916 2187 3283 4283 6115 7948 9770
1075 2191 3400 4513 6277 8233 9990
1106 2200 3443 4523 6288 8314
1181 2212 3510 4534 6528 8525
1453 2231 3676 4544 6740 8530
1454 2260 3752 4593 6773 8547
1692 2297 3761 4807 6795 8606

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 628999
2nd Prize Rs.7000/- 56323
3rd Prize Rs.3500/-
03788 17462 18054 45364 46334
50632 53215 78184 81080 93957
4th Prize Rs.200/-
1370 1383 2334 4021 5881 5908 6138
9168 9579 9705
5th Prize Rs.100/-
1223 2183 2737 4348 6915 7314 7995
8715 9592 9631
6th Prize Rs.50/-
0066 1862 3090 3971 5384 6450 8704
0068 1925 3199 4095 5476 6775 8782
0122 1990 3235 4109 5576 7001 8818
0146 2033 3308 4145 5600 7291 8883
0202 2054 3310 4271 5660 7332 8909
0369 2270 3351 4363 5666 7430 8974
0518 2277 3427 4373 5849 7789 9247
0592 2384 3481 4414 5929 7842 9275
0783 2406 3486 4562 5938 7967 9495
0805 2526 3505 4708 5999 7977 9546
0839 2766 3566 4811 6014 7984
0893 2775 3594 4888 6081 8141
0950 2795 3859 5095 6128 8281
1154 2921 3891 5220 6149 8316
1774 2939 3941 5250 6217 8390

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:03/02/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 174888
2nd Prize Rs.7000/- 97170
3rd Prize Rs.3500/-
07684 09086 39265 42871 46246
51003 51832 77474 84739 97162
4th Prize Rs.200/-
0508 0873 2383 2988 3234 3297 4627
7418 8294 8559
5th Prize Rs.100/-
0175 2071 4964 5593 7313 8004 8239
8381 9013 9694
6th Prize Rs.50/-
0112 2138 3206 4431 6382 7673 8959
0113 2264 3341 4455 6490 7748 9076
0396 2274 3400 4608 6517 7792 9100
0605 2474 3506 4686 6870 7835 9147
0651 2491 3513 4733 7002 7921 9198
0920 2518 3521 4809 7029 8094 9390
0980 2560 3541 4980 7065 8241 9427
1052 2604 3722 4994 7287 8244 9527
1116 2634 3736 5080 7293 8285 9808
1428 2687 3761 5098 7373 8409 9986
1706 2696 3901 5381 7389 8510
1734 2725 4105 5561 7390 8569
1899 2729 4176 5569 7555 8650
1916 2932 4181 5583 7576 8828
1937 3139 4194 5928 7603 8936

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 479852
2nd Prize Rs.7000/- 74077
3rd Prize Rs.3500/-
02319 11186 22629 31958 42901
47776 53466 79685 82723 93903
4th Prize Rs.200/-
1162 2111 3021 3677 5856 6766 7127
7285 8105 8920
5th Prize Rs.100/-
0464 0699 1394 1678 1743 2361 4636
6716 7800 9394
6th Prize Rs.50/-
0035 1918 3452 4874 6582 7636 8979
0190 1932 3493 4943 6667 7767 9040
0206 2005 3519 5006 6730 7969 9188
0302 2007 3570 5332 6741 8069 9349
0324 2057 3572 5529 6792 8162 9432
0523 2119 3585 5937 6794 8218 9478
0535 2223 3639 5960 6879 8257 9762
0639 2260 3817 6018 6889 8313 9788
0671 2503 4107 6186 6984 8699 9790
0851 2716 4204 6234 7002 8750 9811
1055 2720 4267 6250 7042 8776
1213 3033 4297 6269 7160 8838
1305 3140 4448 6297 7205 8855
1790 3152 4552 6399 7318 8950
1831 3210 4704 6559 7475 8977

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:03/02/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 556179
2nd Prize Rs.7000/- 46512
3rd Prize Rs.3500/-
13212 13541 41375 45886 46409
46844 49097 55435 87093 97056
4th Prize Rs.200/-
0023 0457 0854 3130 6154 6165 7506
7946 8390 8822
5th Prize Rs.100/-
0290 1174 1272 1414 3375 4362 5597
5948 6526 9811
6th Prize Rs.50/-
0001 1841 3005 4624 5615 7009 8925
0505 2172 3256 4675 5646 7035 8953
0560 2221 3278 4721 5671 7082 8965
0691 2228 3281 4755 5844 7182 9143
0706 2232 3395 4823 5861 7217 9392
0894 2285 3476 4857 5985 7319 9655
1148 2318 3618 4878 6078 7563 9686
1225 2330 3659 5006 6093 7666 9802
1277 2423 3824 5090 6358 7860 9852
1505 2442 3830 5273 6389 7941 9865
1560 2503 3860 5307 6559 7979
1740 2549 4170 5315 6613 8264
1747 2772 4246 5320 6928 8588
1777 2809 4482 5423 6936 8669
1831 2984 4504 5522 6959 8840

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 843530
2nd Prize Rs.7000/- 90287
3rd Prize Rs.3500/-
13225 21741 22445 22583 47346
55272 58081 85754 86719 95567
4th Prize Rs.200/-
0755 3191 3780 3982 4037 5142 6824
6982 9441 9755
5th Prize Rs.100/-
0521 1303 1813 2222 2238 4616 5212
6121 8345 8386
6th Prize Rs.50/-
0252 1768 3296 5304 6997 8328 9190
0258 1784 3650 5418 7063 8354 9407
0279 1824 3704 5430 7152 8412 9520
0575 1898 3729 5511 7276 8709 9579
0713 1904 3755 5636 7463 8713 9601
0716 1949 3892 5848 7552 8736 9695
0753 1994 4062 5866 7723 8750 9705
0793 2058 4186 5987 7799 8796 9813
1098 2059 4195 6017 7916 8850 9854
1235 2178 4510 6072 7939 8926 9968
1369 2312 4518 6704 7945 8987
1627 2548 4675 6735 7988 8993
1637 2615 4753 6857 8004 9022
1665 3025 4857 6939 8227 9044
1708 3100 5002 6976 8314 9093

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:03/02/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 125887
2nd Prize Rs.7000/- 45661
3rd Prize Rs.3500/-
06116 14184 17288 24404 44631
61019 66020 71079 75946 90118
4th Prize Rs.200/-
0185 0420 0474 1582 3621 4015 6022
8421 8735 9957
5th Prize Rs.100/-
0055 0788 2268 2485 3054 4146 6001
6473 8499 8800
6th Prize Rs.50/-
0138 1881 3633 4756 6470 7474 8962
0207 2055 3713 4791 6600 7558 9026
0223 2099 3725 4917 6732 7634 9070
0273 2335 3780 4957 6815 7665 9135
0470 2431 3793 5030 6832 7991 9215
0508 2435 3937 5297 6839 8092 9355
0737 2582 4000 5336 6842 8113 9374
0765 2653 4035 5487 7014 8219 9568
0800 2666 4242 5495 7030 8298 9742
1210 2934 4248 5560 7111 8604 9871
1502 2943 4301 5827 7206 8661
1525 3225 4471 6125 7242 8674
1787 3394 4534 6226 7244 8711
1811 3413 4540 6448 7273 8748
1842 3543 4653 6466 7434 8783

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 934633
2nd Prize Rs.7000/- 57343
3rd Prize Rs.3500/-
10840 20441 46524 53902 63936
80104 85183 87375 88610 94766
4th Prize Rs.200/-
1278 1776 2974 5203 6378 7165 7742
8240 8688 9449
5th Prize Rs.100/-
0200 0339 0844 2710 2733 2996 3320
3873 6975 7662
6th Prize Rs.50/-
0153 1717 3271 4763 6716 8241 9366
0262 1891 3457 4831 6744 8257 9440
0494 1895 3548 4960 7189 8286 9476
0686 1924 3731 4973 7224 8553 9552
0880 2123 3752 5344 7231 8614 9607
0941 2126 4046 5349 7403 8632 9720
0944 2364 4054 5444 7408 8762 9734
1028 2404 4145 5520 7434 8927 9892
1061 2677 4207 5781 7607 8997 9924
1452 2871 4227 5909 7690 9008 9937
1468 3007 4477 6299 7990 9051
1493 3013 4546 6418 8112 9139
1517 3032 4568 6591 8163 9200
1577 3093 4578 6592 8169 9264
1664 3205 4676 6601 8179 9362

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:03/02/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 169624
2nd Prize Rs.7000/- 25541
3rd Prize Rs.3500/-
14739 25430 36585 47167 58106
58832 69133 71382 82558 93371
4th Prize Rs.200/-
1065 1570 2452 2489 2655 3543 4105
4706 7547 8406
5th Prize Rs.100/-
0515 2079 2229 3825 5516 5583 6212
7979 8528 9108
6th Prize Rs.50/-
0025 1473 2321 4070 5802 7021 8558
0353 1491 2567 4090 5864 7089 8825
0424 1546 2687 4120 5908 7221 8867
0468 1628 2719 4231 5935 7349 9125
0543 1688 2945 4404 6047 7501 9390
0634 1714 3093 4431 6101 7539 9411
0832 1801 3179 4462 6222 7626 9448
0839 1891 3412 4577 6248 7650 9539
0903 1906 3506 4662 6301 7721 9610
0909 1959 3592 4806 6418 7893 9843
1013 1969 3600 4840 6747 8207
1016 2040 3641 5125 6851 8210
1137 2073 3833 5231 6877 8213
1347 2130 3955 5440 6887 8342
1472 2154 4030 5524 6939 8456

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 357918
2nd Prize Rs.7000/- 81256
3rd Prize Rs.3500/-
13944 24905 35868 46739 57233
68368 68954 79976 81805 92520
4th Prize Rs.200/-
1835 2606 2663 2702 3695 3909 3986
4534 7266 8621
5th Prize Rs.100/-
0273 2009 2023 2061 3785 5700 7264
8526 8656 9839
6th Prize Rs.50/-
0033 1903 3190 4019 6221 7436 9263
0096 1917 3304 4086 6295 7454 9329
0099 1983 3436 4535 6390 7464 9470
0141 2263 3437 4546 6394 7574 9578
0341 2273 3458 4716 6472 7637 9609
0579 2488 3488 4819 6670 7653 9657
0673 2510 3673 4923 6709 7663 9942
0815 2608 3697 4944 6821 7679 9947
1175 2641 3760 5154 6967 7725 9971
1247 2700 3761 5177 7032 7951 9977
1307 2711 3898 5326 7091 8134
1588 2880 3929 5604 7171 8154
1613 3007 3985 5900 7232 8333
1677 3076 3994 6017 7278 8896
1889 3087 4011 6115 7435 9108

# తహశీల్దార్ దారుణ హత్య

>> తర్వాత పదునైన ఆయుధంతో ఎమ్మార్వోపై పలు మార్లు దాడి చేశాడు. దీంతో వాచ్‌మెన్ కేకలు వేయడంతో దుండగుడు అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర గాయాలైన తహశీల్దార్ రమణయ్య అక్కడికక్కడే కుప్పకూలాడు. వెంటనే వాచ్‌మెన్ తహశీల్దార్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. దీంతో వారు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున సుమారు 3గం.ల సమయంలో మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీస్ కమిషనర్ రవిశంకర్, జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకీరప్ప, డిసిపి-1, మణికంఠ ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. మాస్క్ వేసుకున్న నిందితుడిని, ఎమ్మార్వో వారిస్తున్నట్లు అలాగే రాడ్‌తో తహశీల్దార్‌పై దాడి చేయడం వంటి దృశ్యాలు సిసి ఫుటేజ్‌లో రికార్డు అయ్యింది.

తహశీల్దార్ రమణయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రమణయ్య, గత పదేళ్లుగా డిప్యూటీ తహశీల్దార్, కలెక్టరేట్‌లో ఏవోగా విధులు నిర్వహించారు. వజ్రపు కొత్తూరు, పద్మనాభం, విశాఖ రూరల్ చినగదిలి మండలాల్లో రమణయ్య ఎమ్మార్వోగా పనిచేశారు. ఈ ఘటన ఎందుకు జరిగిందనేదానికంటే ఇప్పుడు, విశాఖలో పోలీసుల పనితీరు, ప్రజల రక్షణపైనే అనుమానాలు కలుగుతున్నాయి. ఒక ప్రభుత్వాధికారికే రక్షణ కరువైనపుడు , ప్రజల పరిస్థితి ఏంటనేప్రశ్నలు వినిపిస్తున్నాయి. విశాఖను ఎపి ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా చెబుతారు. దాంతో పాటు, విశాఖలో ల్యాండ్ మాఫియా ఆగడాలు గురించి కూడా తరచూ వార్తలు వింటూ ఉంటాం.. కాని... ఈ రెండింటితో విశాఖ పేరు బాగా వినిపించింది. మాఫియా ఆగడాల ద్వారానే ఇప్పుడు ఈ ఘటనతో మరోసారి భూ దందాలకు అడ్డాగా విశాఖ మారిందనడాన్ని రుజువు చేసింది.

# అద్వానీకి ‘భారతరత్న’

>> రంతో గౌరవించనున్నాం. ఆయనసతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపా. ఈ తరానికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. క్షేత్రస్థాయి నుంచి జీవితాన్ని ప్రారంభించి.. ఉపప్రధానిగా దేశానికి సేవ చేశారు. పార్లమెంట్‌లో ఆయన అనుభవం మనకు ఎన్నటికీ ఆదర్శప్రాయం. అద్వానీజీ సుదీర్ఘ రాజకీయ జీవితం నుంచి మనం ఎన్నో నేర్చుకోవచ్చు. జాతి ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని పెంపొందించే దిశగా అసమాన కృషి చేశారు. ఆయనకు ఈ పురస్కారం దక్కడం సంతోషంగాఉంది. ఆయనతో కలిసి మాట్లాడే అవకాశం రావడం, ఆయన నుంచి నేర్చుకోవడం నా అదృష్టంగా భావిస్తా’ అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు.

**14 యేళ్లకే ఆర్ఎస్ఎస్‌లోకి..**

అద్వానీ పూర్తి పేరు లాల్‌కృష్ణ అద్వానీ. 1927 నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీ (ప్రస్తుతం పాక్‌లో ఉంది)లో జన్మించారు. అక్కడే సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. 1941లో తన పద్నాలుగేళ్ల వయసులో ఆయన ఆర్ఎస్ఎస్‌లో చేరారు. 1947లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరాచీ విభాగం కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. పాక్‌లోని హైదరాబాద్‌లో గల డిజి నేషనల్ కాలేజీలో న్యాయవిద్యను పూర్తి చేశారు. దేశ విభజన తర్వాత ముంబయిలో స్థిరపడిన అద్వానీ.. రాజస్థాన్‌లో సంఘ్ ప్రచారక్‌గా పనిచేశారు. 1957లో ఢిల్లీకి వెళ్లి జన్‌సంఘ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించారు. 1967లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా గెలిచారు. 1970-72లో భారతీయ జనసంఘ్ ఢిల్లీ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆర్గనైజర్ అనే పత్రికలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పనిచేశారు.

**రాజ్యసభ సభ్యుడిగా పార్లమెంట్‌లోకి..**

1970లో ఢిల్లీనుంచి రాజ్యసభ సభ్యుడిగా తొలి సారి ఎన్నికయ్యారు. 1976లో గుజరాత్ నుంచి రెండోసారి రాజ్యసభకు వెళ్లారు. 1977-80లో జనతాపార్టీ ప్రధానకార్యదర్శి వ్యవహరించారు. ఆ పార్టీ ప్రభుత్వంలో 1977-79 వరకు సమాచార, ప్రసార శాఖ మంత్రిగా పనిచేశారు. 1980లో జనతా పార్టీ ఓటమి పాలైన అనంతరం రాజ్యసభలో కొంతకాలంపాటు ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు.

**భారతీయ జనతా పార్టీని స్థాపించి..**

1980లో అద్వానీ సహా కొంతమంది జనసంఘ్ నేతలు జనతా పార్టీని వీడారు. ఆ తర్వాత వాజ్‌పేయితో కలిసి 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ (బిజెపి)ని స్థాపించారు. 1982లో మధ్యప్రదేశ్ నుంచి మూడోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1996లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజ్‌పేయి ప్రధానిగా బాధ్యతలుచేపట్టారు. కానీ,ఆ ప్రభుత్వం 13రోజులకే కూలిపోయింది. తర్వాత 1998లో మిత్రపక్షాలతో కలిసి బిజెపి మళ్లీప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. 1999లో జరిగినఎన్నికల్లో గాంధీ నగర్ లోక్‌సభ స్థానంనుంచి అద్వానీ గెలిచారు.

## వారం - వర్జ్యం

తేది : 04-02-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
నవమి సా.5.50, విశాఖ ఉ.7.20,
వ.ఉ.11.25-1.04,
దు.సా.4.36-5.22 శ్రావణ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కార్యక్రమాలలో స్పష్టత లోపిస్తుంది. ప్రయోజనాలకు ముప్పువాటిల్లదు.

**వృషభం :** జీవిత భాగస్వామి సలహాలను సంప్రదింపులను పాటిస్తారు. రుణాలు తీరుస్తారు.

**మిథునం :** క్రయవిక్రయాలపట్ల ఆసక్తి చూపుతారు. నూతన వస్తు వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** ఇధనాన్ని ఇచ్చిపుచ్చుకునే విషయంలో జాగ్రతలు పాటించండి.

**సింహం :** ముఖ్యమైన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలంగానే ఉంటుంది.

**కన్య :** రాయబారాలు మధ్యవర్తిత్వాలు చోటు చేసుకుంటాయి. సభలు, సమావేశాలు నిర్వహిస్తారు.

**తుల :** ఇంతకాలం మీకు రావలసిన ప్రయోజనాలకు అడ్డుపడుతున్నటు వంటి అధికారికి బదిలీ కలుగుతుంది.

**వృశ్చికం :** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి సమస్యలపైన దృష్టిని సారిస్తారు.

**ధనుస్సు :** రాజకీయ పరపతి ఉపకరిస్తుంది. వీసా, పాస్‌పోర్ట్ వంటి వ్యవహారాలకు అనుకూలం.

**మకరం :** కీలక స్థానాలలోని వారి నుండి ముఖ్యమైన వాగ్దానాలను తీసుకుంటారు.

**కుంభం :** మీకు ఎదురైన సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించుకోగలుగుతారు.

**మీనం :** ఒక నిర్ణయాన్ని తీసుకునేటప్పుడు ఇతరుల సలహాలను కూడా పరిగణలోనికి తీసుకోవడం చెప్పదగినది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాజధానిగా తిరుపతి

## కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్



గూడూరులో ప్రచారం చేస్తున్న చింతా మోహన్.

**గూడూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తిరుపతిని రాజధానిగా చేస్తామని కేంద్ర మాజీమంత్రి డాక్టర్ చింతామోహన్ స్పష్టం చేశారు. గూడూరులో శనివారం చింతామోహన్ ఆధ్వర్యంలో మార్పుకావాలి కాంగ్రెస్ రావాలి కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరులో ఆయన ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ కరపత్రాలు పంచిపెట్టారు. అనంతరం టవర్‌క్లాక్ సెంటర్‌లో మీడి యాతో ఆయన మాట్లాడారు. 300ఏళ్ల క్రితం వీరబ్రహ్మేంద్రస్వామి రాసిన కాల జ్ఞానంలో కూడా తిరుపతి రాజధాని అవుతుందని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి రాగానే తిరుపతి రాజధాని అవుతుందని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలతో పదేళ్లుగా అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు లక్షలాది మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రానికి దుగరాజపట్నం, మన్నవరం భెల్ ప్రాజెక్టులను తీసుకొస్తే, దాన్ని రాష్ట్రప్రభుత్వాలు నిర్వీరనయం చేశాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో దళితుట పట్ల అంటరానితనం రాజ్యమేలుతోందని విమర్శించారు. ఎలాంటినేరం చేయని దళితుడు, అమాయ కుడైన కోడికత్తి శీనును జగన్ ప్రభుత్వం ఐదేళ్లుగా జైల్లోనే ఉంచి అతని కుటుంబాన్ని మానసిక క్షోభకు గురిచేస్తోందని ధ్వజమెత్తారు. అసలు కోడికత్తి సీనులో శీను ఉన్నాడు గాని కోడికత్తి లేదన్నారు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న అప్పటి ఓ ఎమ్మెల్యే ఎయిర్ పోర్టులోకి బాటిల్లో రక్తాన్ని తీసుకొచ్చి జగన్‌మోహన్‌రెడ్డి చొక్కాకు పూసి కోడికత్తి డ్రామాలాడారన్నారు. చంద్రబాబు పేదలద్రోహి అని విమర్శించారు. బాబు పాల నలో పేదలు దగా పడ్డారని ఆరోపించారు. చంద్ర బాబు ఇళ్లు కట్టుకోమని పేదలకు చెప్పి, ఇళ్లుకట్టు కున్న పేదలకు ఒక్కపైసా కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తిరుపతిని రాష్ట్ర రాజధానిగా చేస్తామన్నారు. తిరుపతి రాజ ధాని వద్దనే దమ్ము ధైర్యం జగన్, చంద్రబా బులకు ఉందా అని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంటా శ్రీనివా సులురెడ్డి,పట్టణ, మండల అధ్యక్షులు భాస్కర్‌రావు, దర్శి నాగభూషణం, తిరుపతి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మెదూరు శ్రీనివాసాచారి, ఐఎన్‌సీ ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రాపూరు బ్రహ్మయ్య, నియోజకవర్గ ఛైర్మన్ గుంటమడుగు సుబ్బరామ రాజు, పర్వ తాలశీను, అనిల్‌కుమార్, సయ్యద్ తాజుద్దిన్, నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అద్వానీకి 'భారతరత్న' హర్షణీయం: చంద్రబాబు

**అమరావతి, పిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న'కు ఎల్‌కె అద్వానీ ఎంపిక కావటం అభినందనీయమని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఎంతో ఆదర్శప్రాయమైన కృషి, దేశం పట్ల అంకితభావంతో ఎనలేని గుర్తింపు పొందారని ప్రశంసించారు. పండితుడు, రాజనీతిజ్ఞుడు అయిన అద్వానీ దేశానికి అసాధారణమైన కృషి చేశారని పేర్కొన్నారు. ఆయనతో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందని, ఆయన నిజమైన ఆప్యాయత, స్వభావం ప్రతి ఒక్కరిపై శాశ్వత ముద్ర వేస్తుందని చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈమేరకు అద్వానీతో ఆయన కలిసి ఉన్న ఫొటోను బాబు షేర్ చేశారు.

# ధార్మిక కార్యక్రమాలతో భారత్‌కు విశ్వగురుస్థానం

## తిరుమలలో ధార్మికసదస్సులో స్వామీజీలు

**తిరుమల,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిచెందిన అతిపెద్ద హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో విస్తృతంగా నిర్వహించే ధార్మిక కార్యక్రమాలతో భారత్‌కు విశ్వగురు స్థానం లభించే అవకాశం ఉందని పలువురు స్వామీజీలు ఆకాంక్షించారు. తిరుమల ఆస్థానమండపంలో మొదలైన ధార్మిక సదస్సు తొలిరోజు శనివారం ఉదయం జరిగిన స్వామీజీల అనుగ్రహ భాషణంలో ధర్మప్రచారంపై విస్తృతంగా వారివారి అభిప్రాయాలు వెల్లడించారు. ధర్మప్రచారాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్ళాలని, భజన మండళ్ళద్వారా పిల్లలకు భగవద్గీత, సంస్కృతం నేర్పించాలని కడప బ్రహ్మంగారి మఠం విరజానందస్వామి తెలిపారు. భజనల్లో పిల్లలను భాగస్వాముల్ని చేయాలన్నారు. శ్రీరాముడు, శ్రీవేంకటేశ్వరుని తత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు టిటిడి కృషి చేయాలన్నారు. స్థితప్రజ్ఞానందసరస్వతిస్వామి అనుగ్రహభాషణంలో ప్రతి పౌరుడు హిందూ సంస్కృతిని, సంప్రదాయాలను గౌరవించాలన్నారు. ప్రతి సంవత్సరం టిటిడి ఈ తరహా ధార్మికసదస్సు నిర్వహించాలన్నారు. బాలబాలికలను చిన్న వయసు నుండే సనాతన ధర్మంవైపు నడిపించాలన్నారు. ఏర్పేడు వ్యాసాశ్రమం పరిపూర్ణానందస్వామి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోనూ ధర్మప్రచారం జరగాలన్నారు. భారతదేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలవడానికి ధర్మమే కారణమన్నారు. నెల్లూరు హరితీర్థానందస్వామి మాట్లాడుతూ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఓ ధర్మారెడ్డి మానవుల్లో ధర్మబీజాలను నాటాలని ధృఢసంకల్పం చేయడం అభినందనీయమన్నారు. భక్తులు టిటిడికి ఇస్తున్న ఆస్తులకు రక్షణ కల్పించి ధార్మిక కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. గన్నవరం చిదానంద ఆశ్రమం సత్యానందభారతి అనుగ్రహభాషణంలో టిటిడి ధార్మిక కార్యక్రమాలు పెద్దఎత్తున కొనసాగించాలన్నారు. ధర్మప్రచారపరిషత్ కార్యక్రమాలు రాష్ట్రానికి పరిమితం గాకుండా విశ్వవ్యాప్తం కావాలన్నారు. శక్తిపీఠం రమ్యానందభారతి వ్యాఖ్యానంలో హిందూ మతం గతంలో భారతదేశానికి మాత్రమే పరిమితమైందని, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. తిరుమల శ్రీవారి ఆలయాన్ని దర్శించుకునేవారి సంఖ్య ఏటా పెరుగుతుండటమే ఇందుకు నిదర్శనమన్నారు. హిందూ సనాతన ధర్మాన్ని ప్రచారం చేయడంలో ఎస్వీభక్తిఛానెల్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విజయవాడ అష్టాక్షరిసంపత్ కుమార్‌రామానుజ జీయర్‌స్వామి వ్యాఖ్యానిస్తూ టిటిడిలో చాలామంది ఆగమ, పురాణ, వేదపండితులు ఉన్నారు.



తుని తపోవనం సచ్చిదానం దసరస్వతి మాట్లాడుతూ పుస్తకప్రసాదం పంపిణీ పటిష్టం చేసి విస్తృతం చేయాల న్నారు. వేదపండితులకు ప్రోత్సా హకాలను పెంచడం శుభపరిణామమన్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ విలువైన సూచనలు చేసిన పీఠాధిపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల్లో వైఎస్సార్ ఆలౌట్

## ప్రజా వ్యతిరేక సునామీలో జగన్ కొట్టుకుపోవటం ఖాయం

## ఓటమి భయంతోనే వైఎస్సార్సీ అవాకులు,చవాకులు

## రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్య



**అమరావతి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధినేత చంద్రబాబు'రా కదలిరా..' సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి వైకాపా ఫ్యాన్ రెక్కలు విరిగిపోతున్నాయని, ప్రజావ్యతిరేక సునామీలో వైకాపా ప్రభుత్వం కొట్టుకుపోవటం ఖాయమనే భయం జగన్‌రెడ్డిలో కొట్టొచ్చినట్టు కన్పిస్తోందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. మారీచుడు యజ్ఞాన్ని భగ్నం చేసినట్టు రాష్ట్ర అభివృద్ధిని, ప్రజాసంక్షేమాన్ని ధ్వంసం చేసిన మీకు ఓటనే ఆయుధంతోరాజకీయ సమాధికట్టటం ఖాయమన్నారు. యుద్ధానికి ముందే ఓటమి ఒపునపకున్న పిరికిపంద జగన్‌రెడ్డి మాపై విమర్శలు చేయటమా? అని ప్రశ్నించారు.. తాడేపల్లి ప్యాలెస్ గేటు ముందు శాపనార్థాలు పెడుతున్న వైకాపా ఎమ్మెల్యేలే మీ ఓటమికి సజీవ సాక్ష్యాలని పేర్కొన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలను కలిసేందుకు కూడా ఇష్టపడని జగన్ పెత్తం దారుడు కాక మరేంటని ప్రశ్నించారు..రాష్ట్రంలో సంక్షేమం కన్పించటం లేదని, ధరలు, పన్నులు, చార్జీల బాధుడుతో ప్రజలనడ్డి విరిచేయటమేనా? సంక్షేమం అంటే అని నిలదీశారు. 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీచేస్తానని హామీ ఇచ్చి, జాబ్ క్యాలెండర్‌తో యువత భవితను ప్రశ్నార్థకం చేశారన్నారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెబుతూ, అదే నిజమని ఇన్నాళ్లూ నమ్మించిన జగన్‌రెడ్డిని మరోసారి నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. 2024 ఎన్నికల్లో వైకాపా ఆలౌట్ అవ్వటం ఖాయమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# అద్వానీకి 'భారతరత్న' సంతోషకరం: అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతరత్న పురస్కారానికి ఎంపికైన భాజపా అగ్రనేత అద్వానీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని రాష్ట్ర టిడిపిఅధ్యక్షుడు అచ్చెన్నాయుడు శనివారం సాయంత్రం ప్రకటన చేశారు. అద్వానీ రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారన్నారు. కష్టపడి నిబద్ధతతో పనిచేసిన వారికి గౌరవం దక్కుతుందనటానికి ఇదే ఉదాహరణ అని పేర్కొన్నారు. అద్వానీ తన రాజకీయ రంగ ప్రవేశం నుంచి క్రియాశాల రాజకీయాల నుంచి వైదొలగేవరకు హుందాగా రాజకీయాలు చేశారన్నారు. కేంద్ర హోంమంత్రిగా, దేశ ఉప ప్రధానిగా అద్వానీ దేశ ప్రజలకు అందించిన సేవలుఎనలేనివని కొనియాడారు.. 2004లో ప్రతిపక్షనాయకుడిగా పార్లమెంట్‌లో కీలక పాత్ర పోషించారని అచ్చెన్నాయుడు తన ప్రకటనలో పేర్కొన్నారు.

# 5,6 తేదీల్లో చంద్రబాబు 'రా..కదలిరా' పర్యటన

**అమరావతి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నిర్వ హిస్తున్న 'రా. కదలిరా' కార్యక్రమం తాజా వివ రాలను శనివారం సాయంత్రం పార్టీవర్గాలు వెల్ల డించాయి. ఈనెల 5,6 తేదీల్లో మూడు ప్రాం తాల్లో ఆయన 'రా కదలిరా' సభల్లో పాల్గొన నున్నారు. 5వ తేదీ అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో మాడుగుల, ఏలూరు పార్లమెంట్ పరిధిలో చింతలపూడి సభల్లో ప్రసంగిస్తారు. 6వ తేదీ చిత్తూరు పార్లమెంట్ పరిధిలోని జిడి నెల్లూరు సభలో పాల్గొంటారు. ఇప్పటిదాకా 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో 'రా కదలిరా' సభ లు జరిగిన విషయం విదితమే.

# శ్రీవారి ఆశీస్సులతో మంచి జరగాలి



**తిరుమల,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకుశుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులుతెలిపారు. శనివారం ఉదయం వేంకటేశ్వరస్వామిని విఐపి బ్రేక్‌లో కేంద్ర సహాయమంత్రి మురుగన్, ఎంఎల్‌సి రాంగోపాల్‌రెడ్డి, సినీనటుడు శివారెడ్డి వేర్వేరుగా దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాష్ట్రంలో తగ్గిన శిశుమరణాలు

## ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జె.శ్రీనివాస్



శిశిమరణాలు నియంత్రణపై జరిగిన శిక్షణ సదస్సునలో మాట్లాడుతున్న కమిషనర్ జె.శ్రీనివాస్

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** శిశు మరణాల రేటును తగ్గించే దిశలో వైద్యులు, ఆరోగ్యకార్యకర్తలు, ఆశా వర్కర్లు అత్యంత శ్రద్ధను పెట్టాలని ఏపీ ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జె.శ్రీనివాస్ ఆదేశించారు.ఈ విష యంలో ఏపీ సీఎం జగన్ అత్యంత దృష్టిని కేంద్రికరించి,ఎప్పటికప్పుడు అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నా రన్నారు. నవజాత, చిన్న పిల్లల అనా రోగ్యం నివారణంశాలపై తీసుకోవాల్సిన అంశాలపై ఆరోగ్య.కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర స్థాయి సదస్సును అయిదురోజుల పాటు నిర్వ హించింది.ఈ సదస్సు ముగింపు కార్యక్రమంలో జె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమం ద్వారా గ్రామాలో గర్భిణులకు పరీక్షలు నిర్వహిస్తున్నాం. హైరిస్క్ గర్భిణులకు సీహెచ్‌వోలు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. రాష్ట్రంలో మరో 12 నవ జాత సంరక్షణ కేంద్రాలు, 5 నియోనాటల్ ఇంటెన్సివ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.గతంలో 12శాతం ఉన్న శిశు మరణాలను 6శాతం తగ్గించామన్నారు. విజయ వాడలోని స్టేట్ రిసోర్స్ కేంద్రాన్ని త్వరలో అందు బాటులోకి తీసుకుని వస్తామన్నారు.రాష్ట్రంలో మతా శిశు మరణాల రేటును తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలన్ని తీసుకోవాలని ముఖ్యమంత్రి జగన్ పదే,పదే చెబుతున్నా రన్నారు.పుట్టిన బిడ్డను కాపాడాలని, ఆరోగ్యవం తమైన సమాజాన్ని నెలకొల్పాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గర్భిణుల్లో పోషకాహారలోపం, రక్తహీనత విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు.హైరిస్క్ గర్భిణులకు రానుపోనూ ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.శిక్షణ పొందిన మాస్టర్ ట్రయినర్లు వారి,వారి రీజియన్‌లలో తిరిగి సమర్ధవంతంగా శిక్షణను ఇవ్వాలన్నారు.టీఓటీ ప్రధాన ఉద్దేశం నెరవేర్చే దిశలో పిడియాట్రీషి యన్లు ,స్టాప్ నర్సులు కృషి చేయాలని నివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ పరిశీలకులుగా ఢిల్లీ నుండి డాక్టర్ వీరేంద్రకుమార్,మధ్యప్రదేశ్ నుండి డాక్టర్ అమిత్ ద్వివేది, జెడి చైల్డ్ హెల్త్,ఇమ్యూనైజేషన్ డాక్టర్ అర్జునరావు, డాక్టర్ విక్రమ్‌రెడ్డి,డాక్టర్ విజయ కుమార్‌రెడ్డి, విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రి పెడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఇందిర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాయి మందిరానికి యాచకుడి రూ.లక్ష విరాళం

**విజయవాడ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ, ముత్యాలంపాడు లోని సాయి బాబా మందిరం అభివృద్ధికి అక్కడ భిక్షమెత్తు కుంటూ జీవిస్తున్న యాదిరెడ్డి రూ.లక్ష విరా ళాన్ని అందచేశారు. నగదును మందిరం గౌర వాధ్యక్షులు పూనూరు గౌతంరెడ్డికి అందచేశారు. యాదిరెడ్డి సాయిబాబా మందిరం దగ్గరలోనే బిక్షాటన చేస్తున్నారు. సాయిసేవలో నిమగ్నమై ఉంటున్నారు.ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ తాను మందిరం వద్ద బిక్షాటన చేసి సంపాదించిన మొత్తాన్ని స్వామికే ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. తన జీవితం బాబాకే అంకితమని, భవిష్యత్తులో తాను సంపాదించిన ప్రతి రూపాయి దైవకార్యాలకే వినియోగిస్తా నన్నారు. ఇప్పటి వరకు ఆయన మందిరానికి రూ.8.54 లక్షల విరాళమిచ్చారని పూనూరి గౌతంరెడ్డి తెలిపారు. అనంతరం యాదిరెడ్డిని వారు సత్కరించారు.

# నుదుటిపై నామాలు, చెవుల్లో కాలిఫ్లవర్‌తో తెలుగుయువత వినూత్న నిరసన




**తిరుపతి,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 57నెలల కాలంలో నిరుద్యోగంపై కనీసం మాట్లాడకుండా...ఎన్నికల నోటిఫికేషన్ ముందు డిఎస్‌సి నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించడం మోసం చేయడమేనని తెలుగుయువత నాయకులు అన్నారు. గత ఐదేళ్ళుగా ఉద్యోగాలు భర్తీచేయలేని ఈ ప్రభుత్వం ఉన్నఫళంగా ఎన్నికలు ముందు ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదీ వైసిపి నేతల మాయమాటల్లో మోసమేనని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు, అధికారప్రతినిధి కంకణాల రజినీకాంత్‌నాయుడు, తెలుగుయువత నేతలు తోటవాసు, కృష్ణయాదవ్, హేమంత్‌రాయల్, కరణంసందీప్, వెంకటేశ్‌యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రఫీ, శ్రీరామ్‌బాబి, పవన్, రాఘవ సంతోష్ తదితరులు వైసిపి ప్రభుత్వం నిరుద్యోగయువతను చేస్తున్న మోసంపై నుదుటిన నామాలు ధరించి, చెవుల్లో కాలిఫ్లవర్ పువ్వులు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఐదుసంవత్సరాలుగా తాడేపల్లిప్యాలెస్ లో నిద్రపోతున్న వైఎస్ జగన్ ఎన్నికలు వస్తున్నాయని, ఈ తరుణంలో యువతను నమ్మించేందుకు డిఎస్‌సి గుర్తుచేసుకున్నారని మండిపడ్డారు. నిరుద్యోగుల చావుకు జగన్మోహన్‌రెడ్డి కారణమని విమర్శించారు. డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల అంటూ బూటకపు ప్రకటనలు మంత్రి బొత్స సత్యనారాయణ చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

రాష్ట్రంలో 58వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 2019 ఎన్నికల సమయంలో ప్రకటించిన జగన్ ఎన్నికల్లో గెలిచిన తరువాత 25వేల పోస్టులు భర్తీచేస్తామని మోసం చేశారన్నారు.ఇంతపనికిమాలిన మోసకారి ప్రభుత్వం దేశంలో ఎక్కడా ఉండదన్నారు. విద్యావ్యవస్థను సర్వనాశనం చేసి,పేదవిద్యార్థులకు చదువును దూరం చేశారని మండిపడ్డారు.


# అయోధ్యలో రామమందిరం నిర్మితమైన వేళ.. అద్వానీకి 'భారతరత్న' ముదావహం: పవన్‌కల్యాణ్



**అమరావతి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్న నాయకుడు, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణఅద్వానీ అత్యున్నత భారతరత్న పురస్కారానికి ఎంపిక కావటం సంతోషకరమని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌పేర్కొన్నారు. సుదీర్ఘమైన ప్రజాజీవిత అనుభవం కలిగిన అద్వానీకి ఈసందర్భంగా నా తరపున, జనసేన పక్షాన హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. మెజారిటీ భారతీయుల మనోభావాలకు ప్రతీకగా నిలిచి, దృఢ చిత్తంతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు మన దేశ రాజకీయాలను ఎంతోప్రభావితం చేశాయన్నారు. అద్వానీ పేరు వినగానే ఎవరికైనా రథ యాత్ర స్ఫురణకు వస్తుందన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం కోసం చేపట్టిన రథయాత్ర భారత రాజకీయ , పాలన వ్యవస్థల్లో కీలక మలును తీసుకొచ్చిదన్నారు. దేశానికి హోంమంత్రిగా చేసిన ఆయన సేవలు అపూర్వమని, ఉపప్రధానిగా, కేంద్రమంత్రిగా, ప్రతిపక్షనేతగా అద్వానీ ప్రజాపక్షం వహించారని పవన్ తెలిపారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా నిలిచారని, అయోధ్యలోశ్రీరాముని ఆలయం నిర్మితమైనవేళ అద్వానీని భారతరత్న పురస్కారానికి ఎంపిక చేయటం ముదావహం అన్నారు. ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నానని పవన్‌కళ్యాణ్ తెలిపారు.

# రాజకీయాన్ని ప్రజాసేవగా మార్చే ఉద్దేశంతోనే ప్రజల నుండి విరాళాలు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



**విజయవాడ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీలు ప్రజలకు, ఓటర్లకు డబ్బులు ఎరవేసినట్లుగా వేసి లాభంవ పొందాలని చూస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.తమ పార్టీ మాత్రం ప్రజల నుండే విరాళాలు సేకరిస్తోందని ఇది ప్రజల పార్టీ అన్నారు. సీపీఎం కార్యాయల విడుదల చేసిన ఒక ప్రకటనల్లో భారతీయ జనతాపార్టీ దేశంలో నిరంకుశ వైఖరిని అవలంభిస్తోందన్నారు.లౌకికవాద విధానాలను అణచివేసే స్దితిలో దుర్మార్గాలు చేస్తుందన్నారు. టీడీపీ,జనసేనలాంటి పార్టీలో బిజెపితో జత కట్టేందుకు ప్రయతిఎన్నికల్లో డబ్బులు పంచే పార్టీలు మావి కావన్నారు. ప్రజల్లో నుంచి ప్రజల కోసం పని చేస్తాం,కాబట్టి ప్రజల నుండి నిధులు సేకరిస్తున్నామన్నారు. ఈ రోజు రాజకీయంలో అవినీతి విచ్చలవిడిగా సాగుతోందని కాని ఈ రాజకీయాన్ని ప్రజా సేవగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ నెల 5వ తేదీ నుండి 3 రజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగబోతున్నాయి. అసెంబ్లీ సమావేశాలు తూతూ మంత్రంగా జరుగుతున్నాయి. అసెంబ్లీ కాని,ఎంఎల్‌ఏలు కాని ఏ అధికారం లేని ఒక ఖాళీ చెత్త బుట్టలా తయారైందంటూ ఆయన ఫైర్ అయ్యారు. చర్చించేది లేదు...నిర్ణయాలు తీసుకునేది లేదు. ముఖ్యమంత్రి నిర్ణయాన్ని ఆమోదించే విధంగా అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. వైసిపిలోఎ 41 మంది ఎంఎల్‌ఏలపై ప్రజా వ్యతిరేకత ఉందని ప్లేస్ ఛేంజ్ చేశారని,మిగిలిన 109 మంది మీద ప్రజాభిమానం ఉందని భావిస్తున్నారని,కాని వారు మాత్రం ముఖ్యమంత్రి మీద ఉన్న వ్యతిరేకతతో ఓడిపోతామని భయపడుతున్నారని వ్యాఖ్యానించారు.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించిన ఆయన ప్రజాభిమానాన్ని కోల్పోయిందని, తద్వారా ప్రజల్లో అసంతృప్తి కనిపిస్తోందన్నారు. ఏ వర్గం వారు సంతృప్తిగా లేరని అన్ని వర్గాల వారు రోడ్డెక్కా రని,ఒక మూగజీవి కింద అసెంబ్లీని తయారు చేసారన్నారు.అటు పార్లమెంట్ లోనూ, ఇటు రాష్ట్రం లోనూ కూడ సమావేశాలు ఇలానే ఉన్నాయని, ప్రజా సమస్యలపై చర్చ జరిగే విధంగా సమావేశాలు సాగాలని సూచించారు.

# రాజ్ భవన్‌కు వచ్చిన కోడికత్తి శ్రీను తల్లి, సోదరుడు గవర్నర్‌కు వినతిపత్రం అందజేత

**విజయవాడ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి :** కోడికత్తి కేసులో గత ఐదేళ్లుగా జైల్లో ఉన్న నిందితుడు జనుపల్లి శ్రీను విడుదల కోసం అతడి కుటుంబ సభ్యులు ఆందోళన చేసారు. కోడికత్తి శ్రీను తల్లి సోదరుడు విజయవాడలో రాజ్ భవన్‌కు వచ్చారు. కోడికత్తి కేసులో తమకు న్యాయం చేయాలంటు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఈ కేసులో ముఖ్యమంత్రి జగన్ కోర్టుకు హాజరై సాక్ష్యం చెప్పేలా చూడాలని గవర్నర్‌ను కోరినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి సాక్ష్యం చెబితే శ్రీను బయటికి వస్తాడని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కోడికత్తి శ్రీను కుటుంబానికి దళిత సంఘాలు ఇతర ప్రజా సంఘాలు అండగా నిలిచాయి. గవర్నర్‌ను కలిసిన వారిలో సమతా సైనిక్ దళ్ అఖిలపక్ష నేతలు కూడా ఉన్నారు. కోడికతినత కేసులో జగన్ సాక్ష్యం చెప్పకుండా జాప్యం చేస్తుండడంతో, శ్రీను జైల్లోనే మగ్గిపోతున్నాడని వారు గవర్నర్‌కు వివరించారు. ఏపీలో దళితులపై అఘాయిత్యాలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయంటూ వివిధ ఘటనలను వారు గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. కోడికత్తి కేసు వ్యవహారంపై రాజ్ భవన్‌కు వచ్చిన వారిలో టీడీపీ సీనియర్ నేత వర్ల రామ య్య కూడా ఉన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశ చరిత్రలో ఇలాంటి కేసు ఎప్పుడూ చూడలేదని అన్నారు. జగన్ కుట్రపూరితంగానే శ్రీనును ఈ కేసులో ఇరికించారని ఆరోపించారు.

# వైఎస్సార్సీకి అభ్యర్థులే కరవు..

## జగన్ అహంకారంతో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు పక్కచూపులు

## మీడియా సమావేశంలో మాజీ మంత్రి 'కన్నా' వ్యాఖ్యలు

**అమరావతి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి దురహంకారంతో వచ్చేఎన్నికల్లో వైకా పాకు అభ్యర్థులే దొరకరని, తనకు, తనపార్టీకి ఎదురైన పరాభవం భరించలేక జగన్ రాష్ట్రం విడిచి వెళ్లిపోవటం ఖాయమని మాజీ మంత్రి సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. బ్రిటీషువారిని ఆదర్శంగా తీసుకున్న జగన్‌రెడ్డి ప్రజలిచ్చిన అధికారంతో రాష్ట్రాన్ని దోచేసి, దేశంలోనే గొప్ప ధనవంతుడ్ని కావాలన్న తన కోరికను నేరవేర్చుకోవటం కోసం అయిదేళ్ల దుర్మార్గపు పాలన సాగించారని 'కన్నా' దుయ్యబట్టారు. శని వారం టిడిపి కేంద్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. జగన్ రెడ్డి విచ్ఛలవిడి దోపిడీ,అధికారం తలకెక్కిన అహంకారం కార ణంగా వైకాపా ఎమ్మెల్యేలు, ఎంపిలే పక్క చూపులు చూస్తున్నారని అన్నారు. వచ్చేఎన్నికల్లో వైకాపా తరపున పోటీకి అభ్యర్థులు దొరక్క పార్టీమూసేసి, జగన్‌రెడ్డే రాష్ట్రం విడిచి పోవటం ఖాయమన్నారు. 2019 ఎన్నికల్లో గెలుపుకోసం జగన్‌రెడ్డి అబద్ధాలు, మోసపు హామీలతో ఒక్క ఛాన్స్ అంటూ ప్రజల్ని నమ్మించి సిఎంగా బాధ్యతలు చేపట్టాక బ్రిటీషువారికంటే దారుణంగా రాష్ట్రాన్ని పరిపాలిస్తూ, ప్రజలు, రాష్ట్రసందపదను ఏకీకృతం చేసి మొత్తం తానే దోచుకోవాలన్న దురాశతో వెంపర్లాడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజల తిరుగుబాటుతో చివరకే ఏంచేయాలో తెలియక జగన్‌రెడ్డి కూడ రాష్ట్రం విడిచి వెళ్లిపోవటం ఖాయం.. అంటూ 'కన్నా' వ్యాఖ్యానించారు.

**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
OPERATION CIRCLE : VISAKHAPATNAM
**e-Procurement Tender Notice**
Tenders are invited from APEPDCL for supply of LT Shackles, LT Cables, Primary Injection kits, LT TVR Meters, 8M/200 Kgs. PSCC Poles to Rajahmundry & Eluru Circles through ape-procurement. For further details please visit **www.apeprocurement.gov.in** Phone No: **0891-2582302,303,107** Email: **cgm_pmm@apeasternpower.com**
Advt-90 **Chief General Manager (P&MM)**

దేశంలో బియ్యం ధరలు పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సామాన్యులకు అందుబాటులో లేనంతగా బియ్యం ధరలు రోజు రోజుకూ ఆకాశాన్నంటుతున్నాయి. 15నుండి 20 శాతం వరకూ బియ్యం ధరలు పెరగడంతో సామాన్యులు తీవ్రఅవస్థలు పడుతున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే26 శాతం వరకూ బియ్యం ధరలు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఏడాదిఅనూహ్యంగా బియ్యం ధరలు పెరగడంతో కొత్త బియ్యం తినలేక, పాత బియ్యాన్ని కొనలేక వినియోగదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత కొన్ని నెలలుగా దేశంలో నిత్యావసరాల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగానే పంటల ఉత్పత్తుల దిగుబడి బాగా తగ్గిపోవడంతో బియ్యం కొరత ఏర్పడుతోంది. అయితే దేశంలో నెలకొన్న వాతావరణ పరిస్థితుల కారణంగానే పంట ఉత్పత్తి దెబ్బతిని బియ్యం ధరలు పెరుగుతున్నాయనేది మార్కెట్ వర్గాలవిశ్లేషణ. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడకపోవడం, ఇంకొన్నిప్రాంతాల్లో పంటచేతికి వచ్చే సమయానికి భారీ వర్షాలు, వరదలు రావడంతో ఇలాంటి పరిస్థితి నెలకొంది. దీంతో పంటదిగుబడులు తగ్గి డిమాండ్ పెరగడంతో బియ్యంధరలు పెరుగుతున్నాయి. దీనికి తగినట్లుగా ఖరీఫ్ సీజనులో అత్యధిక శాతంమంది రైతులు అధిగదిగుబడి కోసం సన్నరాకాలకు బదులుగా వాటి స్థానంలో దొడ్డు రకం ధాన్యాన్ని పండించారు. ఫలితంగా సన్న రకం ధాన్యంసాగు బాగాతగ్గి దిగుబడి పడిపోవడం వల్లే సన్నబియ్యం ధరలు పెరుగుదలకు కారణమయ్యాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశవ్యాప్తంగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా వచ్చాయి. వివిధరాష్ట్రాల్లో ఖరీఫ్ లో సాగు ప్రధానంగా వర్షాధారంగా పండించే పంటలసాగు ఆలస్యమైంది. కొన్నిచోట్ల అదునులో ఏ పంటలూ విత్తుకోలేకపోయారు. మరో పక్క వివిధరాష్ట్రాల్లో కురిసిన కుండపోత వర్షాలతో పలు పంటలు వరద ముంపు, ఇసుక మేటలకు వరి దెబ్బతింది.

# భయపెడుతున్న బియ్యం ధరలు

దేశంలో గత కొంత కాలంగా వంట నూనెలు, కూరగాయలు, పప్పులు తదితర వాటి ధరలు సామాన్యులను బెంబేలెత్తించగా, ఇటీవల కాలంలో బియ్యం ధరలు కూడా భయపెడుతున్నాయి. ఖరీఫ్ సీజనులో దేశవ్యాప్తంగా ధాన్యం ఉత్పత్తి తగ్గడంతో గతంలో ఎన్నడూ లేనంతంగా బియ్యం ధరలు పెరుగుతూ సామాన్యులను కలవరపెడుతున్నాయి. బియ్యానికి ఉన్న డిమాండ్‌ను అవకాశంగా చేసుకుని పలువురు మిల్లర్లు, వ్యాపారులు బ్లాక్ చేస్తూ కృత్రిమకొరతను సృష్టిస్తున్నారు. దీంతో నిన్నమొన్నటి వరకూ కిలోబియ్యం 45 రూపాయల నుండి 50 రూపాయల మధ్య లభించగా, ఇప్పుడు ఏకంగా 65 రూపాయల నుండి 75రూపాయల పెరిగాయి. కొన్నిచోట్ల అయితే 80 రూపాయలకు కూడా ధర పలుకుతోంది. ప్రధానంగా సన్న బియ్యం రకాల ధరలు చుక్కలు చూపుతున్నాయి. ఇప్పటికే వీటి ధరలు పెరిగిన నేపథ్యంలో కేవలం వారంరోజుల్లో మళ్లీ ఇప్పుడు క్వింటాల్‌కు 600రూపాయల నుండి 1,000రూపాయల వరకూ పెరిగాయి. సోనామసూరి, బీపీటీ తదతర రకాలు 6,600 రూపాయలు పలుకుతుంటే, హెచ్ఎంటీ, జైశ్రీరం వంటి రకాలు 7,000రూపాయల నుండి 7,200 రూపాయల వరకూ పెరుగుదల చోటు చేసుకుంది. హైదరాబాద్‌లో జైశ్రీరాం రకం పాత బియ్యం 25కిలోల బ్యాగ్‌ను 2 వేలరూపాయల చొప్పున వ్యాపారులు అమ్ముతున్నారు. ఈలెక్కన క్వింటాల్ 8వేల రూపాయలు చొప్పున అమ్మకాలు జరిగడం విశేషం. కాగా వర్షాభావం, అతివృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాల దేశంలో 2023-24పంట సంవత్సరం ఖరీఫ్ సీజనులో వరి ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపాయి. ఖరీఫ్ సీజనులో దేశ వ్యాప్తంగా వరి సాగు పెరిగినప్పటికీ కొన్ని రాష్ట్రాల్లో మాత్రం వర్షాభావ పరిస్థితులకు తోడు, మరికొన్ని రాష్ట్రాల్లో వరదల కారణంగా భారీగా పంటనష్టం సంభవించింది. ప్రధాన పంట అయిన వరిసాగు విస్తీర్ణం అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 24 శాతం తగ్గింది. వర్షాభావ పరిస్థితుల వల్ల అస్సాం, ఛత్తీస్‌ఘడ్, ఒడిశా, తెలంగాణ, దిగుబడి తగ్గడంతో బియాన్నికి డిమాండ్ పెరిగింది. అలాగే కర్ణాటక తదితర రాష్ట్రాల్లో వరి విస్తీర్ణం పడిపోవడం, ఇదే సీజనులో తుఫాను ప్రభావంతో వరదలు కారణంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు

సిహెచ్ వి వి రఘుబాబు

రాష్ట్రాల్లోవరి పంట దెబ్బతినడంతో ధాన్యం ఉత్పత్తితగ్గి డిమాండ్ పెరిగింది. ఖరీఫ్‌లో దేశంలో బియ్యం ఉత్పత్తి 3.79 శాతం తగ్గి 106.31మిలియన్ టన్నులకు పడిపోయింది. అంతకు ముందు 2022-23 ఖరీఫ్‌లో వరి ఉత్పత్తి 110.15 మిలియన్ టన్నులుగా ఉంది. మరోపక్క ఖరీఫ్ వరిధాన్యానికి సంబంధించి బియ్యం సేకరణ ఇంకా పూర్తి కాలేదు. దేశ వ్యాప్తంగా సాగైన వరిపంట నుండి మొత్తంగా 521.27 లక్షల టన్నుల బియ్యం



సేకరించాలని భారత ఆహారసంస్థ నిర్ణయించింది. ఈ లక్ష్యంలో పంజాబ్ రాష్ట్రం నుండి 122లక్షల టన్నులు, ఛత్తీస్‌గడ్ నుండి 61లక్షల టన్నులు, తెలంగాణ నుండి 50లక్షల టన్నులు, ఒడిశాలో 44.28లక్షల టన్నులు, ఉత్తరప్రదేశ్‌లో 44లక్షల టన్నులు, హర్యానాలో 40 లక్షల టన్నులు, మధ్యప్రదేశ్‌లో 34 లక్షల టన్నులు, బీహార్‌లో 30 లక్షల టన్నులు, ఆంధ్రప్రదేశ్‌లో 25 లక్షల టన్నులు, పశ్చిమబెంగాల్‌లో 24 లక్షలటన్నులు, తమిళనాడు నుండి 15లక్షల టన్నులమేర బియ్యాన్ని భారత ఆహార సంస్థ సేకరిస్తోంది. అంతకుముందు ఖరీఫ్‌లో 518లక్షల టన్నుల మేర బియ్యాన్ని సేకరించాలని నిర్ణయించగా, ప్రకృతి వైపరీత్యాల కారణంగా రాష్ట్రాలనుండి 496లక్షల టన్నులుమాత్రమే సరఫరా అయింది. ఈవిధంగా దేశవ్యాప్తంగా ధాన్యం ఉత్పత్తి తగ్గడంతో బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. దీనికితగినట్లుగాదేశానికి ధాన్యాగారంగా పేరొందిన తెలంగాణలో సన్నరకం వరి పట్ల రైతులు ఆసక్తి చూపడం లేదు. రాష్ట్రంలో గతఖరీఫ్‌లో వరి సాధారణ విస్తీర్ణం 49.98లక్షల ఎకరాలకుగాను 65లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఇందులో దాదాపు 25లక్షల ఎకరాల్లో సన్నాలు వేయగా మిగిలిన 40 లక్షల ఎకరాల్లో దొడ్డురకాలను సాగు చేశారు. ఇక దేశ, విదేశాల్లో అత్యధికంగా సన్నరకం వరినే వినియోగిస్తుండడంతో వీటికి పెద్ద ఎత్తున డిమాండ్ ఉంది. అయితే రాష్ట్రంలో మాత్రం సన్నరకాల సాగు రైతాంగానికి భారంగా తయారైంది. ప్రధానంగా సన్న రకాలకు విత్తనరాయితీని రద్దుచేయడం, అధిక ధరలకు ప్రైవేటు సంస్థలు అమ్మడం, మద్దతు ధరలకు కొనుగోలు చేయకపోవడం, వ్యవసాయ శాఖ విత్తన సబ్సిడీలు ఎత్తేయడం వంటి వాటితో రైతులు ఖరీఫ్‌లో సన్నరకాల ఆసక్తి చూపడం లేదు. దీనికి తగినట్లుగా సన్నాల కన్నా దొడ్డురకాల సాగుకు పెట్టుబడి తక్కువ కావడంతో సన్నాలను అంతంత మాత్రంగానే చేపట్టారు. అంతేకాకుండా రెండేళ్ల క్రితం వానాకాలం సీజనులో సన్నరకం వరిధాన్యాం కొనుగోలు చేయడంలో పౌరసరఫరాలు, మార్కెటింగ్ అధికారులు రైతాంగాన్ని ముప్పుతిప్పులు పెట్టడంతో వాటితో విసుగెత్తిన రైతులు తదుపరి వానాకాలం సీజనులో సన్నాలు సాగుచేసేందుకు ముందుకు రాలేదు. వీటితో పాటు ధాన్యం మద్దతుధర దొడ్డురకాలకు, సన్నాలకు మధ్య పెద్ద తేడా లేకుండా ఉంది. సాధారణ రకానికి క్వింటాలు 2,183 రూపాయలు కాగా, ఏ గ్రేడ్‌కు 2,203 రూపాయలుగా ఉంది. ఈ లెక్కన దొడ్డు, సన్నరకాలకు మధ్య ధరలో కేవలం 20 రూపాయలు మాత్రమే తేడాఉండటం వంటి కారణాలతో ఈ ఏడాది వానాకాలం సీజనులో రైతులు దొడ్డురకం వరినే సాగుచేశారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకునితెలంగాణలో అత్యధికమంది వ్యాపారులు రైతుల నుండి సన్నరకం వడ్లను కొనుగోలు చేసి నిల్వలు పెట్టుకున్నారు. ఇప్పుడు అదను చూసి వారం వ్యవధిలో సన్న బియ్యం ధరలను అడ్డగోలుగా పెంచేశారు. దీంతో కేంద్రం అప్రమత్తమైంది. దేశంలో పెరుగుతున్న బియ్యం ధరలపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ధరలను నియంత్రించాలని ప్రభుత్వం బియ్యం పరిశ్రమకు ఆదేశాలు జారీ చేసింది. అలాగే లాభాపేక్షకు పాల్పడితే ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. గత కొంత కాలంగా దేశంలో బాస్మతియేతర బియ్యం ధరలు వేగంగా పెరుగుతుండటంతో సమాన్యులకు భారంగా పరిణమించాయి. దేశంలో నాణ్యమైన బియ్యం నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది. దీనికి తగినట్లుగా బాస్మతియేతర బియ్యం ఎగుమతిపై ప్రభుత్వం నిషేధం విధించింది. అంతేకాకుండా ఎగుమతి సుంకాన్ని కూడా 20శాతం పెంచింది. దేశీయ మార్కెట్‌లో బియ్యంకొరత లేకుండా చూడాలని ప్రయత్నం చేస్తోంది. అయినప్పటికీ మార్కెట్లో బియ్యంధరలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బియ్యం కనీస ఎగుమతిధర టన్నుకు 950 డాలర్లు పెరిగింది. ఖరీఫ్‌లో మంచి పంట, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ)వద్ద తగినంత నిల్వలు, బియ్యం ఎగుమతిపై నిషేధం ఉన్నప్పటికీ బాస్మతీయేతర బియ్యంధరలు పెరుగుతున్నాయి. బియ్యం వార్షికద్రవ్యోల్బణం రెండేళ్లగా దాదాపు 12శాతంనడుస్తోంది. ఇదికాకుండా ఎమ్మార్పీ, రిటైల్‌ధర మధ్య చాలా వ్యత్యాసం ఉంది. వినియోగదారులు దీన్ని తగ్గించుకోవడం చాలా ముఖ్యం. స్టాకిష్టులు, రిటైలర్లు ధరలు పెంచుతున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో ధరలుదిగి వచ్చేంత వరకూ ఆంక్షలు కొనసాగుతాయని కేంద్రం తాజాగా మరోసారి స్పష్టం చేసింది. ఆంక్షలను సమీక్షించే ప్రతిపాదన కూడా ఏదీప్రస్తుతం తమవద్ద లేవని తేల్చిచెప్పింది. బియ్యం ధరలతగ్గింపు లక్ష్యంగా పనిచేస్తోంది. ఇదేసమయంలో మరోవైపు బహిరంగ మార్కెట్లోభారీగా పెరిగిన బియ్యం ధరలకుకళ్లెం వేసేందుకు మోడీప్రభుత్వం మరోనిర్ణయం తీసుకుంది. పేద, సామాన్య ప్రజలకు తక్కువ ధరలకే బియ్యం అందించేందుకు భారత్ బ్రాండ్ పేరిటబియ్యాన్ని తీసుకొస్తోంది. నాణ్యమైన సన్న బియ్యాన్నికిలో 29రూపాయలకే అందించబోతోంది. వచ్చేవారం నుంచే భారత్ రైస్ విక్రయాలను ప్రారంభించనుంది. అంతేకాకుండా ఈ కామర్స్‌లో కూడా భారత్ బ్రాండ్ బియ్యాన్ని విక్రయిస్తారు. ఫ్లిప్‌కార్డ్, జియోమార్ట్ వంటి ఈకామర్స్ సైట్లలోనూ భారత్ రైస్‌ను ఆర్డరు చేయవచ్చు?ఈ రైస్ 5 కేజీలు, 10 కేజీల బ్యాగుల్లో అందుబాటులో ఉంటుంది. తొలి దశలో రిటైల్ మార్కెట్లో 5 లక్షల టన్నుల బియ్యాన్ని విక్రయించాలని కేంద్రంనిర్ణయించింది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో సన్న బియ్యం 60నుండి 80 రూపాయల వరకూ ధర పలుకుతోంది. పెరుగుతున్న బియ్యం ధరలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రంచేస్తున్న ప్రయత్నాలు సామాన్యులకు ఎంత వరకూ ఉరట నిస్తాయనేది వేచి చూడాల్సిందే. ●

# అన్నీ 'యు-టర్న్'లే!

బీహార్

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, మళ్లీ కొద్ది గంటలలోనే ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడం ఎందరికి సాధ్యమవుతుంది? బీహార్‌లో నితీశ్ కుమార్‌ను చూస్తే ఇదే ప్రశ్న ఎవరికైనా కలుగుతుంది. ఆయన చేసే రాజకీయ ప్రయోగాలకు ఇది పరాకాష్ఠ. ప్రయోగశాలల్లో రకరకాల రసాయనిక ప్రయోగాలు చేసి కొత్త కొత్త ఔషధాలను కొనుగొంటూ ఉంటారు. దానివల్ల సమాజానికి ఎంతోకొంత ప్రయోజనం చేకూరుతుంది. అయితే నితీశ్ లాంటి రాజకీయ నిపుణులు చేసే ప్రయోగాల వల్ల ప్రయోజనం వారికి మాత్రమే కలుగుతూంటుంది. స్వలాభం ఒక్కటే పరమార్థంగా కనిపిస్తుంది. జనతాదళ్ (యు) అధినేతగా ఉన్న నితీశ్ రాజకీయాలలో ఆరితేరిన వారే. అందుకేనేమో! అధికారం లేకుండా ఒక్క రోజయినా ఖాళీగా ఉండలేరు. అసెంబ్లీ ప్రస్తుత అధికార కాలంలో ముఖ్యమంత్రిగా కొనసాగడం కోసం ఆయన కూటమిని మార్చింది ఇలా మూడోసారి. ఇప్పటికి అనేక పర్యాయాలు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉన్నా, ఆయన ఆ పదవిని మాత్రం వదులుకోలేరు. తన జెడియుకు అసెంబ్లీలో పూర్తి మెజారిటీ లేకపోయినా, ఒకసారి ఆర్‌జెడి, కాంగ్రెస్‌తో, మరోసారి బిజెపితో జతకట్టి మళ్లీ ముఖ్యమంత్రిగా తానే సింహాసనం అధిష్ఠించడం ఆయనకు పదవితో పట్టిన విద్య. అందుకేనేమో!18 నెలల క్రితం వదిలేసిన కూటమిలోకి మళ్లీ వచ్చి, మళ్లీ అదే పీఠంపై కొనసాగుతున్నారు. ఇంకా విచిత్రం ఏమంటే 'నాలో ఊపిరి ఉండగా తిరిగి బిజెపితో చేతులు కలపను' అని ఓ ఆరేడు నెలల క్రితం ప్రకటన చేసిన ఆయన తిరిగి అదే పార్టీతో చేతులు కలిపి ఆ కూటమి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడం. పదవి నాటి ప్రమాణాలకు ఏదైనా అర్థం ఉంటుందని దీనిని బట్టి ఎవరైనా అనుకోగలరా! గత ఆదివారం (28 జనవరి) ఆయన ఇలా కొత్త అంకానికి తెరలేపారు. నితీశ్‌కు ఇప్పుడు ఏడు పదులు దాటాయి. అయినా పదవీ ప్రయోగాలు చేయడంలో తనకెవరూ సాటిలేరని మరోసారి నిరూపించుకొన్నారు. ఆర్‌జెడి, కాంగ్రెస్, వామపక్షాలతో కూడిన బీహార్‌లోని 'మహాఘట్‌బంధన్'కు గుడ్‌బై చెప్పి మరోసారి బిజెపి సారథ్యంలోని ఎన్డీయె గూటికి చేరారు.

ఎ.వి.వి ప్రసాద్

కొద్ది నెలల క్రితం ఏర్పడిన జాతీయ స్థాయి 'ఇండియా' కూటమిలో కూడా నితీశ్‌ది ప్రధాన పాత్ర. ఆ కూటమి ఏర్పాటులో కూడా ముందు నిలిచింది ఆయనే. కేంద్రంలోని ఎన్డీయె ప్రభుత్వాన్ని సాగనంపి, విపక్ష కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో 'ఇండియా' కూటమి ఏర్పడింది. దాదాపు 18 రాజకీయ పక్షాలను ఒక్కతాటిపైకి తేవడంతో కీలక పాత్ర వహించింది కూడా ఆయనే. ఏ బిజెపికి వ్యతిరేకంగా ఆయన 'ఇండియా' కూటమి కోసం నడుం కట్టారో, అదే బిజెపితో కలిసి రాష్ట్రంలో తిరిగి అధికారం మొదలుపెట్టారు. ఎంత రాజకీయమైనా ఇంత కంటె చోద్యం ఏముంటుంది! లాలూ యాదవ్‌తో మొదటి నుంచిస్నేహం చేస్తున్న నితీశ్ తర్వాత తేజస్వియాదవ్‌తో కూడా



నితీశ్‌కుమార్

అదే సంబంధాన్ని కొనసాగిస్తూ జెడి(యు) ఆర్‌జెడి బంధం అవిభాజ్యమని ప్రకటించారు. లాలూ కుమారుడైన తేజస్విని సిఎం చేయాలని, ఇంకా వీలైతే ప్రధానిని చేయాలని కూడా నితీశ్ తలపోశారు. కానీ అదే ఆర్జేడితో సంబంధాలు బెడిసికొట్టే పరిస్థితి వచ్చేసరికి, అన్ని 'విలువ'లను పక్కన పెట్టి తిరిగి బిజెపితో చేతులు కలిపి సిఎం పీఠం చేజారిపోకుండా కొత్త ప్రయోగం చేశారు. 'ఇండియా' కూటమిలోని ఇతర పార్టీలే గాక, దేశంలో ఎవరేమనుకున్నా తన పదవే తనకు ముఖ్యమనుకొన్నారు. అందుకే తొమ్మిదో సారి ముఖ్యమంత్రి సింహాసనం అధిష్ఠించగలిగారు. ఆయన తొలిసారి 2000లో బీహార్ సిఎం పదవి చేపట్టారు. 2013లో ఎన్డీయెతో ప్రభుత్వాన్ని నిలబెట్టుకొన్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో జెడి(యు) ఓటమి పాలవడంతో అందుకు బాధ్యత వహిస్తూ సిఎం పదవి నుంచి నితీశ్ తప్పుకొన్నారు. తర్వాత 2015లో ఆర్జేడి, కాంగ్రెస్‌తో కలిసి మహాఘటబంధన్‌ను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అయ్యారు. 2017లో తిరిగి ఎన్డీయె గూటికి చేరి 2022 దాకా దానిలో కొనసాగారు. ఇలా మొత్తం మీద కూటములు మారడం కూడా ఇది ఐదోసారి. ఇష్టం లేకపోతే ఎవరైనా పార్టీని మారుతారు. కానీ నితీశ్‌కు ఇష్టం లేకపోతే కూటమినే మార్చేస్తారు. ఆయన రాజకీయ ప్రయోగశాలలో అసాధ్యం కానిదే లేదు. జెడి(యు)లో చీలికకు బిజెపి కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ 2022లో ఎన్డీయె కూటమి ప్రభుత్వాన్ని కూల్చివేసి ఆర్జేడీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు బిజెపి కూడా నితీశ్‌ను నీతిలేని నేత అంటూ తీవ్రస్థాయిలో నిందించింది. ఇక ఆయనతో ఎప్పుడూ చేతులు కలపబోమని భీష్మప్రతిజ్ఞలు కూడా చేసింది. కానీ ఎప్పుడూ ఏదో విధంగా అధికారం చెలాయించాలనుకునే ఆపార్టీ కూడా అటువంటి అభిప్రాయాలతోనే ఉండే నితీశ్ కనిపించే సరికి తన అభిప్రాయాలను కూడా మార్చుకొని మళ్లీ అధికారంలోకి వచ్చేసింది. ఇది కూడా విచిత్రమే. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీహార్‌లో సంభవించిన ఈ పరిణామాలపైనే ప్రస్తుతం అందరి దృష్టి పడుతోంది. 'ఇండియా' కూటమి ఆప్, టిఎంసి వంటి పార్టీల వల్ల ఇప్పటికే కొన్ని ఎదురుదెబ్బలు తింది. ఇప్పుడు జెడి(యు) కూడా వైదొలగడంతో మరింత బలహీనపడింది. అలాగే బిజెపి నాయకత్వంలోని ఎన్డీయె కూటమిలోకి జెడి(యు) తిరితివచ్చినా, బిజెపికి కూడా తగిన ప్రయోజనమేదీ ఉండదనే భావిస్తున్నారు. బీహార్ వరకు ప్రయోజనం కనిపించినా, లోక్‌సభ ఎన్నికల్లో జెడియు వంటి పార్టీలవల్ల ఎన్డీయేకునష్టం వాటిల్లుతుందనే భావిస్తున్నారు. ఈపరిస్థితిలో ఎన్డీయె కూటమిలో మాత్రం జెడి(యు) కొనసాగగలదా? చూడాలి. ఇన్నిసార్లు కూటములు మార్చిన చరిత్ర ఉన్న నితీశ్‌కు మరోసారి మార్చబోరనే గ్యారంటీ ఏం ఉంటుంది. రాజకీయాలలో శాశ్వత శత్రువులు ఉండరు కదా! ●

ఎల్‌సాల్వడార్

గ్యాంగ్‌వార్‌లు, ముఠాలమధ్యపోరు, నిత్యం ఎక్కడో ఒకచోట హత్య నిరాఘాటంగా కొనసాగుతూ హింసకు ఆలవాలంగా పేరుపడిపోయిన చిన్న సెంట్రల్ అమెరికా దేశంలో ఇప్పుడు అధ్యక్ష ఎన్నికలు జరగబోతున్నాయి. గత ఐదేళ్లకాలంలో అధ్యక్షుడుగా వ్యవహరించిన నయీబ్ బుకేలేకే మళ్లీపట్టం కట్టేందుకు అనువుగా ఆయన తన ప్రచారాస్త్రాలను సిద్ధంచేసుకుంటున్నారు. గ్యాంగ్ వార్‌లను కట్టడిచేయడం, ప్రభుత్వహింసను నివారించి ప్రైవేటు మాఫియాలకు కళ్లెంవేసి దేశంలో శాంతిభద్రతలను నెలకొల్పారన్న భావన ఎల్ సాల్వడార్ ప్రజల్లో బలంగా నాటుకునిపోయింది. 42ఏళ్ల బుకేలే తన పాలనలో నరహత్యలను సాధ్యమైనంతగా కట్టడిచేసాడు. అయితే మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని, ఆధిపత్యంతో ఏకపక్షపాలన కొనసాగించారన్న విమర్శలు ఉన్నప్పటికీ ప్రజలు మాత్రం బుకేలేవైపే మొగ్గుచూపిస్తున్నారు. అదేజరిగితే ఈసారి ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడికి 90శాతం వరకూ ఓట్లు పోల్ అవుతాయన్న భావన వ్యక్తమవుతోంది. దేశంలో ఎక్కడచూసినా ప్రమాదం పొంచిఉందని, అభద్రతా భావం అడుగడుగునా నిండిపోయిందని, రోడ్లపైనే గ్యాంగ్‌ల కొట్లాట, హత్యలు నిరాఘాటంగా సాగే ఎల్‌సాల్వడార్‌లో బుకేలే అధ్యక్షపదవి చేపట్టిన తర్వాత సాధ్యమైనంతవరకూ కట్టడిచేసారు. మొత్తం 75 వేలమందికిపైగా గ్యాంగ్‌స్టర్లను అదుపులోకి తీసుకున్నారు. అయితే హక్కుల కార్యకర్తలు, అమాయకులు, మైనర్లు కూడా ఎక్కువ మంది ఉన్నారన్నారు. వీరంతా ఇప్పటికీ అమానవీయ స్థితిలో హింసకు గురవుతున్నట్లు హక్కులసంఘాలు వాపోతున్నాయి. ఎన్ని ఎలా ఉన్నా గత ఏడాది నిర్వహించిన సర్వేలో ఈ లాటిన్ అమెరికా దేశంలో బుకేలేకే పట్టం కట్టేందుకు ప్రజలు మరింత ధృఢసంకల్పంతో ఉన్నట్లు తేలింది. 1992వరకూ కొనసాగిన అంతర్యుద్ధంలో1.20లక్షలమంది అమాయక పౌరులు మరణించారని, గ్యాంగ్‌స్టర్లే ఇందుకు కారణమన్నవాదనను బుకేలే తెరపైకి తెచ్చారు. గత ఏడాది కూడా 154 మంది హత్యకు గురయ్యారు. లక్షమందిలో 2.4శాతం మంది హత్యలకు లోనవుతున్నట్లు సర్వేల్లో చెపుతున్నారు. 2015లో అయితే 106.3 మందిచనిపోయినట్లు

# బుకేలేకే ఎల్‌సాల్వడార్ పట్టం..?

గన్ని మోహన్

తేలింది. నాలుగేళ్ల తర్వాత బుకేలే పదవీ పగ్గాలు చేపట్టిన తర్వాత 80శాతంవరకూ నియంత్రించగలిగారు. అంతర్జాతీయ సంక్షోభసర్వేగ్రూప్ (ఐసిజి) నివేదికల్లోనే బుకేలే వచ్చినతర్వాత నరహత్యలు తగ్గాయని చెప్పింది. ఆతర్వాత 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బుకేలే మిత్రపక్షం గానాతో కలిసి 63 శాతం ఓట్లుసాధించారు. మొత్తం 61 స్థానాలు గెలిచాయి. 84సీట్ల పార్లమెంట్‌లో 56స్థానాల్లో గెలిచి ఏకైక మెజార్టీగా అవతరించింది. దీనితో బుకేలే పార్టీకి అడ్డేలేకుండాపోయింది. వ్యతిరేకత లేని చట్టాలను ఆమోదించే విధంగా బుకేలే పాలన కొనసాగించారు. ఒకదశలో దేశ కరెన్సీని అమెరికా డాలర్‌తోపాటు బిట్‌కాయిన్‌ను కూడా తీసుకురావాలనిచూసారు. అయితే ఐఎంఎఫ్‌తీవ్రంగా



నయీబ్ బుకేలే


వ్యతిరేకించడంతోప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. ఆరోగ్యరంగంలో కొంతవెనుకబడే ఉందని చెప్పాలి. మలేరియా విజృంభణతో దేశ ప్రజానీకం అల్లాడుతోంది. మొత్తం పాలనలో క్రిమినల్ ముఠాలను నిర్మూలించే లక్ష్యంతోనే ఉన్న బుకేలే గత ఏడాది అత్యవసర పరిస్థితిని పొడిగించారు. అధ్యక్ష ఎన్నికలకు వస్తున్న ఎల్‌సాల్వడార్‌లో ఇప్పుడు తాత్కాలిక అధ్యక్షురాలు క్లాడియా రోడ్రిగ్స్ డి గువేరా తాత్కాలిక అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. పదవి తాత్కాలికమే అయినా సాల్వడార్ చరిత్రలో మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలే అని ఈమెను పేర్కొనాలి. సెంట్రల్ అమెరికాలోని అతిచిన్న దేశంలో ఇన్ని ముఠాలున్నాయా అంటే అందరికీ ఆశ్చర్యం కలుగక మానదు. అత్యధికశాతం క్రైస్తవ జనాభా ఉన్న ఈ దేశంలో అధ్యక్షతరహా పాలన కొనసాగుతుంది. 1521నుంచి వలసరాజ్యాల గుప్పెట్లో కొనసాగిన ఈ ప్రాంతం స్పెయిన్ నుండి 1821లోనే స్వాతంత్య్రం పొందింది. అంతేకాకుండా చిన్నదేశం రాజరికపాలనను సైతం చవిచూసిందని చెప్పవచ్చు. తదనంతరం వామపక్ష భావజాలం పెరిగిన ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి. ప్రజల్లో చైతన్యం రావడంతో పలుపార్టీలు కూడా అవతరించాయి. మత్తుపదార్థాల వ్యాపారాలు, ముఠాలు పెచ్చుమీరడంతో నిత్యం హత్యల కూపంగా మారింది. ముఖ్యంగా మెక్సికో, స్పెయిన్‌లలో ఉన్న ముఠా గ్యాంగ్‌ల వాతా వరణం ఈ దేశాన్ని కూడా పట్టిపీడించింది. అందువల్లనే నయీబ్ బుకేలే తనపాలనలో ఎక్కువశాతం క్రిమినల్ గ్యాంగ్‌లను కట్టడిచేసేందుకే కేటాయించారు. ఆశించిన ఫలితాలను రాబట్టిన బుకేలే ఇప్పుడు ఆర్థికసంక్షోభం నివారించి ఆర్థికవృద్ధి వైపు నడిపించే దిశగా పాలనను గాడిలోకి తెస్తానని చెపుతున్నారు. సుస్థిరప్రభుత్వంతోనే సంస్కరణలు అమలుచేయడం ద్వారా ఎల్ సాల్వడార్‌ను సెంట్రల్ అమెరికాలోనే సుసంపన్న దేశంగా మారుస్తానని వాగ్దానాలు చేస్తున్నారు. గ్వాటెమాలా, హోండురాస్ దేశాల సరిహద్దుగా ఉన్నఈ చిన్న దేశంలో కేవలం 66.02 లక్షల జనాభా మాత్రమే ఉంది. ప్రతిచదరపుమైలుకు 840 మంది జీవిస్తున్నారు. గత ఏడాది జిడిపి 35,339డాలర్లుగా ఉంది. తలసరి ఆదాయం కూడా 5557 డాలర్లు అని అంచనావేసారు. అతి చిన్న సెంట్రల్ అమెరికా దేశంలో ముఠాలను, ముఠాతత్వాన్ని అంతమొందిస్తే ఆదేశంలో సుస్థిరత నెలకొంటుందన్న బలమైన వాదన వినిపిస్తోంది. ఆ దిశగా పాలన కొనసాగించేందుకే ఇప్పుడు నాయిబ్ బుకేలే తనవంతు కృషి కార్యాచరణ అమలు చేస్తున్నారు. హింస తగ్గితే దేశంలో శాంతిభద్రతలు వాటంతట అవే అమలవుతాయనేందుకు ఎల్‌సాల్వడార్‌ను ఉదాహరణగా తీసుకోవచ్చు. తన అప్రతిహత ఆధిపత్యపు పాలనతో ముఠా నిర్మూలన ఏకైక అజండాగా కొనసాగిస్తున్న బుకేలే తీరుకు జనం జేజేలు పలుకుతున్నారంటే ఎంతగా నరకం చూసారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ●

# ఆచరణలో దూరమవుతున్న 'బేటీ బచావో'..!



మన్నారం నాగరాజు

మొన్న జాతీయ బాలికా దినోత్సవంలో 'భేటీ బచావో..బేటీ పడావో' మన ప్రధాని నినాదం. పేరు గొప్ప, ఊరు దిబ్బకు ఇంతకు మించిన ఉదాహరణ మరేదీ ఉండదు. ప్రభుత్వ లెక్కలే దీనికిరుజువు. అభివృద్ధిలో ఎంతో ముందంజలో ఉన్నామని ఢంకాబజాయించి చెప్పుకుంటున్నా అమ్మాయిల పరిస్థితిలో మాత్రం ఏలాంటి మార్పులేదు. నేడు దేశంలో అమ్మాయిల బతుకే ప్రశ్నార్థకమైంది. భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చి దాదాపు 7దశాబ్దాలు కావచ్చినా పిల్లలు పోషకాహార లోపంతో పిట్టల్లా రాలిపోతున్నారు. దేశంలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య ఒక అరుదైన సామీప్యత ఉండి వారి, వారిపిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటారు. వారిక్షేమం, భవిష్యత్తు గురించి అవసరాలకి మించి జాగ్రత్తలు తీసుకుంటారు. అభం శుభం తెలియని ముక్కుపచ్చలారని పసిప్రాయాన్ని పసిమొగ్గ దశలోనే చిదిమేస్తున్నారు. పౌష్టికాహారలోపంతో చిన్నారుల జీవితాలకు అప్పుడే నిండు నూరేళ్లు నిండుతున్నాయి. ఈ సమస్య మన దేశంతోపాటు వర్ధమాన దేశాల్లో అధికమైంది. మనదేశంలో ఏటా 34 లక్షల మంది పిల్లలు పోషకాహార లోపంతో చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార కొరత తాండవిస్తోంది. జానెడు పొట్టను నింపుకోవడానికి పీడిత, తాడిత ప్రజలు వేస్తున్న ఆకలికేకలు ప్రభుత్వాలకు వినిపిస్తున్నాయా? ఆకలి దప్పులతో కోట్లాదిమంది తనువు చాలిస్తున్నారు. భారతేదశంలో ఏటా సుమారు కోటి ఇరవై లక్షల మంది బాలికలు జన్మిస్తున్నారని లెక్కలు చెబుతున్నాయి. కానీ వారిలో పదిహేనేండ్లు వచ్చే సరికి సుమారు ముప్పై లక్షల మంది చనిపోతున్నారు. దీనికి బాలికల మీద ఉన్న చిన్నచూపే ప్రధాన కారణం. లింగసమానత్వం లేని దేశంలో అభివృద్ధి, సామాజిక మార్పు సాధ్యం కాదంటూ ఓవైపు ప్రచారం చేస్తూనే అమ్మాయిలపై వివక్ష చూపిస్తున్నారు. ఒక ప్రక్కన బేటీ బచావో..బేటీపడావో అంటున్న ప్రధాని మోడీ పాలనలో చిన్నారులు మాయమైపోతున్నారు. కనీసం వారు ఎక్కడ ఉన్నారు ?ఎలా ఉన్నారు?అసలు ప్రాణాలతో బతికి ఉన్నారా లేక తెలియక తల్లిదండ్రులు లోలోన కుమిలిపోతున్నారు. తాజాగా ఎన్సీఈ ఆర్బీ విడుదలచేసిన నివేదికల్ని పరిశీలిస్తే ఆ కుటుంబాలు ఎంతగా ఆవేదన చెందుతున్నాయో స్పష్టంమవుతోంది. దేశంలో 2018తర్వాత అదృశ్యమైపోతున్న చిన్నారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. జాతీయ నేర రికార్డుల బ్యూరోతాజా నివేదిక ప్రకారం 47వేలమంది చిన్నారుల ఆచూకీ తెలియలేదు. వారికి 71.4శాతం మంది మైనర్ బాలికలేనని ఆ నివేదికల తెలిపింది. కనిపించకుండా పోయిన బాలబాలికల సంఖ్య 2022తో కలిపి ఐదు సంవత్సరాల కాలంలో బాగాపెరిగింది. 2021తో పోలిస్తే 2022లో వీరిసంఖ్య 7.5శాతం పెరిగింది. 2020లో కంటే 2021లో 30.8శాతం పెరిగింది. అయితే 2019తో పోలిస్తే 2020లో 19.8శాతం తగ్గింది. కానీ2018లో కంటే 2019లో 8.9 శాతం 2017లో పోలిస్తే 2018లో 5.6శాతం పెరిగింది. ఆచూకీ తెలియకుండా పోయిన చిన్నారులతో ఆయారాష్ట్రాల అధికారులు కొందరి ఆచూకీ తెలుసుకున్నప్పటికీ గణాంకాలలో తేడామాత్రం అధికంగానే ఉంది. భారత్‌లో జరిగిన నేరాలపై ఎన్సీఆర్బీ ఈనెల 3న తన వార్షిక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం గత సంవత్సరంలో 20,380 మంది బాలురు, 62,946 మంది బాలికలు, 24 మంది ట్రాన్సెజెండర్లు(మొత్తం 83,350 మంది కనిపించకుండా పోయారు. మొత్తం మీద 20,254మంది బాలురు 60,281 మందిబాలికలు, 26 మంది ట్రాన్సెజెండర్ల (మొత్తంలో 80,561 మంది) ఆచూకీ లభించింది. ఆచూకీ తెలియకుండా పోయినా చిన్నారులకు సంబంధించి పాటిస్తున్నా ప్రామాణిక నిబంధనల ప్రకారంమైనర్ బాలుడు లేదా బాలిక కన్పించడం లేదన్న సమాచారం అందుకున్న తర్వాత పోలీసులు ప్రాథమిక విచారణ జరిపి, నిర్ధారించుకుంటారు. ఐపీసీసెక్షన్ 363 కింద కేసునమోదు చేస్తారు.



2022లో కిడ్నాపుకు గురైన 76,069 మంది పిల్లల్లో 62,099 మంది బాలికలే. కిడ్నాపుకు గురైన వారిలో (ఐదు సంవత్సరాలలోకలిపి) 51,100 మంది మైనర్ల ఆచూకీ తెలియలేదు. వీరిలో 40,219 మంది అంటే 78.7శాతం మంది బాలికలు కనిపించకుండా పోయిన పిల్లల కేసుల్ని కిడ్నాపింగ్ కేసులు కేటగిరిలో చేరుస్తారు. ఈ కేటగిరి కింద 2020లో 29,364,2019-529,243,2018-24,429 నమోదయ్యాయి. అదృశ్యమైపోయిన చిన్నారుల విషయంలో మరింత దృష్టిసారించాలని ఢిల్లీ మాజీ పోలీసు కమిషనర్ ఎస్ఎన్ శ్రీవాత్సవచెప్పారు. వీధుల్లో తిరిగే చిన్నారులు కిడ్నాపర్లకు లక్ష్యంగా మారుతున్నారని, వారిని అపహరించి విక్రయించడమో, వ్యభిచారంలోకి దించడమో లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు వాడుకోవడమో జరుగుతోందని తెలిపారు. ఆచూకీ తెలియని చిన్నారులను వెతికిపట్టుకోవడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కన్పించకుండా పోయినా చిన్నారుల ఆచూకీని కనిపెట్టడంలో విజయం సాధించిన పోలీస్‌సిబ్బందికి ప్రోత్సహకాలు అందించాలని అన్నారు. కాగా ఇలాంటి కేసుల విచారణలో తొలి 24 గంటలే కీలకమని స్వచ్ఛంద సంస్థ శక్తివాహినిలో పనిచేస్తున్నా సామాజిక కార్యకర్త రిషికాంత్ చెప్పారు. అదృశ్యమవుతున్న చిన్నారుల సంఖ్య పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో అధికంగా ఉంది. గతసంవత్సరం బెంగాల్‌లో అత్యధికంగా 12,455 మంది ఆచూకీ తెలియకుండా పోగా 11,352 మంది చిన్నారులతో మధ్యప్రదేశ్ రెండోస్థానంలో నిలిచింది. 2021,2020, 2019, 2018 సంవత్సరాలలో మాత్రం మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా బెంగాల్ ఆ తర్వాతిస్థానంలో నిలిచింది. 2021, 2020,2019, 2018 సంవత్సరాలలో మాత్రం మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా బెంగాల్ ఆ తర్వాతిస్థానంలో నిలిచింది. 2022లో కనిపించకుండా పోయిన వారిలో ఇప్పటి వరకూ ఆచూకీ దొరకని చిన్నారులసంఖ్య ఎక్కువగానేఉంది. అత్యధిక మంది మహిళలైన వారి చేతుల్లోనే లైంగిక దాడికి గురవుతున్నారు. కంటికి రెప్పలా కాపాడాల్సిన వారే కాటేస్తుంటే బయటకు చెప్పుకుంటే పరువుపోతుందని నొళ్లునొక్కేస్తున్నారు. ఇంకొందరు ఇల్లు మొదలు ఆఫీసు వరకు మహిళలకు ఎక్కడా రక్షణ లేకుండా పోతున్నదని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్సీ ఆర్బీ)నివేదిక వెల్లడించింది. 2022లో దేశవ్యాప్తంగా అత్యాచార కేసులు 96.6శాతం నమోదయ్యాయి. 18-30 ఏళ్ల వారిపై అత్యధికంగా 21,063 కేసులు నమోదుకావడం ఆందోళన కలిగిస్తున్నది. మొత్తం 31,516-31,982 మంది బాధితులు ఉన్నట్టు ఎన్సీ ఆర్బీ తెలిపింది. మహిళలపై జరుగుతున్న లైంగికదాడి కేసులను పరిశీలిస్తే.. ఎక్కువగా తెలిసినవారు, సహోద్యోగులు, యజమానులు, కుటుంబ సభ్యులు, బంధువులే అధికం! 2,324 మంది కుటుంబ సభ్యుల చేతుల్లో లైంగిక దాడికి గురయ్యారంటే ఆవేదన కలుగక మానదు. వీరందరూ తమంతట తాము బయటకు వచ్చి ఫిర్యాదు చేసినవారు. ఫిర్యాదు చేయనివారి సంఖ్య ఇంతకు మించి ఉండే అవకాశంఉంది. దేశవ్యాప్తంగా గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో 1,062 మంది లైంగిక దాడికి గురయ్యారు. 2022లో నమోదైన 31,516 అత్యాచార కేసుల్లో 14,582 కేసులు స్నేహం, ప్రేమ, పెండ్లి పేరిట జరిగాయి. 248 లైంగిక దాడి, హత్యా/ సామూహిక లైంగిక దాడికేసులు నమోదైనట్లు ఎన్సీఆర్బీ తెలిపింది. ఇదే కేటగిరిలో పెండింగ్ కేసులు కలిపి మొత్తం 464 కేసులు నమోదయ్యాయి. మొత్తంగా దేశంలో 2022 తెలంగాణాలో 523 మంది అరెస్టు అయ్యారు. 2022లో తెలంగాణ 814 లైంగికదాడి కేసులు నమోదుకాగా, 523మంది అరెస్టయ్యారు. రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల్లో 812మంది తెలిసిన వారిచేతుల్లో అఘాయిత్యానికి గురయ్యారు. మిగతా రెండు కేసుల్లో నిందితులు గుర్తుతెలియనివారే. అత్యాచార బాధితులను గుర్తించేందకు వారిలో చైతన్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసు 'విమెన్ సేఫ్టీవింగ్'ను ఏర్పాటు చేసింది. మహిళలకోసమే షీటీమ్స్, భరోసా సెంటర్లు, హ్యూమన్ ట్రాఫికింగ్, పని ప్రదేశాల్లో వేధింపులు అరికట్టేందుకు 'సాహస్' వంటి వ్యవస్థలను విజయవంతంగా అమలు చేస్తున్నది. 'సమాజంలో మార్పురావాలి, ఇలాంటి దాడులను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన పెరగాలి. పోక్సో యాక్ట్ కింద బాధితలకు న్యాయం చేసేలాచూడాలి. శిశు సంక్షేమశాఖ షీటీమ్స్ భరోసాసెంటర్ సంయుక్తంగా కేసులు దర్యాప్తు చేయాలి. ●

# బీహార్ కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

## కీలక శాఖలు ఇంకా సిఎం నితీశ్ వద్దనే..



**పాట్నా, ఫిబ్రవరి 3:** తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జెడియు అధిపతి నితీష కుమార్ కొత్త మంత్రులకు శాఖలను కేటాయించారు. కీలకమైన హోంశాఖను తనవద్దనే ఉంచుకున్నారు. మిత్రపక్షం బిజెపికి ఈసారి ఆర్థిక శాఖను కేటాయించారు. నితీష్‌కుమార్ హోం శాఖతో పాటు కేబినెట్ సెక్రటేరియట్, ఎన్నికలు, విజిలెన్స్, సాధారణపరిపాలన ఇతర మంత్రులకు కేటాయించని అన్ని శాఖలు సిఎం పరిధిలోనే ఉన్నాయి. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సామ్రాట్‌చౌదరి డిప్యూటీ సిఎంగా ఎంపికయిన సంగతి తెలిసిందే. ఆయనకు ఆర్థికశాఖ కేటాయించారు. ఈశాఖను బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రతిసారి దక్కించుకుంటున్న సంగతి తెలిసిందే. అంతకుముందు కుమార్ మహాఘటబంధన్‌తో ప్రభుత్వం నడిపారు. కాంగ్రెస్, ఆర్జెడిలతో కలువుకుని నడిపిన ప్రభుత్వంలో జెడియువద్దనే ఆర్థిక, ఆరోగ్య శాఖలున్నాయి. ఇపుడు బిజెపి చౌదరికి ఫైనాన్స్‌తోపాటు ఆరోగ్య శాఖలు కూడా కేటాయించారు. బీహార్‌లో అధికారం పంచుకున్నపుడల్లా బిజెపికి ఈ రెండు కీలక శాఖలు దక్కుతూ వస్తున్నాయి. వాణిజ్యపన్నులు, పట్టణాభివృద్ధి, హౌసింగ్, క్రీడలు, పంచాయతీరాజ్, పశుసవంర్థకశాఖ, మత్స్యశాఖలోపాటు న్యాయశాఖలు కూడా కేటాయింపులుజరిపారు.

చౌదరి సహచరుడు విజయ్‌కుమార్ సిన్హాకూడా డిప్యూటిసిఎంగా బాధ్యతలుచేపట్టారు. ఆయనకు వ్యవసాయం, రోడ్లనిర్మాణం, రెవెన్యూ భూసంస్కరణలు, గనులు, భూగర్భవనరులశాఖ, చెరకు, కార్మికవనరులు, కళలు సాంస్కృతికవిభాగం, యువజన వ్యవహారాలు, చిన్ననీటినవరులు, ప్రజారోగ్య ఇంజనీరింగ్‌శాఖను కేటాయించారు. ఇక సీనియర్ బిజెపి నాయకుడు ప్రేమ్‌కుమార్ బిజెపిమూడో నేతగా ఒబిసి కేటగిరీలో మంత్రి పదవి దక్కించుకున్నారు. సహకారశాఖ; ఒబిసి, పూర్తిగా వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఉపద్రవ నిర్వహణ, పర్యాటకశాఖ, పర్యావరణం వాతావరణమార్పులుశాఖలు కేటాయించారు. జెడియు నేత విజయ్‌కుమార్ చౌదరికి పార్లమెంటరీ వ్యవహారాలు, జలవనరులు, రవాణా, భవననిర్మాణం, విద్య, సమాచారం, ప్రభుత్వ వనరుల శాఖలు కేటాయించారు. ఇక జెడియు నేత బిజేంద్ర యాదవ్‌కు విద్యుత్‌శాఖను కేటాయించారు. ఆశాఖతోపాటుప్రణాళిక అభివృద్ధి. మద్యనిషేధం, ఎక్సైజ్‌శాఖలు, గ్రామీణ ప్రజా పనులు, మైనార్టీ వ్యవహారాలు కేటాయించారు. జెడియు నాయకుడు శ్రావణ్‌కుమార్ గ్రామీణ సంక్షత్రుం, సామాజిక సంక్షేమం ఆహారం వినియోగవ్యవహారాలు వంటివి కేటాయించారు. ఇక హిందూస్థానీ ఆవామ్ మోర్చాకు ఎస్సీ ఎస్టీ సంక్షేమం. ఐటిశాఖలు కేటాయించారు. స్వతంత్ర ఎమ్మెల్యే సుమిత్‌కుమార్‌సింగ్‌కు సైన్స్ టెక్నాలజీ, సాంకేతిక విద్యాశాఖలు నిర్వహిస్తారు.

### ఇమ్రాన్, సతీమణి బుష్రాకు
# ఏడేళ్ల జైలు



**పెషావర్, ఫిబ్రవరి 3:** దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను కేసులు వెంటాడుతున్నాయి. వరుసగా మూడో కేసులో కూడా ఇమ్రాన్ కుటుంబసభ్యులకుసైతం శిక్షలు పడుతున్నాయి. ఇమ్రాన్‌ఖాన్‌తోపాటు ఆయన భార్య బుష్రా ఖాన్‌కు కూడా ఏడేళ్ల జైలుశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు చెప్పింది. చట్టవ్యతిరేకంగా వివాహంచేసుకున్నారని కోర్టు జైలుశిక్షను విధించింది. అంతేకాకుండా ఈనెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఇమ్రాన్ పోటీచేయకుండా ఎన్నికల్లో పోటీకి అనర్హత వేటు కూడా వేసింది. 2018లో ఇమ్రాన్ చేసుకున్న వివాహం చట్టాలను ఉల్లంఘించారని కోర్టు అభిప్రాయపడింది. 71 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్ ఇటీవలే పదేళ్ల జైలుశిక్షను ఎదుర్కొన్నాడు. సిఫర్‌కేసులో ఆయనకు ఈశిక్ష పడింది. అలాగే ప్రభుత్వ హోదాలో వచ్చిన బహుమతులను అక్రమంగా వినక్రయించారన్న అభియోగాలపై ఆయనభార్యతోపాటు ఇమ్రాన్‌కు కూడా 14 ఏళ్ల జైలుశిక్ష పడింది. బుష్రా ఖాన్ మొదటిభర్తకు విడాకులిచ్చిన తర్వాత ఇస్లామ్ మతం నిర్దేశించిన కాలవ్యవధిని పాటించలేదని, ఇద్దత్‌కులోపే వారు వివాహంచేసుకోవడం చట్టవిరుద్ధంగా కోర్టు పరిగణించింది. ఈలోపే నిఖా చేసుకున్నారని 2018 జనవరిలోనే వీరి వివాహం జరిగిందని, రహస్యంగా పెళ్లిన చేసుకున్నారని కోర్టు విచారణచేసింది. అలాగే మొట్ట మొదటిసారిగా ప్రధాని అయ్యే ఏడునెలల ముందే వీరికివివాహంజరిగింది. ఇద్దత్‌కు ముందే వీరి వివాహం జరిగిందా లేక వ్యవధిముగిసాకా చేసుకున్నారా అన్నది అప్పట్లో నిర్ధారణ కాలేదు. ముందు ఇమ్రాన్ పార్టీ ఆరోపణలు తిరస్కరించినా తర్వాత కొన్ని వారాలకు నిర్ధారించింది. అయితే ఖాన్ దంపతులు మాత్రం తామెలాంటి అవకతవకలకు పాల్పడలేదని ప్రకటించారు. రావల్పిండిలోని గ్యారిసన్ సిటీ జైలులో ఇమ్రాన్ శిక్ష అనుభవిస్తుంటే ఇపుడు ఆయన భార్యను ఇస్లామాబాద్‌లోని వారికున్న కొండపైనున్న భవనంలోనే శిక్షను అనుభవించేందుకు అనుమతించారు.

## పంజాబ్ గవర్నర్ పురోహిత్ రాజీనామా



**హర్యానా:** పంజాబ్ గవర్నర్ బన్వరీల్ పురోహిత్ తన పదవికి రాజీనామా చేశారు. పంజాబ్ గవర్నర్ పదవికి, కేంద్ర పాలిత ప్రాంతం ఛండీఘర్ అడ్మినిస్ట్రేటర్ పదవికి వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు పంపిన రాజీనామా పత్రంలో.. తన రాజీనామాను దయచేసి అంగీరించాలని కోరారు. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ నేతృత్వంలోని ఆప్ ప్రభుత్వం పంపినట్లు బిల్లులను ఆమోదించటంలో జాప్యం చేస్తున్న నేపథ్యంలో బన్వరీలాల్ పురోహిత్ గవర్నర్ పదవి రాజీనామా చేశారు.

నవంబర్ 10,2023లో పంజాబ్ అసెంబ్లీ పంపిన ఐదు బిల్లులను బన్వరీలాల్ పురోహిత్ ఆమోదం తెలపకుండా జాప్యం చేశారు. దీంతో పంజాబ్ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేయడాన్ని నిలదీసింది. అప్పటి నుంచి పంజాబ్ ప్రభుత్వానికి.. గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోంది. బన్వరీలాల్ చండీఘర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిశారు. మరసటి రోజు నుంచి గవర్నర్ పదవికి రాజీనామా చేయటంపై చర్చజరుగుతోంది.

### ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్న
# మహిళా జడ్జి



**బదయూన్(యూపి), ఫిబ్రవరి 3:** ఉత్తరప్రదేశ్‌లోని ఒక సివిల్‌కోర్టు న్యాయమూర్తి తన ఇంట్లోనే ఆత్మహత్యచేసుకున్న ఉదంతం వెలుగులోకి వచ్చింది. బదయూన్‌లోని ఆమెకు ప్రభుత్వం కేటాయించిన నివాసంలోనే ఆత్మహత్యకు పాల్పడింది. జస్టిస్ జ్యోత్స్న రాయ్ వాస్తవానికి మావు ప్రాంత నివాసి. అయితే ఆమెకు ఏడాది క్రితమే బదయూన్‌లో పోస్టింగ్ ఇచ్చారు. శనివారం ఉదయం తలుపు తట్టిన ఆమె సన్నిహితులు, సిబ్బంది ఎంతకూ జవాబు రాకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆత్మహతకకు పాల్పడినట్లు సమాచారంఅందడంతో జిల్లా జడ్జి, సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్, ఇతర న్యాయ అధికారులు జడ్జి నివాసానికి చేరుకున్నారు. అలాగే ఒక ఫోరెన్సిక్‌బృందాన్ని కూడా రప్పించారు. నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించారు. ఏడాదిక్రితమే అయోధ్య నుంచి బదయూన్‌కు బదలీపై జస్టిస్ రాయ్ వచ్చారు. ఆమెకు ఇది రెండోపోస్టింగ్ కావడం గమనార్హం. జడ్జి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం గుప్పుమనడంతో భారీఎత్తున సిబ్బంది, న్యాయవాదులు ఆమె నివాసం వద్దకు చేరుకున్నారు. ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు ఆమె బంధువులను పిలిపించి ఆరాతీస్తున్నారు.

### రాహుల్ పోరాటం ఫలించకపోతే
# ప్రజలకు కష్టాలే: ఖర్గే



**న్యూఢిల్లీ:** మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకే రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని కాంగ్రెష్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఒకవేళ ఈ పోరాటం విఫలమైతే మోడీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు కష్టాలు తప్పవన్నారు. పార్టీలో ఏ ఒక్కరూ తీసుకోని సాహసోపేత నిర్ణయం రాహుల్ తీసుకున్నారని కొనియాడారు. ఈ మేరకు తూర్పు ఢిల్లీలో జరిగిన 'న్యాయ్ సంకల్ప్ సమ్మేళన్'ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. యువత, మహిళలు, రైతులు, పేదలకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో రాహుల్ భారత్‌జోడో న్యాయ్ యాత్ర చేపట్టారని ఖర్గే అన్నారు. ప్రతికూల, శీతల వాతావరణంలో ఈ యాత్ర కొనసాగుతోందన్నారు. బిజెపి అన్యాయాలకు వ్యతిరేకంగా ఈపోరాటం అని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, దేశ రాజ్యాంగాన్ని రక్షించడానికి కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటానికి మద్దతు ఇవ్వకపోతే మోడీకి బానిసలుగా మిగిలి పోవల్సి ఉంటుంది' అని ఖర్గే అన్నారు. యువత ఉద్యోగాలు, నల్లధనం వెనక్కి రప్పిస్తామంటూ బూటకపు హామీలతో మోడీ గద్దెనెక్కారని ఖర్గే విమర్శించారు.

ఇచ్చినహామీలను అమలు చేయక పోవడమే మోడీ గ్యారెంటీ అని ఎద్దేవా చేశారు. ఆపార్టీకి వ్యతిరేకంగా ఎవరైనామాట్లాడితే కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షానికి చెందిన 411 మంది శాసనకర్తలపై కేసులు పెట్టి బిజెపి జైలుకు పంపిందన్నారు. విపక్షపార్టీ చేస్తున్న కుటిలయత్నాలు ఎంతమాత్రం ఫలించవన్నారు. ఢిల్లీలో బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

## కోటాలో విద్యార్థి ఆత్మహత్య.. హాస్టల్ సీజ్

**జైపూర్, ఫిబ్రవరి 3:** రాజస్థాన్ కోటాలో విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు జిల్లా యంత్రాంగం ఆదేశాలు జారీ చేశారు. వివిధ పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధిచెందిన రాజస్థాన్‌లోని కోటా'లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలవర పెడుతున్నాయి. వీటిని నివారించేందుకు జిల్లా యంత్రాంగం జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన ఓ హాస్టల్‌ను అధికారులు శనివారం సీజ్‌చేశారు. వారి వివరాల మేరకు ..నీట్‌కు సన్నద్ధమవుతున్న ఓ విద్యార్థి ఇటీవ తన హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాజీవ్‌గాంధీ నగర్‌లో జరిగిన ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ రవీంద్ర గోస్వామి ఆదేశించారు. రాజీవ్‌గాంధీ నగర్‌లో జరిగిన ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ రవీంద్ర గోస్వామి ఆదేశించారు. విద్యార్థి మరణించిన హాస్టల్‌లో స్ప్రింగ్ ఫ్యాన్లు లేకపోవడంతో అధికారులు దాన్ని సీజ్ చేశారు. ఆ హాస్టల్‌లో 32 గదులు ఉండగా..10 గదుల్లో విద్యార్థులున్నారు. మిగిలిన గదుల్లోని వారిని వేరే చోటుకి తరలించినట్లు అధికారులు తెలిపారు.

### సిఎంకు సన్నిహిత నేతను
# పోలీస్ స్టేషన్‌లో కాల్చేసిన ఎమ్మెల్యే!



## మహారాష్ట్రలో సంచలనం

**ముంబయి, ఫిబ్రవరి 3:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు చెందిన శివసేన అధినేతపై బిజెపి ఎమ్మెల్యే కాల్పులు జరిపిన ఘటన కలకలం రేపింది. భూవివాదానికి సంబంధించి బిజెపి ఎమ్మెల్యే గణపత్ గ్వైక్వాడ్ అర్ధరాత్రి పోలీస్ స్టేషన్‌లోనే సిఎం ఏక్‌నాథ్ షిండే వర్గంలోని శివసేన నాయకుడు మహేశ్ గైక్వాడ్‌పై కాల్పులు జరపడం కలకలం రేపింది. బిజెపి ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్ అరెస్టు అయ్యాడు. మహారాష్ట్రలోని థానే జిల్లా ఉల్లాసబగరలోని హిల్ లైన్ పోలీస్‌స్టేషన్ వద్ద శివసేన నాయకుడు మహేష్‌గైక్వాడ్ మద్దతుదారులపై బిజెపి ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్ మద్దతుదారులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మహేష్‌గైక్వాడ్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చేరాడు. శివసేన నాయకుడు మహేష్ గైక్వాడ్ పరిస్థితి విషమంగా ఉంది. ఈ కాల్పుల్లో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని పోలీస్ అధికారులు తెలిపారు. ముంబయి నగరానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న కళ్యాణ్ ఈస్ట్ నియోజకవర్గం నుంచి గణపత్ గైక్వాడ్ ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించాడు. మహారాష్ట్ర ప్రభుత్వంలో బిజెపి, ఏక్‌నాథ్ షిండే శివసేన పార్టీలు పొత్తు పెట్టుకుని అధికారంలో ఉన్నాయి. ఇరువర్గాలు ఉల్లాసనగర్‌లోని హిల్‌లైన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని భూవివాదానికి సంబంధించి ఒకరి మీద ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. ఆ సమయంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదానికి దారితీసింది. బిజెపి ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్‌తో పాటు అతని అనుచరులు శివసేన నాయకుడు మహేష్‌గైక్వాడ్‌పై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో గాయపడిన శివసేన నాయకుడు మహేష్‌గైక్వాడ్‌తో పాటు అతని మద్దతుదారులను ఆసుపత్రికి తరలించారు. మహేష్‌గైక్వాడ్ శరీరం నుంచి అయిదు బుల్లెట్లను బయటకు తీశామని, అతని పరిస్థితి విషమంగా ఉందని పోలీస్ అధికారులు అంటున్నారు.

ఈ ఘటన తర్వాత అరెస్టుఅయిన బిజెపి ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్ మీడియాతో మాట్లాడుతూ మహేష్‌గైక్వాడ్ కబ్జా చేసినట్లు చెబుతున్న భూమికి సంబంధించిన సమస్య ఉందని తన కుమారుడితో దురుసుగా ప్రవర్తించడంతో ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపానని చెప్పాడు. మహేష్‌గైక్వాడ్, బిజెపి ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్ మధ్య అనేక వివాదాలున్నాయని, దీంతో ఫిర్యాదు చేసేందుకు హిల్‌లైన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారని, కానీ గణపత్ గైక్వాడ్ చర్చల సమయంలో మహేష్ గైక్వాడ్, అతని సహచరులపై కాల్పులు జరిపాడని, ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సుధాకర్ పఠారే మీడియాకు తెలిపారు.

## దేశంలో కరోనా తాజా కేసులు 159
### మరో ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 159 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,25,951కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,91,097 మంది కోలుకోగా 1400 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33, 454కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,256 కి చేరగా, 80,26,450మంది వరకు కోలుకున్నారు. 1,48,585 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,507కి చేరింది. అందులో 68,45,354మంది కోలుకున్నారు. 72,102 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,290కి చేరింది. అందులో 40,54, 721మంది కోలుకున్నారు. 40,396మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,11,535కి చేరింది. అందులో 35,73,427మంది కోలుకున్నారు. 38,086మంది మరణించారు.

## మా ఫిషింగ్ బోట్లను ఎందుకు అడ్డుకున్నారు?
### భారత్‌కు మాల్దీవుల విదేశాంగశాఖ లేఖ



**మాలే, ఫిబ్రవరి 3:** భారత్ మాల్దీవులమధ్య సంబంధాలు, సాన్నిహిత్యం మరింతగా క్షీణిస్తోంది. భారత సైనిక బలగాలు తమ దీవులను వదిలి వెళ్లాలని అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు గడువు విధించిన సంగతి తెలిసిందే. తాజాగా తమ దేశానికి చెందిన ఫిషింగ్ బోట్లను భారత్ బలగాలు అడ్డుకున్నాయని ఎందుకు ఇలా చేయాల్సి వచ్చిందో వివరాలివ్వాలని భారతప్రభుత్వాన్ని కోరింది. ఈమేరకు ఆదేశ విదేశాంగశాఖ అధికారికలేఖరాసింది. తమ ప్రాదేశిక జలాల్లో చేపల వేట కొనసాగిస్తే అడ్డగించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించింది. గతనెల 31న ప్రత్యేక వాణిజ్యజోన్‌లో మాల్దీవులకు చెందిన మూడు ఫిషింగ్ బోట్లను ఇండియన్ కోస్టుగార్డు అడ్డగించినట్లు లేఖలో పేర్కొంది. మాల్దీవుల ఈ ఈజడ్‌పరిధిలో వేటసాగిస్తున్న బోట్లను ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా అంతర్జాతీయ సముద్రజలాల చట్టాలను ఉల్లంఘించి ఎందుకు అడ్డగించాల్సి వచ్చిందో తెలియజేయాలని పట్టుబట్టింది. కోస్టుగార్డుకు చెందిన 246, 253 బృందాలు ఈఘటనకు పాల్పడ్డాయని మాల్దీవులు ప్రభుత్వం ఆరోపించింది. మాల్దీవుల అధ్యక్షుడుగా మహ్మద్ మొయిజ్జు బాధ్యతలు చేపట్టిప్పటి నుంచి భారత్‌తో సంబంధాలు అంతంత మాత్రంగానే ఉంటున్నాయి. గత అధ్యక్షుడు ఇబ్రహీం అహనమద్‌సోలేహ్ భారత్ అనుకూల విదానాలు అవలంభించగా మొయిజ్జుమాత్రం చైనా బాటలో నడుస్తున్నారు. ఈ క్రమంలోనే చైనా పరిశోధక నౌకను కూడా తమ జలాల్లోకి అనుమతించారు. దీనిపై భారత్ అభ్యంతరం వ్యక్తంచేస్తే తమఅనుమతితోనే వచ్చిందని సమర్థించుకుంటూ చైనాను వెనకేసు కుని వచ్చారు.

### బలపరీక్షకు హాజరయ్యేలా హేమంత్ సోరెన్‌కు కోర్టు అనుమతి




**రాంచీ, ఫిబ్రవరి 3:** చంపయి సోరెన్ ముఖ్యమంత్రిగా కొత్తగా కొలువుదీరిన ఝార్ఖండ్ ప్రభుత్వం ఈ నెల 5న బలపరీక్షకు సిద్ధమైంది. సోమవారం నుంచి రెండురోజులపాటు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఇడి కస్టడీలో ఉన్న మాజీ సిఎం హేమంత్ సోరెన్ ఈ బలనిరూపణలో పాల్గొనేందుకు వీలుగా అసెంబ్లీ సమావేశానికి హాజరయ్యేందుకు రాంచీలోని ప్రత్యేక కోర్టు అనుమతించింది. ఈ మేరకు ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అక్రమ నగదు చెలామణి చట్టం న్యాయస్థానం శనివారం అనుమతులు జారీ చేసింది.

భూ కుంభకోణానికి సంబంధించి మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న హేమంత్ సోరెన్‌ను ఇడి అరెస్టు చేసింది. పిఎంఎల్‌ఎ కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం ఆయనకు అయిదు రోజుల ఇడి కస్టడీ విధించింది. మరోవైపు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో తొలి రోజే బల నిరూపణకు జెఎంఎం నేతృత్వంలోని సంకీర్ణ కూటమి సిద్ధమైనట్లు మంత్రి అలంగీర్ వెల్లడించారు. శాసనసభలో మొత్తం 81 మంది ఎమ్మెల్యేలు ఉండగా జెఎంఎం నేతృత్వంలోని కూటమికి 48 మంది సభ్యుల బలం ఉంది. వీరిని కాపాడుకునే యత్నంలో భాగంగా 40 మంది ఎమ్మెల్యేలను ఇప్పటికే హైదరాబాద్‌కు తరలించారు.

# అమెరికన్లకు హాని చేస్తే ఇలాగే ఉంటుంది

## ప్రతికార దాడులపై బైడెన్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 3:** ఇటీవల జోర్డాన్‌లో అమెరికా సైనిక క్యాంపస్‌పై జరిగిన డ్రోన్ దాడికి అగ్రరాజ్యం ప్రతీకార దాడులు ప్రారంభించింది. ఇరాన్ సిరియాలోని ఇరాన్ మద్దతు గల మిలిటెంట్లు, ఇరాన్ రివల్యూన్ గార్డుల స్థావరాలను లక్ష్యంగా చేసుకుని యుద్ధ విమానాలతో విరుచుకపడింది. ఈ దాడులపై తాజాగా జో బెడెన్ స్పందించారు తాము ఘర్షణలు కోరుకోవడం లేదని కానీ అమెనికన్లకుహాని కలిగిస్తే మాత్రం ప్రతిచర్య ఇలాంటే ఉంటుందని స్పష్టం చేశారు.

'మధ్యప్రాచ్యం లేదా ప్రపంచంలో ఎక్కడైనా సరే ఘర్షణలు జరగాలని మేం కోరుకోవట్లేదు. కానీ, మాకు నష్టం కలిగించాలని చూసే వారు ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. అమెరికన్లకు హాని చేస్తే మేం కచ్చితంగాప్రతిస్పందిస్తాం' అని బైడెన్ ఓ ప్రకటనలో వెల్లడించారు. రానున్న రోజుల్లో తమ టార్గెట్లపై మరిన్ని భీకర దాడులుంటాయని హెచ్చరించారు. ఈ దాడులను ఇరాక్ మిలిటరీ తీవ్రంగా ఖండించింది. తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని దుయ్య బట్టింది.

అయితే, దీనిపై పెంటగాన్ స్పందిస్తూ, దాడుల గురించి ముందే సమాచారమిచ్చినట్లు తెలిపింది. 'ఇరాన్ ప్రభుత్వానికి సమాచారం అందించిన అనంతరమే వారి భూభాగంలో దాడులు చేపట్టాం' అని వైట్ హౌస్ జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి జాన్ కిర్బీ తెలిపారు. జోర్డాన్ ఇటీవల అమెరికా సైనిక క్యాంప్‌పై డ్రోన్ దాడి జరగడంతో ముగ్గురు సైనికులు మృతి చెందారు. దీన్ని అగ్రరాజ్యం తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలో ఇరాక్, సిరియాల్లోని 85 ప్రాంతాల్లో యూఎస్ దాడులు చేపట్టింది. దీర్ఘశ్రేణి బీ-1 బాంబర్లతో విరుచుకుపడింది. సిరియాలో జరిపిన దాడుల్లో 18 మంది ఇరాన్ మద్దతు మిలిటెంట్లు మరణించినట్లు యూకేలోని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ సంస్థ వెల్లడించింది. ఇరాక్‌లోను పలు మరణాలు సంభవించనట్లు తెలుస్తోంది..

## రాజస్థాన్ మాజీ సిఎం గెహ్లాట్‌కు కరోనా!

**జైపూర్,** ఫిబ్రవరి 3: రాజస్థాన్ మాజీ సిఎం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్‌కు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. కొవిడ్ వైరస్‌తోపాటు స్వైన్‌ఫ్లూ కూడా సోకినట్లు అశోక్ గెహ్లాట్ స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. అయితే గత కొన్ని రోజులుగా జ్వరం వస్తుండటంతో మెడికల్ టెస్టులు చేయించుకోవాలని డాక్టర్లు సూచించినట్లు తెలిపారు. డాక్టర్ల సలహా మేరకు వైద్య పరీక్షలు నిర్వహించగా కొవిడ్, స్వైన్‌ఫ్లూ సోకినట్లు తేలిందని ఎక్స్ వేదికగా అశోక్ గెహ్లాట్ వివరించారు.

కొన్ని రోజుల నుంచి తాను జ్వరంతో బాధపడుతున్నట్లు అశోక్ గెహ్లాట్ తెలిపారు. అయితే కొవిడ్ టెస్టులు చేయించుకో వాలని డాక్టర్లు సూచించారని, వారి సూచనలతో పరీక్షలు చేయించుకోగా కొవిడ్, స్వైన్‌ఫ్లూ వచ్చినట్లు నిర్ధారణ అయిందని వెల్లడించారు. తనకు కరోనా సోకినందున ప్రస్తుతం హోం ఐసోలేషన్‌లో ఉన్నట్లు అశోక్ గెహ్లాట్ స్పష్టం చేశారు. అందుకే వచ్చే 7 రోజులపాటు తాను ఎవరినీ కలవలేనని వెల్లడించారు. ఈ సందర్భంగానే ప్రజలకు అశోక్ గెహ్లాట్ కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో చాలా మంది అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారని అందుకే అంతా ఆరోగ్యం విషయంలో తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రస్తుత వాతావరణంలో జరుగుతున్న మార్పుల కారణంగా వివిధ రకాల వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ప్రజలు కొంత అప్రమత్తంగా ఉండాలని అశోక్ గెహ్లాట్ హితవు పలికారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# సీఎం జగన్ కు ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం జగన్ మహన్ రెడ్డికి వైసీపీ ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికారు. శనివారం ఏలూరు జిల్లాలోని దెందులూరు జాతీయ రహదారిలో ఏర్పాటుచేసిన ఉభయగోదావరి, కృష్ణాజిల్లాల కార్యకర్తలతో ఏర్పాటుచేసిన ఎన్నికల శంఖారావం సభకు సీఎం జగన్ హాజరయ్యారు. శనివారం మధ్యాహ్నం 3.35 గంటలకు సభా ప్రాంగణంలోనే ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకున్న సీఎం జగన్ కి ఏలూరు జిల్లా వైకాపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరిలు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. అదే విధంగా మంత్రులు కొట్టు సత్యనారాయణ, తానేటి వనిత, కారుమూరి నాగేశ్వరరావు, పినిపే విశ్వరూప్, ఎంపీలు మిథున్ రెడ్డి, కోటగిరి శ్రీధర్, జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు, వైకాపా ఎంపీ అభ్యర్థులు కారుమూరి సునీల్, ఉషా బాల, కేశినేని నాని, వైకాపా ముఖ్య నేతలు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

# యలమంచిలిలో భారీ అగ్ని ప్రమాదం

- కొబ్బరి గూడౌన్ దగ్గం
- మంటలతో దారేత్తిన గ్రామం
- నష్టం లక్షల పైనే ఉంటుందని అంచనా



పాలకొల్లు ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఎలమంచిలి లో శనివారం జరిగిన ఘోర అగ్ని ప్రమాదం గ్రామస్తులకు ముచ్చెమటాలు పోయించిది. గ్రామంలో గల వెంకటేశ్వర కోకోనట్ గోడౌన్ లో ఈ ప్రమాద సంభవించింది. గోడౌన్లో అత్యధికంగా అటుక్కాయ ఉండటంతో అగ్నికేలలో ఆగలేదు. మంటలు పూర్తిగా ఆగితే గానే నష్టం వివరాలు రావు. నిమ్మల రామానాయుడు పాదయాత్రలో భాగంగా తారాజువ్వలు పడి మంటలు వచ్చి ఉండవచ్చునని భావిస్తున్నారు.

# సిద్ధం సభకు తరలివెళ్లిన కార్యకర్తలు



అత్తిలి – ఫిబ్రవరి 3( ప్రభాత వార్త ): వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏలూరు లో ఏర్పాటుచేసిన సిద్ధం బహిరంగ సభకు తణుకు నియోజకవర్గం నుండి వైసీపీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ప్రత్యేకం గా ఏర్పాటుచేసిన బస్సు లలో కార్యకర్తలు తరలివెళ్లారు. వైసీపీ నాయకులు భరణి ప్రసాద్ మంగెన సూర్య , పైబోయిన సత్యనారాయణ , రంభ సూరిబాబు తదితరుల ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు.

## నూజివీడు నియోజకవర్గం లో గెలుపు నాదే. చిన్నం రామకోటయ్య



ఆగిరిపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : నూజివీడు నియోజకవర్గం 78 గ్రామాల్లో తమ నాయకత్వం బలంగా మారిందని తన గెలుపు ఖాయమని స్వతంత్ర అభ్యర్థి చిన్నం రామకోటయ్య అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆగిరిపల్లి మండలం లో ఈరోజు విశేష స్పందన లభించిందని చాలా సంతృప్తికరంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో 75% యంత్రాంగం పూర్తయిందని, ఈనెల 11వ తేదీన చాట్రాయిలో పదివేల మందితో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆగిరిపల్లి గ్రామస్తులు ముందుకు వస్తే శోభనగిరి గట్టుపై గాడ్ ఘాట్ రోడ్డు 40 లక్షల ఖర్చుతో నిర్మాణానికి సిద్ధంగా ఉన్నానని ఎండోమెంట్ అధికారులకు లెటర్ రాస్తానన్నారు. ఏ పార్టీ తనను పిలిచినా కార్యకర్తలతో సంప్రదించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగమల్లేశ్వరరావు, నాని, భుజంగరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# భారీ వాహనాలను చెక్ పెట్టండి మహాప్రభో

చాట్రాయి, ఫిబ్రవరి3, ప్రభాతవార్త : అత్యధిక లోడుతో భారీ వాహనాలు చాట్రాయి వైపు తిరుగుతుండగా వాటికి చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారని పలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యధిక లోడుతో ఈ రోడ్డులో ప్రయాణం చేయకూడదని నిబంధన ఉన్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ లోడు లారీల వల్ల రోడ్డు ఛిద్రమైపోతున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు నాలుగు మాసాల క్రితం అధిక లోడుతో ఈ రోడ్లు తిరగటానికి వీలులేదని బ్రేక్ ఇన్స్పెక్టర్ ఆపి వేలాది రూపాయలు ఫైన్ వేసి ఇక తిరగవద్దు అని చెప్పినప్పటికీ మళ్లీ షరా మామూలే అయిపోయింది. భారీ వాహనాలు నిత్యం 50కు పైగా తిరుగుతున్నప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఫైన్ వేసిన మళ్లీ ఎందుకు తిరుగుతున్నాయని అధికారులు అమ్యామ్యాలు తీసుకుని అనుమతులు ఇచ్చారా అని ఆరోపిస్తున్నారు. అధిక లోడుతో పాటు అత్యధిక శబ్దం వచ్చే హారన్లు ఉపయోగించటం వల్ల సెంటర్లో చిన్నపిల్లలు పెద్దలు ఉలిక్కిపడి పోతున్నారు. అవసరం లేకపోయినా హారన్ కొట్టి ప్రజలుకు శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వాహనాలు తిరిగిన తర్వాత రోడ్లన్నీ గుంతలు పడి ఇబ్బందులు పడుతున్నామని పలువురు తెలియజేస్తున్నారు. విచిత్రం ఏమిటంటే నెంబర్ ప్లేట్లు లేకుండా కూడా తిరుగుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ భారీ వాహనాలను ఈ రోడ్లో నిలుపుదల చేయాలని పలువురు కోరుతున్నారు.


# నిరుద్యోగులకు దగాడిఎస్సి

## - తోట సీతారామలక్ష్మి.



భీమవరం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :జగన్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు మెగా డీఎస్సీ అని మరో కొత్త నాటకం తెరమీదకు తీసుకువచ్చారని గత ఐదేళ్లుగా డీఎస్సీ ఉద్యోగాలు కల్పించలేని జగన్ ప్రభుత్వం 50892 ఖాళీలు ఉండగా 6190 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వడం ఓట్లు కోసమెనని నిరుద్యోగులను దగా చేస్తుండంతో రాష్ట్ర ప్రజలంతా ఇది దగా డీఎస్సీగా నమ్ముతున్నారని పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న జగన్ గత ఐదేళ్లుగా ఇచ్చిన వాగ్దానాన్ని విస్మరించి నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగ 11 శాతం ఉంటే ఏపీలో 24 శాతం ఉందని ఉద్యోగాలు కల్పించలేని జగన్ అసమర్థత వల్ల 1745 ఆత్మహత్యలు చేసుకున్నారని నిరుద్యోగ యువత మద్యం గంజాయి మత్తులో తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని పని కోసం పక్క రాష్ట్రాలకు పోతున్నారన్నారు. జగన్ సిద్ధం మహాసభలకు ఇంటర్మీడియట్ పరీక్షను రద్దు చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. తెదేపాలనలో రాష్ట్రంలో పెట్టుబడులలో ప్రథమ స్థానంలో ఉంటే ప్రస్తుత జగన్ పాలల్లో గంజాయి మాఫియా వైసీపీ పెద్దల అండతో నడుస్తు దేశంలో అగ్రస్థానంలో నిలిచారని ఆరోపించారు.

# ప్రత్యేక కారాగారాన్ని తనిఖీ చేసిన న్యాయ సేవాధికార కార్యదర్శి రత్న ప్రసాద్



భీమవరం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికారా సంస్థ, ఏలూరు కార్యదర్శి కె. రత్న ప్రసాద్ స్థానిక ప్రత్యేక కారాగారాన్ని తనికీ చేశారు. దీనిలో భాగంగా ఆర్థిక స్థోమత లేక జైలు ముద్దాయిలు గావున్న, నేరం చేసే నాటికి 18 సం. రాల్లోపు ఉన్న జైలు ముద్దాయిల వివరాలు తీసుకున్నారు. ఉన్నత న్యాయస్థానాలు , ప్రభుత్వాలు ఉచిత న్యాయ సహాయం ద్వారా నిరుపేద ముద్దాయిలకు కారాగారం నుండి విముక్తి కల్పించే యోచనలో ఉన్నట్టు కార్యదర్శి కె. రత్న ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమవరం న్యాయ మూర్తులు ఎ. పవన్ కుమార్, జి. సురేష్ బాబు, డి. ధన రాజు, కారాగారం పర్యవేక్షణాదికారి డి. వెంకట గిరి, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్ పాల్గొన్నారు

# దుష్టచతుష్టం మీద మహా సంగ్రామానికి నేను సిద్ధం..!

- -ఎన్నికల కురుక్షేత్రంలో కౌరవ సైన్యంపై దండెత్తుదాం..
- -సంక్షేమం, అభివృద్ధిపై దాడి చేయాలని చూస్తున్న ప్రతిపక్షం
- -57 నెలల్లో 2.55 లక్షల కోట్లు అక్కచెల్లెమ్మలకు జమచేశా
- -ఏలూరులో జరిగిన బహిరంగ సభలో సిఎం జగన్ పిలుపు











ప్రభాతవార్త, -ఏలూరు : దుష్టచతుష్టం మీద మహా సంగ్రామానికి నేను సిద్ధం... మీరు సిద్ధమా... ఎన్నికల కురుక్షేత్రంలో అర్జునుడిలా నన్ను ముందుండి నడిపిస్తే కౌరవ సైన్యంపై పడటానికి నేను సిద్ధం... రామాయణం, మహాభారతంలో వున్న విలన్స్ అందరూ చంద్రబాబు, పచ్చమీడియా, దత్తపుత్రుడు, చంద్రబాబు కోవర్టుల రూపేనా ఇక్కడే వున్నారు... తోడేళ్ళంతా ఏకమై బాణాలు పట్టుకుని సిద్ధంగా వున్నారు... ప్రతిపక్షం వైపు నుండి చూస్తే జగన్మోహనరెడ్డి ఒంటరిలాగ కనిపిస్తాడు... అయితే నేనెప్పుడూ ఒంటరి కాదు... నాయకుడి మీద నమ్మకంపై నుండి పుట్టిన సైన్యం నాది... అందుకు ఈ సభ నిదర్శనం... చంద్రబాబు దుష్టసైన్యాన్ని చీల్చి చెండాడటానికి నా సైన్యం, నా కుటుంబ సభ్యులందరూ సిద్ధమేనా అంటూ అశేష జనవాహిని కేరింతలు, హర్షధ్వానాల మధ్య సిఎం జగన్ ప్రసంగం అత్యంత ఉద్వేగపూరితంగా సాగింది. శనివారం ఏలూరు జిల్లాలోని దెందులూరు జాతీయ రహదారిలో వైకాపా ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ళనాని అధ్యక్షతన ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లోని 50 నియోజకవర్గాల వైసిపి కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సిద్ధం ఎన్నికల శంఖారావం బహిరంగ సభలో సిఎం జగన్మోహనరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ గత 57 నెలల పరిపాలనలో లంచాలు లేకుండా వివక్షకు తావులేని వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో 175 ఎ మ్మెల్యే, 25 మంది ఎంపిలను గెలవాల్సిన అవసరాన్ని తన ప్రజలకు వివరించేందుకే వచ్చానన్నారు. 1995వ సంవత్సరంలో చంద్రబాబు నాయుడు సిఎంగా పదవి చేపట్టిన నాటి నుండి 14 సంవత్సరాలు సిఎంగా కొనసాగిన కాలంలో ప్రజల భవిష్యత్ కోసం ఏం చేశారని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చేందుకు ప్రకటించే మ్యానిఫెస్టోలో కనీసం 10 శాతం హామీలు అయినా చంద్రబాబు నాయుడు హయాంలో అమలు చేశారా లేదా అనేది ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. జరగబోయే ఎన్నికల సమరంలో వైకాపా అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రతిపక్షాలు దాడి చేస్తుందని చెప్పారు. చంద్రబాబు హయాంలో అక్క చెల్లెమ్మలకు ఎప్పుడైనా నేరుగా సంక్షేమ కార్యక్రమాలకు సొమ్మును జమ చేశారా అంటూ ప్రశ్నించారు. వైకాపా అధికారం చేపట్టిన తర్వాత 57 నెలల్లో మొత్తం 124 సార్లు బటన్ నొక్కి సంక్షేమ పధకాల క్రింద రూ.2 లక్షల 55 వేల కోట్లు ఆయా ఖాతాలకు జమ చేయడం జరిగిందని వివరించారు. వైకాపా అధికారం చేపట్టిన తర్వాత ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యాన్ని ప్రజల చెంతకు తీసుకురావడం జరిగిందని చెప్పారు. కుప్పం నుండి ఇచ్చాపురం వరకు ఏ గ్రామంలో చూసినా ఈ సచివాలయ వ్యవస్థ ద్వారా సుమారు 540 రకాల సేవలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. గతంలో 4 లక్షల మంది వరకు మాత్రమే వున్న ప్రభుత్వ ఉ ద్యోగులు వైకాపా అధికారం చేపట్టిన తర్వాత మరో 2.13 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు. ఈ సంక్షేమ పథకాలు, ఉద్యోగాల్లో కూడా తనకు ఇష్టులైన బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 75 శాతం అవకాశం కల్పించామని చెప్పారు. ప్రతి నెల 1వ తేదీన చిరునవ్వుతో రాష్ట్ర వ్యాప్తంగా 66 మంది అవ్వ, తాతలకు నెలకు రూ.3 వేలు పింఛనున్న వాలంటీర్ల ద్వారా అందజేస్తున్నామన్నారు. లంచాలు లేని గ్రామ పాలన తీసుకువచ్చి, ఎటువంటి వివక్ష లేకుండా డిబిటీల ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాలోకి సొమ్ము జమ చేస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాలు గత టిడిపి హయాంలో ఎప్పుడైనా అమలు చేశారనేది ప్రజలు ప్రతిపక్షాలను ప్రశ్నించాలన్నారు. నాడు – నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయలు కల్పించి ఇంగ్లీషు మాధ్యమంలో బోధన చేస్తూ సిబిఎస్ఇ సిలబస్ ను అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. గత 20 సంవత్సరాలుగా భూములపై ఎటువంటి హక్కులు లేని వారికి వైకాపా అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 35 లక్షల ఎకరాలను శాశ్వత భూహక్కులు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర క్యాబినెట్లో 68 శాతం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మంత్రి పదవులు కల్పించడంతో పాటు డిప్యూటీ సిఎం, మండలి చైర్మన్, స్పీకర్ వంటి పదవుల్లో సైతం సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ళ స్థల పట్టాలు అందించి 22 లక్షల ఇల్లు నిర్మించి అక్కచెల్లెమ్మలకు అందించడం జరిగిందన్నారు. నామినేషన్ కాంట్రాక్టులకు చట్టం చేసి మహిళల ఆర్థిక పురోభివృద్ధికి వైకాపా సహకారం అందించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు నిర్మాణంలో వుండగా పారిశ్రామిక రంగంవైపు అడుగులు వేస్తూ మరో 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మాణ దశలో వున్నాయన్నారు. ప్రతిపక్షాలకు అసాధ్యం అనుకున్న పనులు సాధ్యం చేశామని, కుల మతాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక పార్టీ ఒక్క వైఎస్ఆర్సిపి పార్టీనే అని అన్నారు. వైకాపా ప్రభుత్వం హయాంలో ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి వెళ్ళి కార్యకర్తలు వివరించాలని కోరారు. జగన్ ఎప్పుడూ ఒంటరి కాదని, తన సైన్యం ప్రజలేనని అన్నారు. పేదింటి భవిష్యత్తు మరింత గొప్పగా మార్చేందుకు మరోసారి వైసిపి పార్టీని గెలిపించుకునేందుకు కార్యకర్తలంతా సైన్యంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలపై, విద్యా వ్యవస్థపై పెత్తందారీ వ్యవస్థ దాడి చేస్తుందిని, దానిని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధంగా వుండాలని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరో చారిత్రక విజయం అందుకునేందుకు వైకాపా సిద్ధంగా వుందని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు. ఈ బహిరంగ సభలో మంత్రులు, 50 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైకాపా నాయకులు, వేలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా జాతీయ రహదారలో సభ నిర్వహించిన నేపథ్యంలో రహదారికి ఇరువైపులా సుమారు 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

# లంక భూములకు భూహక్కు పత్రం ఇచ్చిన ఘనత జగన్దే ముదునూరి

నరసాపురం ప్రభాత వార్త : గోదావరి తీరం ఉన్న లంక భూములు పై రైతులకు హక్కు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు మండలంలోని రాజుల లంక పంచాయతీకి సంబంధించిన 86 ఎకరాలు లంక భూములను సి- నమూనా భూములుగా రెన్యువల్ చేసిన పట్టాలను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు క్యాంప్ కార్యాలయం వద్ద శనివారం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు 69 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తీర ప్రాంతంలో డి -నమూనా పట్టా భూములు సి -నమూనా పట్టా భూములు పూర్వం నుండి అనుభవిస్తున్న వారికి ప్రభుత్వ పట్టా భూములు గానే ఉన్నాయని అన్నారు. వారికి వారసత్వముగా ఇవ్వడానికి కానీ బ్యాంకులో రుణములు పొందడానికి గాని అమ్ముకోవటానికి గానీ వీలు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొవడ%శీ% జరుగుతుందని ఆయన అన్నారు. సుదీర్ఘకాలం నుండి ఈనం భూములు, పట్టా భూములు, ఆ సైడ్ భూములు, రైతులకు అనుభవించడానికి తప్ప ఏ హక్కు ఉండేది కాదని ఆయన అన్నారు. మొదటిసారిగా ప్రభుత్వ భూములను జిరాయితీ భూములుగా చేసి న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. దర్భరేవు కంపెనీ భూములు ,కాళీపట్నంలో ఈనం భూములు ,అలాగే ఎల్బీ చెర్ల ,ముత్యాలపల్లి, పేరుపాలెం ,వేములదీవి, పీఎం లంక, తీర ప్రాంతంలో



ఉన్న డి ,నమోనా పట్టా భూములను 20 సంవత్సరాలుగా సాగు చేస్తున్న వారికి జిరాయితీ భూములుగా చేసి పూర్తి హక్కును కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. గోదావరి తీర ప్రాంతంలో ఉన్న పెదలంక, ఎలమంచిలి ,వైవి లంకలో పూర్వం నుండి సి -నమూనా భూములుగా రెన్యువల్ చేసి ఇవ్వటం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరము రెన్యువల్ చేయించుకోవటం వరద సమయము అయిపోయిన తర్వాత సాగు చేసుకోవటం ఆనవాయితీగా వస్తుందని ఆయన అన్నారు. ఈ భూములు కొంత కాలంగా రెన్యువల్ చేసుకో పోవడం వలన భూములకు హక్కుదారులుగా చేసి డి- నమోన పట్టాలుగా ఇవ్వాలని ప్రభుత్వంను రైతులు కోరడం జరిగిందని ఆయన అన్నారు. మన ప్రాంతం మడ అడవులుగా రికార్డుల్లో ఉండటం వలన టెక్నికల్ గా ఇబ్బందులు ఉన్నాయని ఆయన అన్నారు. పెదలంక లో గోదావరి తీర ప్రాంతంలో ఉన్న సి-నమూనా భూములను రొయ్యలు చెరువులుగా, పంట భూమిగాసాగు చేసుకునే వారికి 86, ఎకరాలును రెన్యువల్ చేసి 69 మంది కి పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో సముద్ర తీర ప్రాంతంలో ఉన్న 20,వేల ఎకరాలు డి -నమూనా భూములను జిరాయితీ భూములుగా చేసి పూర్తి హక్కుదారులుగా చేసే కార్యక్రమం జరుగుతుందని ఆయన అన్నారు. ఇలా చేయడం వలన 25 వేల మంది లబ్ది పొందుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం తాసిల్దార్ సయ్యద్ మౌలానాపాజిల్ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, ఎంపీపీ మై ల బత్తుల సోని, పిడి రాజు, ముదునూరి మాత్రజు, అయినంపూడి బాపిరాజు, సీతారామరాజు ఆర్ ఐ కడలి యశోద విఆర్ఓ కలకంశెట్టి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలకు రిజర్వేషన్లు పెంచాలి

పెనుమంట్ర, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : పెనుగొండ మండలం నడిపూడిలో మాలమహానాడు సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు సరెళ్ల శ్రీనివాస్(నల్లి రాజేష్ అన్న టిమ్ )పాల్గొన్నారు. ముందుగా శ్రీనివాస్ డాక్టర్ బి ర్ అంబేద్కర్ విగ్రహంనకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అరిపించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం యస్సి రిజర్వేషన్ లు పెంచాలన్నారు. మరియు ప్రైవేట్ రంగంలొ రిజర్వేషన్ లు అమలు చెయ్యాలన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగం ద్వారా లభించిన హక్కుల సాధనకు దళితలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆచంట నియోజకవర్గం ఉపాధ్యక్షులు పులిదిండి వెంకటేశ్వర్లు, పెనుగొండ మండలం అధ్యక్షులు చికిలే కృష్ణ బాబు, ఉపాధ్యక్షులు రొక్కల



విజయగాంధి, నడిపూడి గ్రామ అధ్యక్షులు పినిపే జ్యోతి బాబు, యూత్ ఉపాధ్యక్షులు మానుకొండ వెంకట్, సరెళ్ల నాగరాజు, అరిగెల్లా పుల్లారావు, సంఘ పెద్దలు పినిపే డేవిడ్, కోట వెంకటేశ్వర్లు మానుకొండ సురేష్ మరియు యూత్ వారు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 9 జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం విజయవంతం చేయాలి

భీమవరం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేద్దాం, ఫిబ్రవరి 9 వ తేదీన జరిగే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం విజయవంతం చెయ్యాలని సంబంధిత అధికారులకు ఇంఛార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి ఆదేశించారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టరేట్ జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబరులో ఫిబ్రవరి 9 వ తేదీ శుక్రవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులి పురుగుల నివారణలో భాగంగా ఒకటి నుండి 19 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలు జిల్లాలో 3,25,385 మంది గుర్తించడం జరిగిందని, వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి, ప్రతి ఒక్కరు వేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి పిల్లలు 51,649 మంది, ఒకటవ తరగతి నుండి పదవతరగతి వరకు 2,35,711 మంది, ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ మొదటి సంవత్సరం వరకు 38,025 మంది మొత్తం 3,25,385 మందికి ఫిబ్రవరి 09 వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల కార్యక్రమం రోజున ఆల్బెండజోల్ మాత్రలను నూటికి నూరుశాతం అందించాలన్నారు. ఏ కారణం చేతనైనా దూర ప్రాంతాలకు వెళ్ళిన వారు ఎవరైనా ఉన్నట్టయితే అటువంటి వారిని గుర్తించి ఫిబ్రవరి 16వ తేదీన మాత్రలను అందించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలు, కళాశాలు, వివిధ వసతి గృహాల విద్యార్థులకు పంపిణీ చేసి నోటి ద్వారా మాత్రలు తీసుకునే కార్యక్రమం



చేపట్టాలన్నారు. కడుపులో నులి పురుగులు వృద్ధి చెందితే పిల్లలు అనారోగ్యానికి గురవుతారని, అపరిశుభ్రత చేతుల ద్వారా ఆహారం తీసుకుంటే లార్వా చర్మం లోపలికి చొచ్చుకుపోవడం వల్ల అనారోగ్యానికి గురవుతారని, ఆహారం తీసుకునే సందర్భాల్లో ఖచ్చితంగా విద్యార్థులు శుభ్రతను తప్పక పాటించాలన్నారు. నులి పురుగులు ఉన్న పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, బలహీనత, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని ఆయన పేర్కొన్నారు. అల్బెండో జోల్ మాత్రలతో వీటికి చెక్ పెట్టి ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలని జిల్లా రెవిన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి అన్నారు. చివరిగా జాతీయ నులిపురుగుల నిర్మూలన సమాచారం తెలిపే గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు డియంహెచ్వో డా.బి భాను నాయక్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి బి గణపతి రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె. శోభారాణి, జిల్లా ట్రైబల్ అధికారి డి పుష్పరాణి, డిప్యూటీ డిఎంహెచ్వో వాకపల్లి ప్రసాదు, రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమ జిల్లా కోఆర్డినేటరు డా. సి హెచ్ భావన, విద్యాశాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ, ఇంటర్మీడియట్ బోర్డు డిఐఇవో నరసింహమూర్తి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటరు వియస్ఆర్ కె కుమారి, ఐసిడిఎస్ ఏవో సి హెచ్ సుజాత లక్ష్మి, డా.పద్మ, డిపివో పి సురేష్, 104 డిసి విలియమ్ చంద్, జిల్లా కోఆర్డినేటరు యన్ డిడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పోడూరు ఎంపీపీ సబ్బితి సుమంగళి భర్త విద్య సాగర్ మృతి




పోడూరు, ఫిబ్రవరి 03, ప్రభాత వార్త : పోడూరు ఎంపీపీ సబ్బితి సుమంగళి భర్త విద్యాసాగర్ (51) ఈనెల 19వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. విజయవాడలో జరిగిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై తిరిగి బస్సులో వస్తుండగా గన్నవరం సమీపంలో మూత్ర విసర్జనకు బస్సు దిగి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఆయనను ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో సాగర్ తలకు బలమైన గాయం తగిలి తీవ్ర రక్తస్రావం అయింది.. బస్సులో కూడా ఉన్న వైసిపి నాయకులు ఆయనను విజయవాడ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉండగా సాగర్ ను పరామర్శించి విషయాన్ని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తెలిపారు. కాగా విజయవాడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సాగర్ శనివారం రాత్రి 7 గంటల సమయంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సాగర్ భౌతిక కాయాన్ని శనివారం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం స్వగ్రామమైన పోడూరు మండలం కవిటం శివారు నల్ల వెంకయ్య **చెరువు గ్రామానికి తరలించారు.**

**... పార్టీ శ్రేణుల్లో విషాదఛాయలు..**

ఎంపీపీ సుమంగళి భర్త విద్యాసాగర్ మృతితో ఆయన స్వగ్రామమైన కవిటంలో తీవ్ర విషాదం నెలకొంది. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులుగా పార్టీకి రా కార్యక్రమాల్లోనూ, ప్రభుత్వ కార్యక్రమాల్లోనే విద్యాసాగర్ ఎంతో చురుగ్గా పాల్గొనేవారు. సాగర్ మృతి తో మండల వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో విషాదం నెలకొంది. సాగర్ భౌతిక కాయాన్ని చూసి ఆయన భార్య, ఎంపీపీ సుమంగళి, కుమార్తెలు తీవ్రదుఃఖంతో రోదించారు. వైసిపి కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వచ్చి సాగర్ భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు, పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసు), పోడూరు ఎంపీడీవో డి సుహాసిని, ఏపీ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రారావు, వైస్ ఎంపీపీ లో ఇందుకూరి సీతారామరాజు, కవిటం సర్పంచ్ చుట్టుగుళ్ళ పూర్ణిమ, ఎంపీటీసీ కుక్కల సూర్యనారాయణ , పలువురు సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులు సాగర్ భౌతికకాయాన్ని సందర్శించారు.

# వైకాపా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసింది



పోడూరు, ఫిబ్రవరి–03, ప్రభాతవార్త: వైకాపా ప్రభుత్వం మహిళ సంక్షేమానికి పెద్దపేట వేసిందని ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం ఆచంట నియోజకవర్గ స్థాయిలో పోడూరు మండలం తూర్పుపాలెం క్యాంపు మైదానంలో అయిదవ రోజు మనసారా ఆసరా సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. సుమారు 12,000 డ్వాక్రా మహిళలు కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. చంటి పిల్లలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాలు సదుపాయం కూడా ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మరియు ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రంగనాధ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళల జీవన స్థితిగతులు మార్చేందుకు, వారి ఆరోగ్య సంరక్షణ, వారి పిల్లల విద్యకోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతి ఒక్క మహిళా నా తోబుట్టువులా భావించి వారికి భోజన సదుపాయం చీర పంపిణీ చెయ్యడం జరుగుతుందని అన్నారు. మనసారా ఆసరా సంబరాలు ఈనెల 8 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి పక్ష పార్టీలు బెదిరించి, బలవంతంగా తీసుకొస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం అని గుర్తుంచు కోవాలన్నారు. మిగిలిన చోట్ల మండల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అలాగే డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న మహిళలకే కాకుండా లేని వాళ్ళకు భోజనం సదుపాయం ఏర్పాటు చేసి చీర ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తున్న ప్రతి ఒక్క మహిళలకు పేరు పేరున ధన్యవాదాలు శ్రీ రంగనాథరాజు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చిల్లె లావణ్య, వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, జడ్పిటిసిలు గుంటూరి పెద్దిరాజు ,కర్రీ గౌరి సుభాషిణి, ఎంపీపీ వాసురెడ్డి, సర్పంచ్ లు సుంకర సీతారమ్, రామన వీర్రాజు, గుబ్బల ఉషారాణి,యిళ్ల లక్ష్మి చంద్రిక, గుడాల శిరీషా, చుట్టుగొళ్ళ పూర్ణిమ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెంలో జబర్దస్త్ టీం సందడి

కొయ్యలగూడెం ప్రభాతవార్త ఫిబ్రవరి 3: కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి దేశంలో మరోసారి రాష్ట్రంలో ఒకసారి అనే నినాదంతో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ జబర్దస్త్ టీం' సినీ గాయకులతో కూడిన బృందం కొయ్యలగూడెం మండలంలో శనివారం కన్నాపురం కొయ్యలగూడెం పొంగుటూరు బయ్యన్నగూడెం గ్రామాలలో నరేంద్ర మోడీ చేసిన నటువంటి సంక్షేమ పథకాలు తపన ఫౌండేషన్ సేవలను వివరిస్తూ ప్రధాన కోడలిలో వద్ద ప్రచారాన్ని నిర్వహించింది. కన్నాపురం గ్రామ పంచాయితీ వద్ద జబర్దస్త్ కళాకారులు అదిరే ,అభి, ఇమ్మానుయేల్, హాస్య భరిత ప్రదర్శనలు చేశారు .సినీ గాయకులు లాస్య ,ప్రియా, పాటల ద్వారా స్థానిక ప్రజలను అలరించారు. కొయ్యలగూడెం ప్రదర్శనలో ఓటు హక్కు నో తెలియజే స్తు తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరముల నుండి అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమా లు మహిళలకు స్వయంకృషి, కుట్టు మిషన్ లో, బాల బాలికలకు కరాటే ,వంటి ఉచిత కార్యక్రమాలను గరికిపాటి తపన చౌదరి సమస్త ద్వారా అంత ఖర్చులతో చేస్తున్నారని వివరించారు . ఏలూరు పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేయుచున్నారని తమ అమూల్యమైన ఓటు హక్కు ద్వారా చౌదరిని గెలిపించి ఏలూరు



జిల్లాను అభివృద్ధి పథంలోకి నడిపిస్తారని అనంత శ్రీరాములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నడిపించడానికి కృషిచేసిన మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల కిషోర్ మార్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముడియం శ్రీనివాసరావు జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా సత్యనారాయణ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ జిల్లా అధ్యక్షురాలు వంకా కాంచనమాల తదితరులు పాల్గొన్నారు



యుద్ధానికి సిద్దం సభకు బస్సులో పార్టీ శ్రేణులతో కలిసి ప్రయాణిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు నరసాపురం ప్రభాతవార్త

# పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

అత్తిలి – ఫిబ్రవరి 3( ప్రభాత వార్త ):తణుకు మానవత సమావేశం అక్కాపంతుల బాలాజీ అధ్యక్షతన తణుకు రోటరీ క్లబ్ లో జరిగింది. సమావేశములో ఎస్ కే ఎస్ డి మహిళా జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కుమారి అడపా సత్యశ్రీ కి కాలేజీ ఫీజు నిమిత్తం తణుకు మానవత సంస్థ నుండి 10 వేలు ఆర్థిక సహాయం అందచేశారు. . ఈ కార్యక్రమంలో జిల్లా శాంతి ర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు, కార్యదర్శి ఆలపాటి సోమేశ్వరరావు, కోశాధికారి అక్కిన కాశీ, వివి. రామకృష్ణ, ఆలపాటి సుబ్బారావు, వంగూరి హనుమంతరావు, పి. శివన్నారాయణ, ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం మానవత సభ్యులు పాల్గొన్నారు.



# చర్ల సుశీల వృద్ధాశ్రమంలో అన్న సమారాధన



నిడదవోలు ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త): నిడదవోలు లోని చర్ల సుశీల వృద్ధాశ్రమం నందు కీర్తిశేషులు వేమూరి వీర వెంకట సత్యనారాయణ మూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా సెయింట్ ఆంబ్రోస్ ఉన్నత పాఠశాల 1987 పదవ తరగతి పూర్వ విద్యార్థి బృందం ఆయనకు అంజలి ఘటిస్తూ వారి జ్ఞాపకార్థం వృద్ధాశ్రమం నందలి 80 మంది వృద్ధులకు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులు వారి సహాయకులకు అన్నప్రసాదం అందించడమైనది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు ఖండవిల్లి గోపాలస్వామి, పూర్వ విద్యార్థులు మహ్మమ్మద్ హసన్,అవిడి శ్రీనివాసు,మాదు నాగేశ్వరరావు, మద్దాల విజయ ప్రసాద్,చిలకల సుబ్బారాయుడు, కొడవటి డేవిడ్ రాజు, కొత్త రవిప్రసాద్, తమరాపు సత్యనారాయణ, కోడి గోపి,నల్ల ప్రశాంత్ కుమార్,కొట్యాడ త్రినాథ్, పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


# ఉభయగోదావరి జిల్లాలో తిరిగే నైతిక హక్కు జగన్ కు లేదు : ఎమ్మెల్యే నిమ్మల

పోడూరు, ఫిబ్రవరి–03, ప్రభాతవార్త: ఉభయగోదావరి జిల్లాలో దాళ్వా పంట అమ్మకంలో రైతుల నుంచి జగన్ ప్రభుత్వం దోపిడీ చేసిన 5 వేల కోట్ల రూపాయలను తిరిగి చెల్లించాలని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు డిమాండ్ చేశారు. ఉభయ గోదావరి జిల్లాలో జగన్ కు తిరిగే నైతిక హక్కు లేదన్నారు. జగన్ ప్రభుత్వంలో దగా దగా పడిన, మోసపోయిన రైతాంగానికి న్యాయం జరిగేందుకు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు చేపట్టిన రైతు పోరు బాట పాదయాత్ర రెండో రోజు శనివారం పోడూరు మండలం మట్టపర్రు గ్రామం నుంచి ప్రారంభమై పెనుమదం, రావిపాడు, నేరేడుమిల్లి, మేడపాడు, ఆర్య పేట మీదుగా రాత్రికి యలమంచిలి చేరుకుంది. దారి మధ్యలో వరి ఆకుమడిలో రైతులు ఆగుతీత పనులు చేస్తుండగా రైతుల సమస్యలు విన్నారు. ఈ పాదయాత్రకు రైతులు సంఘీభావం తెలపడంతో అనూహ్య స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రం పరిపుష్టిగా అభివృద్ధి చెందాలంటే ఆరుగాలం కష్టపడి అందరికీ అన్నం పెట్టి కడుపు నింపే అన్నదాతలు టిడిపి జనసేన కూటమికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వ ఏర్పాటుతో రాజధాని, పోలవరం ప్రాజెక్టు, పరిశ్రమలు, విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. రైతుల వ్యతిరేక ద్రోహి జగన్ అని ఎమ్మెల్యే నిమ్మల ఆరోపించారు. ఇన్పుట్ సబ్సిడీ తగ్గించడంతో పాటు ఇన్సూరెన్సు మరిచిన జగన్ ను సాగనంపేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని



తెలిపారు. జగన్ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాలు భక్షక కేంద్రాలుగా మారాయని ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో ఆక్వా కు విద్యుత్ సబ్సిడీ ఎత్తివేయడంతో ఆ రంగం సర్వనాశనమై రైతులు అప్పులు ఊబిలో కూరుకు పోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, పెన్మత్స రమభద్రారజు, దాసరి రత్నరాజు, బోనం నాని, ఆరిమిల్లి రామ శ్రీనివాస్ , పెద్దిరజు, పెచేట్టి బాబు, జీవి, దొమ్మేటి శ్రీను, దేవరపు దొరబాబు, కేత హరికృష్ణ, కదలి ఆంజనేయులు, పాలా నాగ లక్ష్మి, విప్పార్తి శారద, తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.

## అద్వానీకి భారతరత్న ఇవ్వడం సముచితం.



ఆగిరిపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : అద్వానీకి భారతరత్న ఇవ్వటం పట్ల బిజెపి నాయకులు అద్వానీ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రథయాత్ర చేసి బిజెపి పార్టీ బలోపేతం చేసిన లాల్ కృష్ణ అద్వానీ అని పలువురు కొనియాడారు.

## భగవాన్ బుద్ధ సేవా సమితి ఆర్థిక సాయం

పెనుమంట్ర, ఫిబ్రవరి–03, ప్రభాతవార్త: మండలంలోని పొలమూరు అంబేద్కర్ నగర్ కు చెందిన కనపాల మేరీ గత కొంతకాలం నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న భగవాన్ బుద్ధ సేవా సమితి ఆధ్వర్యంలో వైద్య ఖర్చులు నిమిత్తం రూ. 5,000/- సేవా సమితి వ్యవస్థాపకుడు తాడిపర్తి సంపత్ రావు ఆర్థిక సహకారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్, బౌద్ధ వాదులు కొత్త పల్లి వెంకటేశ్వరరావు, దిద్దే చంద్రశేఖర్, ఖండవల్లి వర్మ, బన్ను తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి రా..కదలిరా..సభపై అంగర సమీక్ష

పాలకొల్లు(పోడూరు)ఫిబ్రవరి–03, ప్రభాతవార్త: చింతలపూడిలో నారా చంద్రబాబు నాయుడు రా..కదలి..రా..! బహిరంగ సభను విజయవంతం చేయడానికి ఉంగుటూరు నియోజకవర్గ పరిశీలకుడుగా మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు శనివారం ఉంగుటూరు లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో శనివారం పాల్గొన్నారు. రా.. కదలిరా..సభ విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, క్యాడర్ తో కలిసి అంగర సమీక్ష చేశారు. ఈ కార్యక్రమం లో తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్రం అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

## ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే మంతెన రామరాజు

కాళ్ల ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త) :రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి తిరిగి అధికారం చేపట్టాలని ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. మండలంలోని దొడ్డనపూడిలో 'ఇంటింటికి టీడీపీ' బాబుతో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ, జనసేన శ్రేణులతో కలిసి శనివారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలు, గ్యాస్ ధరలు, ఇంటి, కుళాయి, చెత్త పన్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరాజు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే అన్ని తరగతుల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం, మౌలిక వసతులు విస్మరించి రాష్ట్ర అభివృద్ధిని అధోగతి పాల్జేస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వం హయాంలో కేటాయించిన నిధులను సైతం వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడంతో గ్రామాల అభివృద్ధికి ఆటకం కలిగిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్(తాతా పండు) టిడిపి మండల అధ్యక్షుడు గుండా బత్తుల వెంకట




నాగేశ్వరరావు, బండారు వేణుగోపాలరావు, పుప్పాల బుజ్జి, ఉపసర్పంచ్ కొప్పర్తి ఏసురాజు, తోట ఫణిబాబు, గ్రామాధ్యక్షుడు కొల్లి భోగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కందులపాటి వీరరాఘవులు, ఆరేటి గాంధీ, కఠారి నరసింహరాజు, కొల్లి శ్రీనివాసు, ఆరేటి కృష్ణ, మంతెన పెదనరసింహరాజు, చిన నర్సింహారాజు, ఆరేటి పద్మారావు, కొల్లి ప్రసాద్, చికిలే శ్రీనివాసరావు, మంతెన సుబ్బరాజు, టిడిపి, జనసేన నాయకులు, తెలుగు మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అద్వానీకి భారతరత్న బిరుదు హర్షనీయం. ఆర్ వి ఎస్ రాజు

గణపవరం ప్రభాతవార్త ఫిబ్రవరి 3: భారత రాజకీయ క్షేత్రంలో సుదీర్ఘ జీవిత కాలం ప్రజలతో, పాలనతో జీవితాంతం కొనసాగించిన భారత మాజీ ఉప ప్రధాని ఎల్ కె అద్వానీకి భారతరత్న బిరుదు నందించిన భారతదేశ ప్రభుత్వం సముచిత గౌరవాన్ని కలిగించిందని మాజీ బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు రుద్దరాజు వెంకట సూర్యనారాయణ రాజు (ఆర్ వి ఎస్ రాజు) అన్నపూర్ణమ్మ దంపతులు శనివారం అన్నారు. కార్యకర్తగా వారుతో కలిసి పని చేసినందుకు చాలా ఆనందదాయంగా ఉందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# వరాలవెంకన్నను దర్శించుకున్న భక్తులు



అత్తిలి – ఫిబ్రవరి3( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈదూరులో గల వరాల వేంకటేశ్వరస్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు . స్వామి వారికీ ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికీ సుప్రభాత ,సేవ తోమాల సేవ తో పాటు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేసారు. అత్తిలి బాలాజీ వేంకటేశ్వరస్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో తోమాల సేవ , నవనీత హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ జరిపారు.

## నేడు ధ్యానం పై శిక్షణ

అత్తిలి – ఫిబ్రవరి 3( ప్రభాత వార్త ):అత్తిలి లో దాసం వెంకట ప్రసాద్ ఇంటి వద్ద ధ్యానం పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. హైదరాబాద్ కు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ శ్రీకాంత్ ధ్యానం పై శిక్షణ ఇస్తారని పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ ప్రతినిధులు మాణిక్యాలరావు, పంజా ప్రసాద్ తెలిపారు. ధ్యానులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## వైస్సార్ భీమా పరిహారం అందుచేత

అత్తిలి – ఫిబ్రవరి 3( ప్రభాత వార్త ):తణుకు మండలం మండపాక గ్రామంలో ఆకస్మిక మృతి చెందిన కొండపల్లి శ్రీనివాస్ కుటుంబానికి వైయస్సార్ భీమా పథకం కింద లక్ష రూపాయలు చెక్కును వైఎస్సార్ సీపీ తణుకు మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు అందచేశారు. . మృతుడు గృహ సారధి కావటం తో శ్రీనివాస్ కి రావలసిన ఇన్సూరెన్స్ త్వరగా వచ్చే ఏర్పాటు చేస్తామని , శ్రీనివాస్ కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బోడపాటి వీర్రాజు ధైర్యం చెప్పారు. వీర్రాజు వెంట పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# త్యాగరాజ ఆరాధన సంగీత ఉత్సవాలు




అత్తిలి – ఫిబ్రవరి 3( ప్రభాత వార్త ):సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవ సొసైటీ ఆధ్వర్యంలోతణుకు రామకృష్ణ సేవా సమితి ప్రాంగణము నందు త్యాగరాజ ఆరాధన సంగీత ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. . ఈ కార్యక్రమానికి సొసైటీ సభ్యులు చిలుకూరి లక్ష్మి సుజాత అధ్యక్షత వహించినారు .ఈ ఉత్సవాలను తణుకులో గత 25 సంవత్సరాల నుండి మహిళల చే నిర్వహించడం చాలా గర్వించదగ్గ విషయమని ఉత్సవాల పరిశీలకురాలు శ భమిడి కమలాదేవి దేవి అన్నారు .

# జెట్టి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికలు



కొయ్యలగూడెం ప్రభాతవార్త ఫిబ్రవరి 3 :వైయస్సార్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి కొయ్యలగూడెం మండలానికి చెందిన దమిశెల్లి మధు, నక్కపల్లి దొరబాబు, ముప్పిడి మనోజ్, పలువురు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఏఐసీసీ సభ్యులు జెట్టి గుర్నాథరావు సమక్షంలో చేరారు. గుర్నాథరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకుటిత దీక్షతో పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న యువకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కునపోం. రాజారత్నం, ముప్పిడి చిన్నబాబు, మండల పార్టీ అధ్యక్షులు జుంగ బాబ్జి, ముప్పిడి రవి, కరటూరి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# సుబ్బాయమ్మ కుటుంబీకులను ప్రముఖుల పరామర్శ



కొయ్యలగూడెం ప్రభాతవార్త ఫిబ్రవరి 3 :కొయ్యలగూడెం మండల విశాలాంధ్ర పత్రిక విలేకరి తల్లి పోలపల్లి సుబ్బాయమ్మ గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన సంఘటనను తెలుసుకొని ఆమె యొక్క కుటుంబ సభ్యులను ఓదార్పు చేయుటకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు జెట్టి గురునాధరావ ముప్పిడి శ్రీను పైడిముక్కల మురళీకృష్ణ ముప్పిడి చిన్నబాబు నక్క బాబి జనసేన పార్టీ పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి మండల అధ్యక్షుడు తోట వీర వెంకట సత్యనారాయణ జనసేన పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్ పూలవ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సుబ్బాయమ్మ పూర్వం లో మంత్రసానిగా ఆశా వర్కర్ గా చేసినటువంటి సేవా కార్యక్రమాల గూర్చి నెమరు వేశారు జెట్టి గురునాధరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అన్నివేళలా అందిస్తామని చెప్పారు చెర్రీ బాలరాజు కుటుంబ సభ్యులను పేరుపేరునా పలకరిస్తూ జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు తోడుగా ఉంటుందని మనోధైర్యాన్ని నింపారు

# భీమవరం తహాశిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



భీమవరం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :విజయనగరం జిల్లా బంటుమిల్లి తహాశిల్దార్ రమణయ్య హత్యను నిరసిస్తూ భీమవరం తహాశిల్దార్కార్యలయం వద్ద రెవెన్యూ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు.

ధర్నాకు జిల్లా రెవెన్యూ ఉద్యోగ సంఘం కోశాధికారి, డిప్యూటీ తహాశీల్దార్ జి .ఎన్ .వి . పవన్ కుమార్ నాయకత్వం వహించారు. హత్యకు కారకులైన దోషులను తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జి .ఎన్ .వి . పవన్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉద్యోగులపై దాడులు చేయడం చూశామని కానీ ఇప్పుడు ఏకంగా హత్య చేస్తున్నారని ఇది అనాగరిక చర్యగా అభివర్ణించారు. భవిష్యత్తులో ఇలాంటి దుష్ట చర్యలు జరగకుండా చర్యలుండాలని డిమాండ్ చేసారు.

# రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి ఓటమి తప్పదు

పెనుమంట్ర–ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి వాటిమీద తప్పదని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం తన పాదయాత్రలో భాగంగా పితాని మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో నాలుగేళ్లలో అభివృద్ధి శూన్యం అని . విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల శంఖారావాన్ని పూరించేందుకు పగో జిల్లాలో సిద్ధం సభకు జన సమీకరణకు విద్యాసంస్థలను, వ్యాపార సంస్థలను మూసివేసి విద్యార్థుల పరీక్షలను వాయిదా వేసి అధికార దుర్వినియోగానికి జగన్ పాల్పడ్డారని పితాని విమర్శించారు. వైకాపా ప్రభుత్వానికి అంతిమ గడియలు దగ్గర పడ్డాయని అన్నారు. ప్రజాస్వామ్య వాదిగా ప్రజలను ఓటు అడుగుతున్నానని అన్నారు. వైసిపి ఎమ్మెల్యేలు జగన్ కనుసన్నల్లో లేరని సీట్ల సర్దుబాట్లు పేరుతో ఎన్ని మార్పులు చేసిన అంతిమంగా టిడిపి జనసేనదే విజయం అని అన్నారు. తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం 175కు 165 స్థానాలు ఉమ్మడి కూటమి విజయం సాధిస్తుందని అన్నారు. జగన్ కు పాలన చేత కాదని ప్రజలు విశ్వసిస్తున్నారని, ప్రజల్లోకి



వెళితే టిడిపి జనసేనకు హారతులు పడుతున్నారని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ఎన్నికలు వస్తే చాలు చీరలు పెట్టడం, భోజనాలు పెట్టడం తప్ప నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది శూన్యం అని ఎద్దేవ చేశారు. మరో 10,15 రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో అభివృద్ధి చేస్తున్నట్లు రోడ్ల నిర్మిస్తున్నట్లు ప్రజలకు వాగ్దానాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా పాలనను భ్రష్టు పట్టించారని పితాని అన్నారు.

# నైపుణ్యాభివృద్ధి దిశగా ఉన్నత విద్య: కృష్ణ భాస్కర్

భీమవరం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : నైపుణ్యాభివృద్ధి దిశగా ఉన్నత విద్య కొనసాగించిన్నప్పుడే వికసిత భారత్ సాధ్యమవుతుందని జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ సంస్థ జాతీయ శిక్షకులు జే కృష్ణ భాస్కర్ అన్నారు. స్థానిక ఆర్ ఆర్ డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్న్ షిప్ వర్క్ షాప్ నిర్వహించారు. కృష్ణభాస్కర్ మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులు నాయకత్వ లక్షణాలతో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, అందుకు నూతన జాతీయ విద్యావిధానం దోహదపడుతుందని అన్నారు. మనిషి తన ప్రత్యేకత సృజనాత్మక సృష్టి ద్వారా ఉన్నత స్థానంలో నిలవగలడని అన్నారు. భీమవరం ప్రెసిడెంట్ పేరిచర్ల కృష్ణంరాజు మాట్లాడుతూ ఉపాధి అవకాశాలపై నేటి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కెమిస్ట్రీ లాబొరేటరీస్ అధినేత డాక్టర్ పి మధు, జేసీఐ వైస్ ప్రెసిడెంట్



మనోజ్ విష్ణు, కో ఆర్డినేటర్ మీనా దీప్తి, జి ఉమా మహేశ్వరి, కే అరవింద స్వామి, జే కుమారి, సిహెచ్ సత్యనారయణ, పి అమూల్యరావు, ధనుంజయ నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

# 9న అభయాంజనేయ స్వామివారి సప్తమ వార్షికోత్సవం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఇందిరానగర్లోని శ్రీఅభయాంజనేయ స్వామివారి సప్తహ వార్షికోత్సవం ఈ నెల 9వ తేది ఉదయం 5 గంటల నుంచి ప్రారంభమవుతుందని ఆలయ నిర్మాణ కర్త, వారధి ట్రస్ట్ వ్యవస్థాపకులు వలవల తాతాజీతో కూడిన ఉత్సవ కమిటి శనివారం ప్రకటించింది. అభయాంజనేయ స్వామివారి సన్నిధిలో సప్తమ వార్షికోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. కేఎల్ఎన్.ధనకుమార్, ఆర్ఎస్ఆర్.రాజు, పెదవేగి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించనున్న పూజా, సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను వివరించారు.

# సిద్ధం బహిరంగ సభకు తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు...

ఉండి. ఫిబ్రవరి3. ప్రభాత వార్త : ఏలూరులో జరుగుతున్న సిద్ధం భారీ బహిరంగ సభకు ఉండి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో వైసీపీ శ్రేణులు తరలి వెళ్లారు. బస్సులు, కార్లు, మోటార్ సైకిల్, పై మండలంలో ఉన్న 19 గ్రామాలతో పాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వైసీపీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద సంఖ్యలు తరలి వెళ్లారు. నియోజకవర్గ ఇన్చార్జి పీవీఎల్ నరసింహారాజు జెండా ఊపి సిద్ధం భారీ బహిరంగ సభకు తరలించారు. తరలి వెళ్ళిన వారిలో గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి నాయకులు ఉన్నారు.



# నిడదవోలు లో ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

నిడదవోలు ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో రోటరీ క్లబ్ అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో స్థానిక రోటరీ ఆడిటోరియంలో ఉప్పులూరి వీరభద్రరావు ఆదిలక్ష్మి సరస్వతి గార్ల ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి శనివారం ఈ ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఆయుర్వేదం పట్ల ప్రజలకు నమ్మకం పెరగడంతో ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన వస్తుందని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 81 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కె



శ్రీవిద్య వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి శివకుమార్ గోన్నా బత్తుల రామారావు పోన్నా సుబ్రహ్మణ్యం కొత్తపల్లి నాగేశ్వరరావు చిక్కాల రాజా గోపిరెడ్డి శ్రీనివాస్ గిద్ద వేణు గరగ సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలకు రిజర్వేషన్లు పెంచాలి



పెనుమంట్ర, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: పెనుగొండ మండలం నడిపూడిలో మాలమహానాడు సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు సరెళ్ల శ్రీనివాస్(నల్లి రాజేష్ అన్న టీమ్ )పాల్గొన్నారు. ముందుగా శ్రీనివాస్ డాక్టర్ బి ర్ అంబేద్కర్ విగ్రహంనకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అరిపించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం యస్సి రిజర్వేషన్ లు పెంచాలన్నారు. మరియు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ లు అమలు చెయ్యాలన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగం ద్వారా లభించిన హక్కుల సాధనకు దళితలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆచంట నియోజకవర్గం ఉపాధ్యక్షులు పులిదిండి వెంకటేశ్వర్లు, పెనుగొండ మండలం అధ్యక్షులు చికిలే కృష్ణ బాబు, ఉపాధ్యక్షులు రొక్కల విజయగాంధి, నడిపూడి గ్రామ అధ్యక్షులు పినిపే జ్యోతి బాబు, యూత్ ఉపాధ్యక్షులు మానుకొండ వెంకట్, సరెళ్ల నాగరాజు, అరిగెల్లా పుల్లారావు, సంఘ పెద్దలు పినిపే డేవిడ్, కోట వెంకటేశ్వర్లు మానుకొండ సురేష్ మరియు యూత్ వారు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య ప్రజా యుద్ధానికి సిద్ధమా...?
# మాజీ మంత్రి పితాని



పెనుమంట్ర, ఫిబ్రవరి–03, ప్రభాతవార్త: ప్రభుత్వంపై ధిక్కారస్వరం వినిపిస్తే అప్రజాస్వామికంగా పోలీసు జూలుం తో భయపెట్టే పరిస్థితి నుండి ప్రజలు ఎదురు తిరిగే పరిస్థితి ఏర్పడిందని మాజీ మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ వైకాపా పై మండిపడ్డారు. శనివారం పెనుగొండ లోని చెరుకువాడ లో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించారు. ప్రజల నుండి అనూహ్య స్పందన రావడంతో పాటు మహిళలు నీరాజనాలు పలుకుతూ హారతులు పడుతున్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్ లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ సార్వత్రికఎన్నికల శంఖారావాన్ని పూరించేందుకు పశ్చిమగోదావరి జిల్లాలో సిద్ధం సభకు ముఖ్యమంత్రి మోహన్ రెడ్డి వస్తున్నారని, జన సమీకరణకు విద్యా సంస్థలను, వ్యాపార సంస్థలను మూసివేసి విద్యార్థుల పరీక్షలను వాయిదా వేసి అధికార దుర్వినియోగానికి జగన్ పాల్పడుతున్నారని అన్నారు. అంతిమంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజల ఆకాంక్షకు రాబోయేది తెలుగుదేశం జనసేన, ఉమ్మడి ప్రభుత్వం అని జోస్యం చెప్పారు. 175కు 165 స్థానాలు ఉమ్మడి కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగన్ కు పాలన చేతకాదని, ప్రజలు విశ్వసిస్తున్నారని ప్రజల్లోకి వెళితే టిడిపి జనసేనకు హారతులు పడుతున్నారని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ఎన్నికలు వస్తే చాలు చీరలు పెట్టడం, భోజనాలు పెట్టడం తప్ప నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది శూన్యం అని మండిపడ్డారు. మరో 10 15 రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో అభివృద్ధి చేస్తున్నట్లు రోడ్ల నిర్మిస్తున్నట్లు ప్రజలకు వాగ్దానాలు చేస్తున్నారని ఈ వాగ్దానాలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, తటా బుట్టా సర్దుకుని వెళ్లే రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిబలిజ సాధికార కమిటీ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్సీ మల్లుల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు ఛాంబర్ అధ్యక్షులు పిల్లి సత్తిరాజు, మండల పార్టీ అధ్యక్షుడు వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్, మాజీ జెడ్పిటిసిరొంగల రవికుమార్,మండల కార్యదర్శి గుత్తుల లోకేష్ ఆచంట నియోజకవర్గ పరిశీలికులు రుద్రరాజు వెంకటరామరాజు సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి , బీసీ సాధికార కమిటీ నరసాపురం పార్లమెంట్ అధ్యక్షులు చలుమూరి శ్రీనివాస్ లీగల్ సెల్ మండల అధ్యక్షులు వేంద్ర రవికుమార్ జనసేన జిల్లా ఉపాధ్యక్షులు వెంగళ దాసు దానయ్య జనసేన మండల అధ్యక్షుడు కొండవీటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రా కదలిరా బహిరంగ సభను జయప్రదం చేయాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : చింతలపూడిలో ఈ నెల 5వ తేదిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రా కదలిరా బహిరంగ సభను జయప్రదం చేయాలని పలువురు టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. లక్కవరంలో శనివారం జరిగిన మండల సమావేశంలో పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, మండల ప్రెసిడెంట్ సాయిల సత్యనారాయణ, జనసేన మండల అధ్యక్షుడు ఆకుల రాజేష్, పెనుమర్తి రామ్‌కుమార్, బొమ్మాజీ అనిల్, ఆకుమర్తి రామారావు, కుక్కల మాధవరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# న్యాయమూర్తులకు, న్యాయవాదులకు కంటి పరీక్షలు

భీమవరం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :పశ్చిమగోదావరి జిల్లా భీమవరం న్యాయస్థానముల సముదాయము వద్ద శనివారం భీమవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మ్యాక్సీవిజన్ కంటి ఆసుపత్రి భీమవరం వారిచే ఉచితంగా న్యాయమూర్తులకు,న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, న్యాయవాద గుమస్తాలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి . శ్రీ సత్యా దేవి ప్రారంభించి మాట్లాడారు. పని వత్తిడితో సమయానికి హాస్పిటల్ కి వెళ్లకపోవడం వల్ల కంటి సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి ఈ విధమైన శిబిరం దోహదపడుతుందన్నారు. అందరూ ఒకేచోట పరీక్షలు



చేయించుకోవడం ద్వారా సమస్య వున్న వారు జాగ్రత్తలు తీసుకోవచ్చున్నారు. భీమవరం లోని మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని, న్యాయవాదులు, ఉద్యోగులు, న్యాయవాద క్లర్క్స్ అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బి . అప్పలస్వామి, ఎ. పవన్ కుమార్, జి. సురేష్ బాబు, డి. ధన రాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మొగళ్ళ వెంకట రమణారావు, పరిపాలనాదికారి సీతా రామరాజు, ఎ. జి.పి యు . వరప్రసాద్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు. మ్యాక్సీవిజన్ కంటి ఆసుపత్రి సిబ్బంది బి. ఫణి కృష్ణ, పి. చిన్న, కె. దివ్య కాంతి పరీక్షలు నిర్వహించి తగిన సూచనలిచ్చి, అందరికీ ఫ్యామిలీ కూపన్ కార్డ్ లను ఇచ్చారు.

# ఫోటోగ్రఫీలో నూతన టెక్నాలజీని వినియోగించుకోవాలి

నిడదవోలు ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త) :ఫోటోగ్రఫీలో రోజురోజుకు వస్తున్న నూతన సాంకేతికతను ఫోటోగ్రాఫర్లు వినియోగించుకోవాలని పలువురు వక్తలు అన్నారు.తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలోని %ంఎం% ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నిడదవోలు ఏరియా ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు తూర్పుగోదావరి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఫ్యూజి ఫిల్మ్ వర్క్ షాప్ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఫ్యూజి ఫిల్మ్ మెంటర్ షేక్ హుస్సేన్ నూతనంగా వచ్చిన కెమెరాలకు ఉన్న లేటెస్ట్ టెక్నాలజీ గురించి ఫోటోగ్రాఫర్స్




కు వివరించారు. ఈ పోటీ తత్వంలో లేటెస్ట్ కెమెరాలు వాటి లో ఉన్న ఆప్షన్స్ ని ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు .ఇప్పుడున్న ఫోటోగ్రాఫర్స్ కు నికాన్, కెనాన్ కెమెరాల గురించి తెలుసు ఫ్యూజి ఫిల్మ్ కెమెరా గురించి ఫోటోగ్రాఫర్స్ కు ఆయన తెలియజేశారు , ఈ కార్యక్రమంలో నిడదవోలు ఏరియా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడ పూర్ణచంద్రరావు, కార్యదర్శి షేక్ సిరజుద్దీన్ , ఎన్ .రాజు , కట్టా .సుధాకర్ , ఎం వెంకటేశ్వరరావు,జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# పోలవరం నియోజకవర్గానికి బీజేపీ అభ్యర్థి దరఖాస్తు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : పోలవరం (ఎస్టీ) నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా తాను పోటీ చేయడానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి దరఖాస్తు అందజేశానని రాష్ట్ర ఎస్టీ మోర్చా జనరల్ సెక్రటరీ మొడియం శ్రీనివాసరావు శనివారం విలేఖర్లకు తెలిపారు. తాను ఎస్టీ కోయ సామాజికవర్గానికి చెందిన వాడినని, అగ్రికల్చరల్ బీఎస్సీ, ఎంఏ (పొలిటికల్ సైన్స్) వరకు చదివానని తన బయోడేటా ద్వారా అందజేశానన్నారు. ప్రధానిగా నరేంద్రమోడీ 2014లో పదవీ స్వీకరించిన అనంతరం బీజేపీలో చేరడం జరిగిందన్నారు. తాను పోలవరం అసెంబ్లీ నియోజకవర్గానికి బీజేపీ కన్వీనర్గా రెండేళ్ళు 2017–19, ఆదివాసీల అభ్యున్నతికి ఏపీ ఆంధ్రా వాసీ జాయింట్ కమిటికి వైస్‌చైర్మన్గా 2020 మే నుంచి పదవిలో ఉన్నానన్నారు. అందువల్ల తనకు పోలవరం నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అనుమతించవలసిందిగా కోరి ప్రార్థించడం జరిగిందన్నారు. 2014 నుంచి తాను బీజేపీలో చేసిన వివిధ పదవులు గురించి పార్టీ అభ్యున్నతికి అందించిన సేవలను ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పురందేశ్వరికి వివరించారు.

# తహసీల్దార్‌గా రమణయ్య హత్యకు తీవ్ర నిరసన

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : విశాఖ జిల్లాలో తహసీల్దార్గా పనిచేస్తున్న రమణయ్యపై తీవ్రంగా దాడి చేసి, హత్య చేయడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ పక్షాన జంగారెడ్డిగూడెం డివిజన్‌రెవెన్యూ ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది శనివారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ప్రదర్శన నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి సోమేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ కే.రమేష్‌తదితరులు పాల్గొన్నారు.




# పారిజాతగిరిలో శ్రీనివాసామృతం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారికి పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని, మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తులకుఅన్నప్రసాద వితరణ దాతల సహకారంతో జరిగింది. ఉభయదారులుగా సూపరవారిగూడెంకు చెందిన కోసూరి ప్రసాద్, రాజేశ్వరి, ఖమ్మం నివాసులు పి.రాజశేఖర్, జ్యోతి, కట్టవపొదలగూడెంకు చెందిన జీఎంజె.సూర్యలు వ్యవహరించారు. దాతలకు ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్, జి.రాఘవాచార్యులు స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాలు వేద పండితులు ఆశీస్సులతో సన్మానించారు. ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు పేరిచర్ల జగపతిరాజు, రెడ్డి



రంగప్రసాద్, కంది బాలకృష్ణారెడ్డి, దండు ధనరాజు పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు.

# ఐదేళ్ళల్లో రాష్ట్రానికి జగన్ తెచ్చిన కంపెనీలు 18...!

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్రంలో నిరుద్యోగ యువతను నట్టేట ముంచిన వ్యక్తి జగన్ అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు అన్నారు. చింతలపూడి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చెరుకూరి శ్రీధర్ స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దాసరి శేషు ప్రసంగించారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఏడు లక్షల మంది బీఈడి, డీఎడ్ అభ్యర్థులు ఈ రాష్ట్రంలో ఉండగా, కేంద్ర గణాంకాల ప్రకారం ఈ రాష్ట్రంలో 5,892 ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పగా ఇప్పుడు ఎన్నికల స్టంట్‌గా కేవలం 6100 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలకు సిద్ధం కావడం అంటే అది నిరుద్యోగ యువతను మోసం చేయడం కాదా ? అని శేషు ధ్వజమెత్తారు. విశాఖ రాజధాని విషయంలో ప్రజల్ని మోసగించారని ఆరోపించారు. రాష్ట్రానికి కేవలం 18 కంపెనీలురాగా, 9158 ఉద్యోగాలు వచ్చాయన్నారు. సిద్ధం సభ కోసం పరీక్షలను కూడా వాయిదా వేసి, స్కూలు బస్సుల్లో ప్రజల్ని తరలించడం దుర్మార్గమని ఆరోపించారు. ప్రజలు నిన్ను ఓడించడానికి సిద్ధ:గా ఉన్నారని,



రానున్న రోజుల్లో తెలుగుదేశం –జనసేన ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర సెల్ కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, చింతలపూడి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చెరుకూరి శ్రీధర్లు ప్రసంగిస్తూ ఈ నెల 5న చింతలపూడిలో జరగనున్న చంద్రబాబు నాయుడు రా కాదలిరా సభకు అధిక సంఖ్యలో రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. పట్టణ టీఎస్టీయుసీ అధ్యక్షుడు కొంచాడ ప్రసాద్, మండల ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి తాళ్ళూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు తరలివెళ్ళిన వైసీపీ నాయకులు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరులో శనివారం సీఎం జగన్మోహన్‌రెడ్డి సిద్ధం సభకు ప్రసంగాన్ని తిలకించడానికి, సభలో పాల్గొనడానికి శనివారం జంగారెడ్డిగూడెం పట్టణం, మండలం నుంచి అధిక సంఖ్యలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. జంగారెడ్డిగూడెంలో వైసీపీ సీనియర్ నాయకుడు మేడవరపు విద్యాసాగర్ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు (అంజి), జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, నాయకులు బత్తిన చిన్న,తాతకుంట్ల రవికుమార్, మానవత రమణమూర్తి, ఎల్వీఆర్, చిప్పాడ వెంకన్న, నేట్రు గణేష్, సంకు సురేష్, ఉగ్గం దుర్గాప్రసాద్, నేకూరి కిషోర్,



వెంపా ఐజీ, గంజి వినోద&, షేక్ అమీర్, పంది రాజా, గెద్దాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెకు పోదాం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : పల్లెకు పోదాం కార్యక్రమం శనివారం బీజేపీ రూరల్ మండల సమావేశం మండల అధ్యక్షుడు పారేపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జంగారెడ్డిగూడెంలో బుచ్చియాచారి ఇంటి వద్ద జరిగింది. ముఖ్య అతిథి జిల్లా కన్వీనర్ మధుసూదనరెడ్డి ప్రసంగించారు. చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ ఒంటెద్దు వరప్రసాద్, పట్టణాధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు, మానేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.



# అరుణోదయ శిక్షణ తరగతులు ప్రారంభం

వేలేరుపాడు,ఫిబ్రవరి 3 ప్రభాత వార్త :: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా పార్టీ అనుబంధ సంఘమైన అరుణోదయ సంస్కృతిక సమాఖ్య ఐదు రోజుల శిక్షణ తరగతులు జంగారెడ్డిగూడెం డివిజన్ స్థాయిలో వేలేరుపాడు మండలంలో చాగరపల్లి గ్రామంలో అరుణోదయ సంస్కృతికసమాఖ్య జంగారెడ్డిగూడెం డివిజన్ కార్యదర్శి కట్ట ముత్యాలరావు అధ్యక్షతన శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి అరుణోదయ సాంస్కృతిక సమైక్య జెండా ఆవిష్కరణ అరుణోదయ రాష్ట్ర నాయకులు గడ్డాల ముత్యాలరావు శిక్షణ తరగతులను సందర్శించి జండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జంగారెడ్డిగూడెం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎస్కే గౌస్ పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు వేలేరుపాడు మండల కార్యదర్శి సోయం చంద్రావు మాట్లాడుతూ మూడు విప్లవ పార్టీల కలయిక ఐక్యత సంబంధించి మార్చి 3న ఖమ్మంలో జరిగే జాతీయ స్థాయి బహిరంగ సభ విజయవంతం చేయాలని బూర్జువ కల సంస్కృతిక ని వ్యతిరేకిస్తూ ప్రజా కళలను పెంచి పోషించాలని అరుణోదయ సాంస్కృతిక సమైక్య కలతో ఆటపాటల ద్వారా ప్రజలలో వారి సందేశాలను తీసుకుపోవాలని అరుణోదయ సంస్కృతిక సమైక్య వ్యవస్థాపకుడు కానూరి వెంకటేశ్వరరావు అలియాస్ కానూరి తాత ఆశయాలను సాధించాలని ఖమ్మం లో జరిగే బహిరంగ సభకు జంగారెడ్డిగూడెం డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు కట్టం వీరస్వామి కారం సత్యవతి పార్టీ మండల నాయకులు మడకం నాగేశ్వరరావు కారం బాబురావు ప్రగతిశీల మహిళా సంఘం జంగారెడ్డిగూడెం డివిజన్ నాయకురాలు ఎస్కే ముని తోడం సీతమ్మ సోయం వసంత సున్నం దుర్గమ్మ మడివి లక్ష్మి సర్పంచులు కట్టం రాంబాబు సోడే విజయ మడివి రంగమ్మ ఉప సర్పంచ్ కుంజ సత్తిబాబు వుకే బుచ్చయ్య ఎంపీటీసీ కట్టం రత్తమ్మ అరుణోదయ సంస్కృతిక సమైక్య డివిజన్ అధ్యక్షులు వికే రవి నాయకులు మడకం ప్రకాష్ రావ్వవెంకటేష్ మచ్చ ప్రశాంత్ మడకం ఆర్తి మడకం అనుష కారం భాస్కర్ కంగాల రామన్న గొప్ప ధర్మయ్య రాజులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





విహారాలకు వెళుతున్నా అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా గమనించుకోవాలి.

**ఇరుగుపొరుగు...** చెబితే కాదు..గమనించడం ద్వారానే చిన్నారులు ఎక్కువగా నేర్చుకుంటారు. కుటుంబ సభ్యులతోపాటు ఇరుగుపొరుగు ప్రభ్యావం కూడా పిల్లలపై ఎక్కువేనట. అందుకే ముందు మీరు చుట్టుపక్కల వాళ్లతో సత్సంబంధాలు మెరుగుపరచుకోండి. చిరునవ్వుతో అందరినీ పలకరించండి.

# ఆ అయిదేళ్లు జాగ్రత్త..

**పిల్లల బంగారు భవిష్యత్తుకి బాల్యమే పునాదంటారు. అందుకే మొదటి అయిదేళ్లూ చాలా కీలకం. ఈ దశలోనే వారి ఎదుగుదల అంతా పూర్తవుతుంది. ఈ సమయంలో వారిపై ప్రభావం చూపే అంశాలనేకం. వాటి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. అవేంటంటే..**

**వాతావరణం..** పిల్లల ఆరోగ్యంగా ఎదగాలని బలమైన ఆహారం ఇవ్వడానికి ప్రాధాన్యం ఇస్తుంటాం కదా!కానీ చుట్టూ ఉండే వాతావరణం కూడా వారిపై ప్రభావం చూపుతుంది. గాలి, శబ్ద కాలుష్యాలు, గుమగూడిన జనం, వంటివి పిల్లల ఎదుగుదలపై దుష్ప్రభావాలు ఊపుతాయని తాజా పరిశోధనలు వెల్లడించాయి. అందుకే అయిదేళ్లలోపు పిల్లలకు ఇంటి వాతావరణంలోనే కాదు..బయటకు, అవతలివాళ్లూ సానూలంగా స్పందిస్తారు. వీలైనంతవరకూ కోపం, అరవడం వగైరాలకు దూరంగానూ ఉండాలి. ఈ తీరుతో పిల్లలు ఆరోగ్యకరమైన వాతావరణంలో పెరగగలుగుతారు.

**కాలుష్యం...** వాహనాలు, పరిశ్రమల నుంచి విడుదలయ్యే టాక్సిన్లు నాడీవ్యవస్థ మీద దీర్ఘకాలంలో దుష్ప్రభావం చూపుతాయి. అంతేకాదు..ఆస్తమా వంటి శ్వాసకోస సంబంధిత వ్యాధులకీ దారితీస్తాయి. అందుకే అలాంటి వాతావరణానికి దూరంగా.. సాధ్యమైనంత వరకు పచ్చదనం చుట్టూ ఉండేలా చూసుకోవాలి. రణగొణ ధ్వనులు లేని, కాలుష్య రహిత ప్రదేశాలకే ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడేపిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల సరిగా ఉంటుంది.

# రికార్డు పుటల్లోకి ఎక్కారీ సాహస నారి !

**మైనస్ 50 డిగ్రీల ఉష్ణోగ్రత, గంటకు 60 కిలోమీటర్ల వేగంతో వీచే శీతల గాలులు, ఎటుచూసినా మంచు తప్ప మనిషి కానరాడు. మరి, ఇలాంటి చోట నడవడమే ఓ సవాలను కుంటే.. ఎన్నో సాహసాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు బ్రిటిష్ ఆర్మీ ఆఫీసర్ హర్‌ప్రీత్ చాందీ. భారత సంతతికి చెందిన ఆమె.. అంటార్కిటికాను ఒంటరిగా చుట్టూస్తూ ఇప్పటికే పలు అరుదైన ఘనతలు సాధించారు. తాజాగామరో కొత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. మంచు ఖండంలో కేవలం 31 రోజుల్లోనే 1,130 కిలోమీటర్ల దూరం ఒంటరిగా, అత్యంత వేగంగా స్కీయింగ్ చేసిన తొలి మహిళగా రికార్డుల కెక్కారు చాందీ. మహిళలు గట్టిగా అనుకుంటే అసాధ్యమనేదే ఉండదని నిరూపించడమే తన సాహస యాత్రల లక్ష్యం అంటోన్న ఈ ఆర్మీ ఆఫీసర్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..**

ఓ వైపు వృత్తిని ప్రేమిస్తూ.. మరోవైపు తమ ప్రవృత్తులకు పదును పెడుతుంటారు కొంతమంది మహిళలు. హర్‌ప్రీత్ చాందీ కూడా ఇదే కోవకు చెందుతారు. భారత సిక్కు కుటుంబానికి చెందిన ఆమె కుటుంబ సభ్యులు బ్రిటన్‌లో స్థిర పడ్డారు. దాంతో చాందీ కూడా అక్కడే పుట్టారు. పెద్దయ్యే క్రమంలో సాహసాలపై మక్కువ పెంచుకున్న ఆమె. 2007 లో బ్రిటిష్ ఆర్మీలో చేరారు. ప్రస్తుతం అక్కడి 'ప్రాంతీయ పునరా వాస కేంద్రం'లో ఫిజియోథెరపిస్ట్‌గా విధులు నిర్వర్తి స్తున్నారు. ఈ క్రమంలో గాయపడిన సైనికులు, అధికారులకు శిక్షణ ఇవ్వడం, పునరావాసం కల్పించడం ఆమె విధి.

**ఆమె రికార్డు బద్దలు ....** ఇలా వృత్తిపరంగానే కాదు.. వ్యక్తిగతంగానూ అరుదైన సాహసాలు చేస్తూ మహిళల్లో స్ఫూర్తి నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నారు చాందీ. ఈ ఆలోచనతోనే మంచు ఖండం అంటార్కిటికాను చుట్టేస్తూ అనితర సాధ్యమైన రికార్డులు సృష్టిస్తున్నారామె. తాజాగా మరో రికార్డును తన సిగలో చేర్చుకున్నారు చాందీ. అంటార్కిటికాలోని హెర్క్యులస్ ఇన్‌లెట్ నుంచి దక్షిణ ధృవం వరకు.. సుమారు 1.130 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 3 రోజుల 13 గంటల 19 నిమిషాల్లో నడిచారామె. దీంతో అటార్కిటికాలో ఒంటరిగా, అత్యంత వేగంగా స్కీయింగ్ చేసిన తొలి మహిళగా చరిత్రకెక్కారు చాందీ. నవంబర్ 26తో తాను మొదలుపెట్టిన ఈ సాహసయాత్రను డిసెంబరు 28తో పూర్తి చేశారు. దీంతో కెనెడా మహిళ కరోలిన్ కొటె రికార్డును బద్దలుకొట్టారు చాందీ. ఈ దూరాన్ని 33 రోజుల్లో పూర్తిచేశారు. నేను చేసిన గత సాహసపాల కంటే ఇది భిన్నమైంది. ఎందుకంటే ఇది వేగంతో ముడిపడి ఉంది. దీనికి తోడు ఇక్కడి ప్రతికూల వాతావరణ పరిస్థితులు ప్రతిక్షణం నాకు సవాలుగా మారాయి. వాటిని ఎదుర్కొంటూ, 75 కిలోల స్లెడ్జ్ (అత్యవసర వస్తువుల, ఆహార పదార్థాలతో కూడిన ప్యాకింగ్)ను లాగుతూ రోజులో సగటున



12-13 గంటలు నడిచేదాన్ని. గత రికార్డును బద్దలు కొట్టాలన్న లక్ష్యంతోనే యాత్ర ప్రారంభించా. అనుకున్నది సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది. అంటూ తన ఆనందాన్ని పంచుకున్నా చాందీ.

**సాహసాలతో సహవాసం !.....** సాహసాలతోనే సహవాసం చేసే ఈ ఆర్మీ డాక్టర్. గతంలోనూ పలు అరుదైన రికార్డులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. ఈ క్రమంలోనే అల్ట్రా మారథాన్స్‌లో భాగంగా సహారా ఎడారిని చుట్టేశారు. ఇక అంటార్కిటికాను చుట్టేయాలన్న లక్ష్యంతో 2022లో దక్షిణ ధృవానికి చేరుకొని.. ఒంటరిగా ఈ సాహస యాత్ర పూర్తిచేసిన మొదటి వర్ణ మహిళ (శ్వేత జాతీయురాలు కాని మహిళ)గా చరిత్ర సృష్టించారు. ఈ మంచు ఖండంలో ఒంటరిగా, ఎవరి సహాయం లేకుండా.. అత్యధిక దూరం ప్రయాణించిన తొలి మహిళగా, తొలి వ్యక్తిగా రెండు గిన్నిస్ రికార్డులు తన సొంతం చేసుకున్నారామె. ఇక తాజాగా అత్యధిక వేగంగా అంటార్కిటికాలో స్కీయింగ్ చేసి మరోసారి రికార్డు పుటల్లోకి ఎక్కారీ సాహసనారి. ఇలా తాను చేసే సాహస ప్రయాణాల్ని లైవ్ మ్యాప్‌లతో పాటు, వాయిస్ బ్లాగ్‌లు, ఫొటోలు, వీడియోల రూపంలో ఎప్పటికప్పుడు పోషల్ మీడియాలో పంచుకుంటారు చాందీ.

**కఠోర సాధనతోనే సాధ్యమైది ....** అంటార్కిటికా వంటి మంచు ఖండానికి ఎదురీదాలంటే.. ఎందుకు ముందు నుంచే కఠోర సాధన చేయాల్సి ఉంటుంది. చాందీ కూడా నెలల పాటు శ్రమించి ఈ సాహస యాత్రలకు సిద్ధపడుతుంటారు. ఇందుకోసం ఫ్రెంచ్ ఆల్ప్స్ పర్వతాల్లో నైపుణ్యాలు నేర్చుకున్నారామె. ఐస్‌ల్యాండ్ కొండపై నడిచారు. అంతేకాదు. గ్రీన్‌ల్యాండ్ ఐస్ షీట్‌పై సుమారు 27 రోజులపాటు గడిపారు. వీటికి తోడు స్లెడ్జింగ్ అలవాటు చేసుకోవడానికి అధిక బరువున్న టైర్‌ను నడుముకు కట్టుకొని లాగడం ప్రాక్టీస్ చేశారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. ఇలాంటి కఠోర సాధనే తనను ధైర్యంగా ముందుకు నడిపిస్తుందంటున్నారు చాందీ.

**ఏదైనా సాధించగలం...** మన మనసులో ఎన్నో ఆలోచనలుంటాయి. సాహసాలు చేయాలన్న తపన ఉంటుంది. కానీ 'అది నా వల్లేం అవుతుంది.' అనుకుంటారు చాలామంది. కానీ స్వీయ నమ్మకం ఉంటే ఎంత కష్టమైన పనైనా సునాయాసంగా పూర్తి చేసేయచ్చంటున్నారు చాందీ. నేను వృత్తిని ఎంతగా ప్రేమిస్తానో.. సాహసాలనూ అంతకంటే ఎక్కువగా ఆరాధిస్తాను. అంటార్కిటికాను చుట్టేయాలన్న ఆలోచన కొన్నేళ్ల క్రితమే వచ్చింది. అయితే ఆ సమయంలో ఇది నా వల్ల అవుతుందా అనిపించింది. కానీ అదే ఆలోచనతో మన చుట్టూ గిరిగీసుకోవడం కరక్ట్ కాదని ఆ తర్వాత తెలుసుకున్నా. ఏదైనా చేయగలిగే సత్తా మన సొంతం. అది సాధ్యం కావాలంటే ముందు మనల్ని మనం నమ్మాలి. అంటూ మహిళల్లో ధైర్యాన్ని, స్ఫూర్తిని నూరిపోస్తున్నారీ లేడీ ఆఫీసర్. తన అసలు పేరు కంటే 'పోలార్ ప్రీత్'గానే ప్రపంచ వ్యాప్తంగా చాందీ.. విమెన్ ఇన్ డిఫెన్స్ అవార్డ్స్-2022లో భాగంగా ఉమన్ ఆఫ్ ది ఇయర్ పురస్కారాన్ని అందుకున్నారు.





# ఈ అలవాట్లకు గుడ్‌బై చెబితే మంచిది..

**పెళ్లి, పిల్లలు.. కారణం ఏదైనా విరామ తర్వాత కెరియర్ తిరిగి మొదలు పెట్టాలంటే మనసులో ఎన్నో అనుమానాలు. ఇవి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీస్తాయి. కెరియర్‌లో వెనకబడేట్టు చేస్తాయి. కొన్ని అలవాట్లు.. ఆలోచనలకు గుడ్‌బై చెబితే అనుకున్న విధంగా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చంటున్నారు నిపుణులు.**

విరామం తర్వాత ఉద్యోగంలో చేరడానికి చాలామంది అధైర్యపడు తుంటారు. వెనకడుగు వేస్తారు. అలాకాకుండా వెళ్లానుకుంటున్న రంగంపై అవగాహన పెంచుకొని, నైపుణ్యాలు సంపాదించుకోవాలి. మార్పు అనగానే భయపడపోకుండా యథాతథంగా స్వీకరించడానికి సిద్ధంకండి. మొదట్లో ఇబ్బంది పడ్డా.. కొన్నాళ్ల తర్వాత దీనికే ఇత భయపడ్డానా అని నవ్వుకుంటారు. లక్ష్యం లేకుండా పనిచేయడం అంటే కళ్లకు గంతలు కట్టుకుని దారితెన్నూ లేకుండా నడవడంలాంటిది. అలా కాకుండా అ అయిదేళ్లలోపు పదోన్నతి పొందాలి. ఇన్ని ప్రాజెక్టులు పూర్తిచేయాలని లక్ష్యాలు పెట్టుకోండి. దాన్ని చేరుకోవడానికి మిమ్మల్ని మీరు మోటివేట్ చేసుకుంటూ పనిచేయండి. వైఫల్యాలెదురైనా అవి సహజమే అనుకొని మళ్లీ మీ ప్రయత్నం మీరు చేయండి. క్రమంగా అనుకున్న స్థాయికి చేరుకుంటారు. ఇబ్బందులెన్నెదురైనా అనుకున్నది సాధించేవరకు ప్రయత్నం విరమించకూడదని ఉన్నతస్థానాల్లోని మహిళలు తమ అనుభవాల్ని చెబుతుంటారు.

అది నూటికి నూరుపాళ్లూ నిజం. జట్టు సభ్యుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాల్సిన నాయకత్వ బాధ్యతలు ఇస్తే.. అసాధ్యం.. నావల్ల కాదు వంటి మాటలు అనొద్దు. ఇలా మాట్లాడటం వల్ల సభ్యులం దరిలోనూ అపనమ్మకం ఏర్పడుతుంది. ప్రతికూల ఆలోచ నలు, ఆత్మన్యూనతలను తరిమేయడాన్ని సాధనతో సాధించండి. ❑

**చెలి చిట్కా** మందారపూలను తైలంగా చేసి తలకు రాసుకుని అర గంట తర్వాత స్నానం చేస్తే తలలోని చుండ్రు పోతుంది.



# ఘుమఘుమలాడే స్నాక్స్

**చల్లచల్లటి సాయంత్రం వేళ వెచ్చవెచ్చటి చిరుతిళ్లు తింటూ వేడివేడిగా టీ తాగుతుంటే.. ఈ నిమిషం ఇలా ఆగిపోతే బాగుండు అనిపించదా చెప్పండి? తరచూ తినే పకోడీలూ, సమోసాలకు బదులు.. ఆదివారం పూట ఈ ఘుమఘుమలాడే ప్రత్యేక స్నాక్స్ చేసి చూడండి. ఇంటిల్లిపాదీ ఆనందించండి !**

## మద్దూర్ వడ

**కావలసినవి :** బియ్యప్పిండి, ఉల్లి తరుగు-అర కప్పు చొప్పున, ఉప్మా రవ్వ, మైదాపిండి-పావు కప్పు చొప్పున, పచ్చిమిర్చి-3, వెన్న-టేబుల్ స్పూన్, కొత్తిమీర తరుగు-2 టేబుల్ స్పూన్లు, ఇంగువ-చిటికెడు, కరివేపాకు-2 రెబ్బలు, ఉప్పు-అర చెంచా, నూనె-తగినంత.

**తయారీ :** ఒక వెడల్పు పాత్రలో బియ్యప్పిండి, ఉల్లి తరుగు, ఉప్మారవ్వ, మైదాపిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, కరివేపాకు, ఉప్పు, ఇంగువ, వెన్న, తగినన్ని నీళ్లు వేసి, చపాతీ పిండిలా కలపాలి. పిండిని బాగా మర్దించి చిన్న ఉండలుగా తీసుకుని, చేత్తో అప్పాలుగా ఒత్తుకుని కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేదాకా వేయించాలి అంతే.. కరకరలాడుతూ నోరూరించే 'కర్నాటక మద్దూర్ వడలు' తయారైపోతాయి. తిని ఆనందించడమే తరువాయి. ఇవి కొబ్బరి లేదా పుదీనా పచ్చడితో మరింత బాగుంటాయి.



## కుర్ఖి పొంగనాలు

**కావలసినవి :** నూనె-2 చెంచాలు, ఆవాలు, జీలకర్ర-చెంచా చొప్పున, కరివేపాకు రెబ్బలు-రెండు, క్యారెట్ తురుము, ఉల్లితరుగు-అర కప్పు చొప్పున, కొబ్బరి తురుము- రెండు టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి-3, చిక్కటి దోశ పిండి లేదా ఇడ్లీపిండి-3 కప్పులు, ఇంగువ పావు చెంచా, కారం-చెంచా, నూనె ఉప్పు-తగినంత కొత్తిమీర తరుగు-పావు కప్పు.

**తయారీ :** కడాయిలో నూనెకాగాక.. ఆవాలు, జీలకర్రవేయాలి ఆవాలు చిటపటలాడాక కరివేపాకు రెబ్బలు, ఉల్లితరుగు, పచ్చిమిర్చి ముక్కలు, క్యారెట్ తురుము వేయాలి. అవి కాస్త వేగాక కొబ్బరి తురుము వేసి ఒక నిమిషం వేయించి దించేయాలి. దోశ లేదా ఇడ్లీ పిండిలో వేయించిన మిశ్రమం, కొత్తిమీర తరుగు, కారం, ఉప్పు, ఇంగువ వేసి కలపాలి. పొంగనాలు పాన్ గుంటల్లో కాస్త నూనె, సిద్ధంగా ఉన్న పిండిని గరిటెడు చొప్పున వేసి మూత పెట్టాలి. రెండు వైపులా కాలనిచ్చి తీసేస్తే సరిపోతుంది.



## పొటాటో చీజ్ బాల్స్



**కావలసినవి :** చీజ్-200 గ్రా, బంగాళదుంపలు-3, మయోనీస్-చెంచా, మిరియాల పొడి, పార్స్లీ పొడి (కొత్తిమీర తరహా ఆకు పొడి)- అర చెంచా చొప్పున మొక్కజొన్న పిండి, బ్రెడ్ పొడి-అర కప్పు చొప్పున, ఉప్పు-తగినంత, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** చీజ్‌ను చిన్న ముక్కలుగా కట్‌చేసి పక్కనుంచాలి. బంగాళదుంపలను ఉడికించి, పొట్టు తీసి చెంచా మయోనీస్, ఉప్పు మిరియాల పొడి, పార్స్లీ పొడి (కొత్తిమీర తరహా ఆకు పొడి) వేసి మెదపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని.. అరచేతిలో చిన్న రొట్టెలా ఒత్తి.. దాని మధ్యలో ఒక్కో చీజ్ ముక్కను ఉంచి, అంచులతో కప్పేసి బాల్స్ సిద్ధం చేసుకోవాలి. రెండు చిన్న పాత్రలు తీసుకుని, ఒకదాంట్లో మొక్కజొన్న పిండి, రెండో దాంట్లో బ్రెడ్ పొడి వేయాలి. ఒక్కో బాల్‌నూ రెండిట్లోనూ ముంచి తీయాలి. అన్ని టినీ అలా సిద్ధం చేశాక.. నూనెలో వేయిస్తే సరి.. రుచకరమైన పొటాటో చీజ్ బాల్స్ రెడీ ! ఇవి గ్రీన్ చెట్నీ లేదా టొమాటో సాస్‌తో తింటే మరింత టేస్టీగా ఉంటాయి.

## వెజిటబుల్ చాప్

**కావలసినవి :** మిరియాలు, సోంపు ధనియాలు, జీల కర్ర- అర చెంచా చొప్పున, యాలకుల-రెండు, దాల్చిన చెక్క-అంగుళం ముక్క, కారం, ఆమ్‌చూర్ పొడి-చెంచా చొప్పున, బ్లాక్ సాల్ట్-అరచెంచా, నూనె-తగినంత, పచ్చి మిర్చి-రెండు, క్యారెట్, బీట్‌రూట్ తరుగు-పావు కప్పు చొప్పు న, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, పంచదార-చెంచా, వేయించిన పల్లీలు-రెండు టేబుల్ స్పూన్లు, కొత్తిమీర తరుగు- చారెడు, బంగాళ దుంపలు-నాలుగు, కోటింగ్ కోసం : మైదా పిండి- అరకప్పు, మొక్కజొన్న పిండి, బ్రెడ్‌పొడి-పావు కప్పు చొప్పున.



**తయారీ :** ప్యాన్‌లో మిరియాలు, సోంపు, ధనియాలు, జీలకర్ర, యాలకులు, దాల్చినచెక్కలను సన్నసెగ మీద రెండు మూడు నిమిషాలు వేయించాలి. బంగారు రంగులోకి మారిన తర్వాత మంచి వాసన వస్తుంది. సెగ తీసేసి, చల్లారనిచ్చి గ్రైండ్ చేసి, ఆమ్‌చూర్ పొడి, కారం, బ్లాక్ సాల్ట్ కలపాలి. కడాయిలో ఒక టేబుల్‌స్పూన్ నూనె వేసి తాలింపు దినుసులు వేయాలి. అవి వేగిన తర్వాత పచ్చిమిర్చి ముక్కలు, క్యారెట్, బీట్‌రూట్ తరుగు, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి వేయించాలి. రెండు నిమిషాల తర్వాత తయారుచేసుకున్న గరం మసాలా, పంచదార, వేయించిన పల్లీలు, కొత్తిమీర తరుగు, ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదిపిన బంగాళదుంపల ముద్ద వేయాలి. అన్నిటికీ మసాలా పట్టేలా కలియ తిప్పుతూ రెండు నిమిషాలుంచి దించేయాలి. మిశ్రమం చల్లారాక, చిన్న ఉండలుగా తీసుకుని చేత్తో మెదుపుతూ సిలిండర్ ఆకృతులుగా చేసుకోవాలి. కోటింగ్ కోసం ఒక పాత్రలో మైదా, మొక్కజొన్న పిండివేసి, కొన్ని నీళ్లతో పూతపిండి కలపాలి. అది మరీ జారుగా లేదా మరీ గట్టిగా ఉండకూడదు. మరోపాత్రలో బ్రెడ్ పొడి తీసుకోవాలి. వెజిటుల్ చాప్స్‌ను ముందు పిండిలో, తర్వాత బ్రెడ్‌పొడిలో.. ఇలా రెండుసార్లు ముంచి తీయాలి. వాటిని కాగిన నూనెలో బంగారురంగు వచ్చేదాకా వేయించి కొద్దిగా ఉప్పు చల్లితే సరిపోతుంది. రెండుసార్లు కోటింగ్ ఇవ్వడం వల్ల మరింత క్రిస్పీగా ఉంటాయి. నూనెలో వద్దనుకుంటే అవెన్‌లో 200 డిగ్రీల వద్ద పావుగంట బేక్ చేయొచ్చు. చాప్స్ ఎక్కువుంటే. జిప్‌లాక్ కవర్లో ఉంచి ఫ్రిజ్‌లో పెట్టి, కావాలను కున్నప్పుడు వేయించుకోవచ్చు. వీటిని పశ్చిమ బెంగాల్ వాసులు మహా ఇష్టంగా తింటారు.

## క్రిస్పీ వెజ్ స్ప్రింగ్ రోల్స్



**కావలసినవి :** టొమాటో, బంగాళదుంప ముక్కలు, మైదా పిండి-అర కప్పు చొప్పున, క్యారెట్ ముక్కలు, పచ్చి బఠాణీలు, మొక్కజొన్న పిండి-పావు కప్పు చొప్పున, పచ్చిమిర్చి-2, శొంఠి పొడి, వెల్లుల్లి పొడి, కారం, పసుపు-పావుచెంచా చొప్పున, ఛాట్ మసాలా-చెంచా, కొత్తిమీర తరుగు-చారెడు, ఉప్పు-తగినంత, నూనె- వేయించేందుకు సరిపడా.

**తయారీ :** కడాయిలో నూనె రెండు టేబుల్ స్పూన్లు వేసి ఉల్లి తరుగు వేయించాలి. అది కాస్త వేగాక.. పచ్చిమిర్చి, క్యారెట్ ముక్కలు, టొమాటో, బంగాళదుంప ముక్కఉ, వెల్లుల్లిపొడి, శొంఠి పొడి, కారం, ఉప్పు, పసుపు ఛాట్ మసాలా వేసి మద్యలో కలియ తిప్పుతూ పది నిమిషాలు వేయించాలి. అవి వేగాక కొత్తిమీర తరుగు వేసి దించేయాలి. ఒక పాత్రలో మైదాపిండి, మొక్కజొన్న పిండి, కాస్త ఉప్పు, తగినన్ని నీళ్లతో పిండి కలపాలి. పెనం మీద పావు చెంచా నూనె వేసి, కంచెతో అడుగుభాగమంతా పరచుకునేలా చేసి, పిండిలో బ్రష్‌ను ముంచి అదుతూ మొత్తం సర్దాలి. కాస్త కాలగానే తీసేయాలి. ఇలా అతి పల్చటి రొట్టెలు తయారయ్యాక.. ఒక్కో దాని మీద వేయించిన కూరగాయల మిశ్రమం చెంచాడు వేయాలి. ముందు కుడి, ఎడమల్లో మడిచి తర్వాత కింది నుంచి పైకి రోల్ చేయాలి. మడిచేటప్పుడు రొట్టెలకు కాస్త పచ్చిపిండి రాస్తే. విడిపోకుండా రోల్స్ బాగా అంటుకుంటాయి. వీటిని కాగుతున్న నూనెలో వేయించుకుంటే సరి. రుచకరమైన క్రిస్పీ వెజ్ స్ప్రింగ్ రోల్స్' తయారైపోతాయి. ❑

## వారంలో ఒక రోజు..

వారంలో ఒక రోజు ఆహారంలో భాగంగా ఘన పదార్థాలను మానేసి, కేవలం ద్రవపదార్థాలను మాత్రమే తీసు కోవాలి. ఇలా చేస్తే, శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు తాగాలి. అలాగే పండ్లు మాత్రమే తినడం వల్ల కూడా శరీరంలో మలినా లు పలు పలికి పోతాయి. ❑



అంతర్వాణి

# దేవుడితో సహవాసం

'నేను మీ కాజ్ఞా పించువాటిని చేసిన యెడల, మీరు నా స్నేహితులై యుందురు' (యోహాను 15:14), 'నా స్నేహితుడైన అబ్రాహాము సంతానమా' (యెషయా 41:8).

దేవాదిదేవుడైన యేసుప్రభువు మనల్ని తన స్నేహితులుగా భావిస్తున్నారు. 'నా స్నేహితుడైన అబ్రాహాము సంతానమా' అంటే మనమందరం విశ్వాసం బట్టి అబ్రాహాము సంతానంగా మార్చబడ్డాం. కాబట్టి దేవుడు మనల్ని కూడా స్నేహితులుగా చేసుకున్నారు. మనం ఆయన ఆజ్ఞల్ని పాటిస్తే దేవుడి స్నేహితులుగా ఉండగలం. దేవుడి ప్రేమ ఎంత గొప్పదో దీన్నిబట్టి మనకు అర్థమవుతున్నది. 'సమీపింపరాని తేజస్సులో ఆయన మాత్రమే వసించుచు అమరత్వముగలవాడై యున్నాడు' (1తిమోతి 6:16). ఆకాశమహాకాశాలను పట్టజాలని దేవుడు, దేవతలందరికంటే మహత్వం గలవాడు అయిన దేవుడు మనతో తన సహవాసం కలిగి ఉండాలని తపిస్తున్నాడు. దేవుడితో అన్యోన్యత గలవారు ఎవరైనా ఆయనకు విరోధంగా పాపం చేయలేరు. పాపం వారిపై విజయాన్ని పొందదు. అలాగని మనం ఎలాంటి తప్పులు చేయకుండా ఉండలేం. అయితే పరిశుద్ధాత్మ మనల్ని ఆ తప్పులను ఒప్పింపచేసి, దేవుడిని క్షమాపణ వేడుకుని, తిరిగి ఆయన సహవాసంలో ముందుకు వెళ్లేల్లా చేస్తుంది. తీగ చెట్టుతో అంటిపెట్టుకున్నంత వరకు ఆ తీగ పెరుగుతూనే ఉంటుంది. ఫలాలను ఇస్తుంది. అలాగే మనం కూడా నిత్యం దేవుడిపై ఆధారపడి జీవిస్తుంటే తప్పనిసరిగా ఆత్మఫలాలను పొందగలం. దేవుడి పరిచర్యలో ముందుకు సాగిపోగలం. ప్రియులారా! మనం దేవుడి ప్రేమను లోతుగా అర్థం చేసుకుని, ఆయనతో పెనవేసుకుని జీవించడమే అన్నింటికంటే గొప్ప పరిచర్య. మనం ఎన్ని గంటలు ప్రార్థిస్తున్నాం అనిగాని, ఎన్నివేల మందికి సువార్తను ప్రకటిస్తున్నాం, ఎంతగొప్పగా పరిచర్యను చేస్తున్నాం అనేవి ఏవీ దేవుడి దృష్టిలో గొప్పవి కావు. ఆయనను పెనవేసుకుని, ఆయన చిత్తానుసారంగా పరిచర్యను చేయడమే దేవుడి ఉద్దేశం. కాబట్టి కొత్తసంవత్సరం రెండవ మాసంలో ప్రవేశపెట్టిన దేవుడికి ప్రీతికరమైన జీవితాన్ని జీవిద్దాం.



-పి.వాణిపుష్ప

### బుమ్రా దెబ్బకు కుదేలైన

# ఇంగ్లండ్ బ్యాటర్లు!

## రెండోరోజు ఆటముగిసేసరికి 143 పరుగుల ఆధిక్యం

**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తో తొలిటెస్టులో భంగపాటుకు గురైన టీమిండియా రెండోటెస్టులో జూలు విదిలిస్తోంది. ఓపెనర్ యశస్విజైస్వాల్ డబుల్‌సెంచరీతో తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులకు ఆలౌట్ అయింది భారత్. స్టార్‌పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా ఆరువికెట్లతో చెలరేగడంతో ఇంగ్లీష్ జట్టును 253 పరుగులకే బౌలర్లు కుప్పకూల్చారు. దీనితో తొలతి ఇన్నింగ్స్‌లో భారత్‌కు 143 పరుగుల ఆధిపత్యం కనిపించింది. ఓవర్‌నైట్ స్కోరు 336/6తో రెండో రోజు ఆటప్రారంభించిన భారత్ మరో 60 పరుగులు జోడించి చివరి నాలుగు వికెట్లు నష్టపోయింది. 179 పరుగులతో బ్యాటింగ్‌కొనసాగించిన జైస్వాల్ తన కెరీర్‌లో తొలి డబుల్‌సెంచరీని నమోదుచేసాడు. మిగతా బ్యాటర్లలో కనీసం ఒక్కరు కూడా 35 పరుగుల మార్కుచేరుకోకపోవడం గమనార్హం. దీనితో భారత్ 112 ఓవర్లలో 396 పరుగులకు ఆలౌట్ అయింది. ఇంగ్లండ్ బౌలర్లలో జేమ్స్ ఆండర్సన్ మూడు, షోయబ్‌బషీర్‌మూడు, రెహాన్ అహ్మద్‌మూడు టామ్ హార్ట్లీలు ఒకటి వికెట్‌తీసారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు మంచి బోణీ లభించింది. ఒకదశలో 22.2 ఓవర్లలో 114/1తో నిలిచింది. ఓపెనర్ జాక్‌క్రాలీ 78 బంతుల్లో 76 పరుగులుచేసాడు. ఇక ఇప్పటినుంచి టీమిండియా స్టార్‌పేసర్ బుమ్రా వికెట్ల వేట మొదలయింది. తొలుత జోరూట్‌ను క్యాచ్‌ఔట్‌చేసిన బుమ్రా ఆ తర్వాతక ళ్లుచెదిరే బంతితో ఓలీపోప్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసాడు. అదే తరహా బంతితో బెన్‌స్టోక్స్ 47 భరతం పట్టాడు. దీనితో ఇంగ్లండ్ వేగంగా వికెట్ల నష్టపోయింది. చివరకు 253 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా ఆరువికెట్లతో సత్తాచాటాడు. కుల్దీప్ యాదవ్‌మూడు అక్షర్‌పటేల్ ఒకటి వికెట్‌తీసారు. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాకు 143 పరుగులు ఆధిక్యంలభించింది. తర్వాత బ్యాటింగ్‌ప్రారంభించిన భారత్‌రెండోరోజు ఆటముగిసేసమయానికి ఐదు ఓవర్లలో వికెట్‌నష్టపోకుండా 28 పరుగులుచేసింది. రోహిత్‌శర్మ 13,యశస్విజైస్వాల్ 15 పరుగులతోక్రీజులో ఉన్నారు. దీనితోభారత్ ఆధిక్యం 171 పరుగులకు చేరింది. మూడోరోజు టీమిండియా ఇదే జోరు కొనసాగిస్తే ఇంగ్లండ్‌ముందు భారీ టార్గెట్‌ను ఉంచొచ్చు. తొలిటెస్టులో ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలంటే రెండో ఇన్నింగ్స్‌లోనూ భారత బానయటర్లు మెరరగైన ప్రదర్శన చేయడం ఎంతో అవసరం.



### టీమిండియా యువ సంచలనం..

## ద్విశతకం బాదేసిన యశస్వి జైస్వాల్

**విశాఖపట్టణం:** టీమిండియా యువ బానయటర్‌యశస్విజైస్వాల్ ఇంగ్లండ్‌తోజరుగుతున్న రెండో టెస్టులో డబుల్‌సెంచరీచేసాడు. సిక్స్‌తోసెంచరీపూర్తి చేసుక్ను జైస్వాల్ ఫోర్‌కొట్టి డబుల్‌సెంచరీ సాధించాడు. దీనితో తనక ఎరీర్‌లో తొలిసారిగా ఈఫీట్‌ను సాధించాడు. టెస్టులోభారత్‌తరపున చిన్న వయసులో ద్విశతకంచేసిన మూడో ప్లేయర్‌గా 22 ఏళ్ల జైస్వాల్ నిలిచాడు. అంతకుముందు వినోద్‌కాంబ్లీ 21 ఏళ్ల 35 రోజుల్లో 1993లో ఇంగ్లండ్‌తో ఈఫీట్‌సాధించి చిన్నవయసులో డబుల్‌సెంచరీచేసిన భారత ప్లేయర్‌గా నిలిచాడు. అదేరకాంబ్లీ 21 ఏళ్ల 55 రోజులకు మరోసారి ఈఫీట్‌సాధించాడు. అదే ఏడాది జింబాబ్వేపై ఈ ఘనత సాధించాడు. 21 ఏళ్ల 283 రోజులత వయసులో సునీల్ గవాస్కర్‌సైతం డబుల్‌సెంచరీచేసాడు. తాజాగా జైస్వాల్ 22 ఏళ్ల 37 రోజుల్లో డబుల్‌సెంచరీమార్కును కొట్టేసాడు. ఓవర్‌నైట్ స్కోరు 179తో రెండోరోజు బ్యాటింగ్ ప్రారంభించిన జైస్వాల్ అదే దూకుడుతో ఆడాడు. 277 బంతుల్లో రెండొందల మార్కును దాటాడు. రెండోరోజు ఆటప్రారంభమయిన కాసేపటికే రవిచంద్రన్ అశ్విన్ 20 ఔట్ అయ్యాడు. ప్రస్తుతం యశస్వితోపాటు కుల్‌దీప్‌యాదవ్‌కూడాక్రీజులో కొనసాగాడు.

## నేపాల్ క్రికెట్ జట్టుకు భారత్‌లో శిక్షణ

### బిసిసిఐ జైషాతో నేపాల్ క్యాన్ బహాదూర్ చర్చలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రికెట్‌కుపెద్దన్నగా వ్యవహరిస్తున్న బిసిసిఐ మరోసారి అంతర్జాతీయ క్రికెట్‌లో మరోదేశానికి చేయూతనిస్తోంది. యుద్ధంతో కొట్టుమిట్టాడుతున్న తమ దేశక్రికెటర్లకు సాయం అందించాలని వచ్చిన ఆఫ్ఘనిస్తాన్‌క్రికెట్‌కు ఊతమిచ్చినట్లే ఇపుడు పొరుగుదేశం నేపాల్‌కు సాయం అందిస్తోంది. నేపాల్ క్రికెట్ జట్టుకు శిక్షణ, మౌలికవసతుల కల్పన, బెంగళూరులో ఆటగాళ్లకు అవసరమైన వైద్యసదుపాయాలు



అందించేందుకు బిసిసిఐ ముందుకొచ్చింది. క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ నేపాల్ (క్యాన్)అధ్యక్షుడు చతుర్ బహాదుర్ బిసిసిఐ కార్యదర్శి జైషాను ఢిల్లీలో కలిసి కీలక అంశాలపైచర్చలు జరిపారు. అమెరికా వేదికగా టి20 ప్రపంచకప్ జరగాల్సి ఉన్న నేపథ్యంలోనేపాల్‌క్రికెట్ జట్టుకు ఢిల్లీలో శిక్షణ ఇప్పించాలని చతుర్ జైషాను కోరినట్లు తెలుస్తోంది. ఇందుకు జైషా కూడా సానుకూలంగానే స్పందించారు. ఈవిషయమై బిసిసిఐ కార్యవర్గంతోచర్చించి నిర్ణయం చెపుతామని జైషా నేపాల్ బహాదుర్‌కు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. టి20 ప్రపంచకప్ నాటికి మౌలికసమస్యలు అధిగమించాలని చూస్తున్నారు. అన్ని వీలయితే ఫిబ్రవరిలో నేపాల్ జాతీయ జట్టుతోపాటు అండర్19 జట్లు ఢిల్లీలో శిక్షణ పొందుతాయి.



## నిప్పులు కురిపించిన జస్‌ప్రీత్ బుమ్రా

### పేసర్ దెబ్బకు ఆరువికెట్లు డౌన్

**విశాఖపట్టణం:** టీమిండియా స్టార్‌పేసర్ యార్కర్ దెబ్బకు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ సైతం నోరెళ్లబెట్టాడు. తన బౌలింగ్‌తోరెండో టెస్టులో బుమ్రా ఇంగ్లండ్ బ్యాటర్లను వణికించాడు. ఇన్‌స్వింగర్, ఔట్ స్వింగర్స్‌తోపాటు బుల్లెట్ యార్కర్లతోప్రత్యర్థిని ముప్పుతిప్పలుపెట్టాడు. గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నిలకడగా బంతులు సంధిస్తూ బౌలింగ్‌లో వేరియేషన్స్ చూపించడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు అయోమయంలో పడ్డారు. బుమ్రా బుల్లెట్ యార్కర్‌కు ఓలీపోప్ క్లీన్‌బౌల్డ్‌కాగా స్టన్నింగ్ స్వింగర్లకు జోరూట్, జానీ బెయిర్‌స్టోలు క్యాచౌట్‌గా క్రీజును వీడారు. ఇక నిలకడగా ఆరుతూ భారత బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ నిలిచిన బెన్‌స్టోక్స్ సైతం బుమ్రా ఇన్‌స్వింగర్‌కు క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఈ బాల్ డెలివరీకి బెన్‌స్టోక్స్ నోరెళ్లబెట్టాడు. బ్యాట్‌ను కిందపడేసి ఇలాంటి బంతులను ఎలా ఆడాలి అంటూబుమ్రానుప్రశంసించాడు. ఈ సిరీస్‌లో బుమ్రా బౌలింగ్‌లోబెన్‌స్టోక్స్ క్లీన్ బౌల్డ్ అవడం రెండోసారి. హైదరాబాద్ టెస్టులోనూ బుమ్రా బౌలింగ్‌లోనే బెన్‌స్టోక్స్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. తాజా వికెట్‌తో బుమ్రా టెస్టుల్లో 150 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. టెస్టుల్లో అత్యంత వేగంగా ఈ ఫీట్‌సాధించిన భారతబౌలర్‌గా రెండో ఆసియా ప్లేయర్‌గా బుమ్రా రికార్డు సాధించాడు. ప్రస్తుతం బెన్‌స్టోక్స్ వికెట్‌కు సంబంధించిన విడియో నెట్టింట వైరల్ అయింది. కాగా బుమ్రా 150 వికెట్లమైలురాయిని అందుకున్నాడు. 34 టెస్టుల్లో ఈరికార్డుసాధించాడు. రెండో ఆసియా క్రికెటర్‌గా నిలిచాడు. 27 మానయచ్‌లో పాకిస్తాన్ మాజీ పేసర్ వకార్ యూనిస్ 150 వికెట్లు పడగొట్టి బుమ్రాకన్నా ముందున్నాడు. బుమ్రా తర్వాత ఇమ్రాన్‌ఖాన్ 37, షోయబ్ అక్తర్ 37 మ్యాచ్‌ల్లో 150 వికెట్లమైలురాయి అందుకున్నారు. 150 వికెట్లకోసం బుమ్రా 6781 బంతులువేసాడు. బుమ్రా తర్వాత ఉమేశ్‌యాదవ్ 7661, మహ్మద్ షమీ 7755,కపిల్‌దేవ్ 8378, అశ్విన్ 8380బంతులేసి ఈఫీట్‌సాధించారు. టెస్టుల్లో బుమ్రాకు ఐదు వికెట్లు అందుకోవడం వరుసగా పదవ సారి. కాగా ఈమ్యాచ్‌లో బుమ్రా 45 పరుగులిచ్చి ఆరువికెట్లు తీస్తే కుల్దీప్‌యాదవ్‌మూడు వికెట్లు తీసాడు. అక్షర్‌పటేల్‌కు ఒక వికెట్ దకినకంది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులకు ఆలౌట్ అయింది.



## మరో బిడ్డకు తండ్రి కాబోతున్న విరాట్ కోహ్లీ!

**ముంబయి:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ మరోసారి తండ్రి కాబోతున్నాడు. కుటుంబంతో ఎక్కువ సమయం గడపాలనే ఇంగ్లండ్‌తో తొలిరెండు టెస్టులకు కోహ్లీ దూరంగా ఉన్నాడు. ఈ అంశాన్ని కోహ్లీఫ్రెండ్ దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు ఎబిడివిలియర్స్ సోషల్‌మీడియాలోప్రకటించాడు. యూట్యూబ్‌లైవ్‌లో ఏబీడీ ముచ్చట్లలో విరాట్‌కోహ్లీతో చాటింగ్‌చేసానని, ఎలా ఉన్నావని అడిగానని క్షేమంగా ఉన్నట్లుచెప్పాడన్నాడు. కుటుంబంతో కొంత సమయం గడుపుతున్నాడు. అందుకే ఇంగ్లండ్‌తో మొదటి రెండు టెస్టుమ్యాచ్‌లకు గూరంగా ఉన్నట్లు భావిస్తున్నా. కోహ్లీ రెండో బిడ్డ ఈప్రపంచంలోకి రాబోతోంది. ఇపుడు ఆతడు తన కుటుంబంతో ఉండటం ముఖ్యం. విరాట్ తన ఫ్యామిలీకే ప్రాధాన్యత ఇస్తున్నాడని చాలామంది భావిస్తుండొచ్చు. కానీ అది తప్పు. కోహ్లీని మేం కూడా మిస్ అవుతున్నామని అన్నాడు. 2021లో వామిక జన్మించగా ఇపుడుఅనుష్క మరో బిడ్డకు జన్మనివ్వబోతోంది. కోహ్లీ తల్లికూడా అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఇంగ్లండ్‌తో రెండు టెస్టులకు దూరంగా ఉన్నాడనివార్తలొచ్చాయి. వాటిని కోహ్లీ సోదరుడు వికాస్ కొట్టిపారేసాడు. తమ తల్లి ఆరోగ్యగానే ఉందని ఇన్‌స్టాలో వెల్లడించాడు.

## ఎస్‌బిఐ నికర లాభం రూ.9,163 కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** భారత్‌లో అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు భారతీయ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఫిబ్రవరి 3న కీలక ప్రకటన చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక ఫలితాల్ని విడుదల చేసింది. ఈ సమయంలో ఏకీకృత ప్రాతిపదికన ఈ బ్యాంకు నికర లాభం ఏకంగా 35 శాతం పడిపోయింది. ఈ సారి నికర లాభం రూ.9,163 కోట్లుగా నమోదైనట్లు వెల్లడించింది. అంతకుముందు ఆర్థిక సంతవ్సరం ఇదే సమయంలో నికర లాభం ఏకంగా రూ.14,205 కోట్లుగా ఉంది. ఇప్పుడు నికర లాభం ఐదు బ్రోకరేజీ సంస్థల అంచనాల్ని అందుకోలేక పోయింది. అంచనా రూ.13,525 కోట్లుగా ఉండగా, అంతకంటే దాదాపు రూ.4 వేల కోట్లు లాభం తక్కువగా వచ్చింది. ఇక నికర వడ్డీ ఆదాయం రూ.39,815 కోట్లుగా ఉంది. ఇక్కడ కూడా అంచనాల్ని అందు కోలేదు. అంచనా రూ.40,304 కోట్లుగా ఉంది. ఇక బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 2.42 శాతంగా ఉన్నాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో 3.14 శాతంగా ఉండగా, ఇప్పుడు 2.42 శాతానికి దిగొచ్చింది. ఇక నికర ఎన్‌పిఎ గత త్రైమాసికానికి 0.64 శాతానికి చేరింది. అంతుకు ముందు త్రైమాసికంలో 0.77శాతంగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి 9నెలలు అంటే ఏప్రిల్-డిసెంబర్ వరకుబ్యాంకు ఆదాయం రూ.40,378 కోట్లుగా ఉంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలలతో పోలిస్తే 20.40 శాతం పెరిగింది. అంతకుముందు ఇది రూ.33,538 కోట్లుగా ఉంది. అన్ని సెగ్మెంట్లను చూస్తే బ్యాంకు యేడాది వ్యవధిలో చూస్తే 14.38 శాతం వృద్ధి కనబర్చింది. కార్పొరేట్‌అడ్వాన్సులు రూ.10లక్షల కోట్లు దాటాయి. ఎస్ఎంఇ అడ్వాన్సులు రూ.4 లక్షల కోట్లు దాటాయి. ఎస్‌బిఐ షేరు విషయానికి వస్తే కిందటి రోజు 0.05 శాతం పెరిగి రూ.648 వద్ద సెషన్ ముగించింది. ఈ బ్యాంకు మార్కెట్ విలువ రూ.5.80 లక్షల కోట్లుగా ఉంది. గత 5 రోజుల వ్యవధిలో ఈ స్టాక్ దాదాపు 5శాతం పెరిగింది. 6 నెలల్లో 13శాతం పెరిగింది. యేడాది కాలంలో దాదాపు 20శాతం పెరిగింది.



## తగ్గిన బంగారం ధరలు..

**ముంబై, ఫిబ్రవరి 3:** దేశీయంగా బంగారం ధరలు కొంతకాలంగా స్థిరంగా, స్వల్ప తగ్గుదలను నమోదు చేస్తున్నాయి. దీంతో భారతీయ కొనుగోలుదారులు వారాంతంలో కొనుగోళ్లకు సిద్ధం అవుతున్నారు. దీంతో శనివారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.200 తగ్గింది. ఈ క్రమంలో చెన్నైలో రూ.58,700లుగా ఉండగా, ముంబైలో రూ.58,100గా, ఢిల్లీలో రూ.58,250గా, కోల్‌కతాలో రూ.58,100, బెంగళూరులో రూ.58,100, కేరళలో రూ.58,100, జైపూర్‌లో రూ.58,250, వడోదరలో రూ.58,150, కోయంబత్తూరులో రూ.58,700, మధురైలో రూ.58,700, మంగళూరులో రూ.58,100, నాసిక్‌లో రూ.58,300, అయోధ్యలో రూ.58,250, బళ్లారిలో రూ.58,100, నోయిడాలో రూ.58,250, గురుగావ్‌లో రూ.58,250గా కొనసాగుతున్నాయి. అదేవిధంగా 24 క్యారెట్ల బంగారం ధరపై రూ.220 తగ్గింది. దీంతో చెన్నైలో 64,040, ముంబైలో రూ.63,380, ఢిల్లీలో రూ.63,530, కోల్‌కతాలో రూ.63,380, బెంగళూరులో రూ.63,380, కేరళలో రూ.63,380, జైపూర్‌లో రూ.63,530, వడోదరలో రూ.63,430, కోయంబత్తూరులో రూ.64,040, మధురైలో రూ.64,040, మంగళూరులో రూ.63,380, నాసిక్‌లో రూ.63,410, అయోధ్యలో రూ.63,530, బళ్లారిలో రూ.63,380గా, నోయిడాలో రూ.63,530,గురుగావ్‌లో రూ.63,530గా ఉన్నాయి. అదేవిధంగా విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర 58,100 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 63,380 రూపాయలుగా కొనసాగాయి. ఇదే క్రమంలో వెండి ధర కేజీకి 1000 రూపాయలు తగ్గి 77వేల రూపాయల వద్ద కొనసాగింది.



## పేటిఎంకి కోట్లలో నష్టం.. పెట్టుబడిదారులు దివాలా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** ఆర్‌బిఐ తీసుకున్న నిర్ణయం తర్వాత పేటిఎం షేర్లు వరుసగా క్షీణిస్తున్నాయి. కంపెనీ ప్రభావం కనిపిస్తుంది. మరోవైపు స్టాక్ మార్కెట్‌లో విపరీతమైన వృద్ధి కనిపిస్తోంది. సెన్సెక్స్‌లో 1200 పాయింట్లకు పైగా పెరుగుదల కనిపిస్తోంది. పేటిఎంషేర్లు శుక్రవారం 20 20శాతం క్షీణించి రూ.487.05కు చేరాయి. ఎన్ఎస్ఇలో 20శాతం తగ్గి రూ.487.20కి చేరుకుంది. డేటా ప్రకారం కంపెనీ షేర్లు ఒక రోజు ముందు కూడా 20శాతం వరకు క్షీణించాయి. కంపెనీ షేర్లు రూ.608.80 వద్ద ముగిశాయి. ఈ క్షీణత కారణంగా కంపెనీ షేర్లు 52 వారాల కనిష్టస్థాయికి చేరుకున్నాయి. కంపెనీ వాల్యుయేషన్ వివరాల్లోకి వెళితే రెండు రోజుల్లోనే భారీ నష్టం షేర్లు అతలాకుతలం అయ్యి రెండు రోజుల్లో కంపెనీ ఇన్వెస్టర్లు రూ.17 వేల కోట్లకుపైగా నష్టపోయారు. రాబోయే రోజుల్లో పేటిఎం షేర్లు మరింత క్షీణించవచ్చని నిపుణుల అభిప్రాయపడుతున్నారు. ఆర్‌బిఐ పేటిఎం పేమెంట్ బ్యాంకును నిషేధించింది. గత రెండు ట్రేడింగ్ రోజులుగా స్టాక్ మార్కెట్లలోని పేటిఎం షేర్లలో దీని శాతం పడిపోయాయి. ఫిబ్రవరి 29, 2024 తర్వాత ఏ కస్టమర్ ఖాతా,ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్, వాలెట్, ఫాస్టాగ్‌లలో డిపాజిట్లు లేదా టాప్-అప్‌లనుఅంగీకరించవద్దని భారతీయ రిజర్వ్‌బ్యాంకు పేటిఎంపేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్‌ని బుధవారం కోరింది. దీని తర్వాత కంపెనీ షేర్లు నిరంతరం పతనమవుతున్నాయి. బిఎస్ఇలో షేర్లు వాటిల్లింది. డేటా ప్రకారం కంపెనీ మార్కెట్‌విలువ కూడా రూ.17,378.41 కోట్లు తగ్గి రూ.30,93.59 కోట్లకు చేరుకుంది. పేటిఎంని నిర్వహిస్తున్న వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్, పేటిఎం పేమెంట్స్ సర్వీసెస్ నోడల్ ఖాతాలను ఫిబ్రవరి 29లోపు వీలైనంతత్వరగా మూసివేయాలని ఆర్‌బిఐ ఆర్డర్‌లో పేర్కొంది.

## కెవైసి అప్‌డేట్‌లపై ఆర్‌బిఐ వార్నింగ్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** కెవైసి అప్‌డేట్‌ల విషయంలోజాగ్రత్తగా ఉండాలని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ఇండియా ప్రజలను హెచ్చరించింది. కెవైసి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని సంస్థలతో పత్రాలను పంచుకోవద్దని సూచించింది. కెవైసి అప్‌డేట్‌ల పేరుతోతరుచుగా మోసాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని నివారించడానికి జాగ్రత్తలు పాటించాలని కోరుతూ ఆర్‌బిఐ తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఇలాంటి మోసాలకు సంబంధించి రిజర్వ్ బ్యాంకు గతంలో కూడా ప్రజలను హెచ్చరించింది. కెవైసి పత్రాలు లేదా వాటి కాపీలను తెలియని, గుర్తింపులేని వ్యక్తులు లేదా సంస్థలతో పంచుకోవద్దని పేర్కొంది. అలాగే అకౌంట్ లాగిన్ యూజర్ నేమ్, పాస్‌వర్డ్, కార్డు సమాచారం, పిన్,పాస్‌వర్డ్, ఒటిపిలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించింది. సాధారణంగా ఇటువంటి మోసాలు ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్, ఇ-మెయిల్స్ వంటి వాటి ద్వారా జరుగుతున్నాయని ఆర్‌బిఐ పేర్కొంది. ఇలా వచ్చిన వాటికి స్పందించి వ్యక్తిగత సమాచారం. అకౌంట్ లాగిన్ వివరాలను బహిర్గతం చేయడం, సందేశాలలో అందించిన లింక్‌ల ద్వారా అనధికారిక లేదా ధ్రువీకరించని యాప్‌లను ఇన్‌స్టాల్ చేయడం వంటివి చేస్తూ కస్టమర్లు మోసపోతున్నారని వివరించింది. కెవైసి అప్‌డేట్ కోసం అభ్యర్థన వచ్చినప్పుడు నిర్ధారణ కోసం నేరుగా మీ బ్యాంకు, సంబంధిత ఆర్థిక సంస్థను సంప్రదించాలని ఆర్‌బిఐ సూచించింది. బ్యాంకు, ఫైనాన్స్ సంస్థల కాంటాక్ట్ నంబర్, కస్టమర్ కేర్ ఫోన్ నంబర్‌ను దాని అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే పొందాలని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. ఏదైనా సైబర్ మోసం జరిగినప్పుడు కస్టమర్‌లు వెంటనే బ్యాంకు, ఫైనాన్స్ సంస్థకు తెలియ చేయాలని సూచించింది.




# వాణిజ్యం

## ఈవీల ఉత్పత్తి, ఎగుమతులపై వోక్స్‌వ్యాగన్ నజర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** జర్మనీకి చెందిన వాహన తయారీ సంస్థ వోక్స్‌వ్యాగన్ భారత మార్కెట్లో తన ఎంట్రీ-లెవల్ ఎలక్ట్రిక్ వాహనాన్ని (ఈవీ) విడుదల చేయనున్నట్లు కంపెనీ ఇండియా సిఇఒ పీయూష్ అరోరా తెలిపారు. ఈ దశాబ్దం ద్వితీయార్థంలో ఎలక్ట్రిక్ వాహనాలు తెచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని, అందుకోసం భారీ పెట్టుబడులకు కూడా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఫోక్స్‌వ్యాగన్ గ్రూప్ భారత మార్కెట్లో ఐదు విదేశీ బ్రాండ్లకు చెందిన వాహనాలను విక్రయిస్తోంది. వాటిలో ఆడి, పోర్షె మాత్రమే ప్రస్తుతం దేశీయంగా ఈవీలను విక్రయిస్తున్నాయి. 'భారత మార్కెట్లో ఈవీల విస్తరణ మరీ అంత వేగవంతంగా ఉండకపోవచ్చని భావిస్తున్నాం. అందుకే దేశీయంగా ఉత్పత్తి చేసి ఎగుమతులు చేపట్టే అవకాశాలను పరిశీలిస్తున్నాం. భారత్‌లో నియంత్రణ, భద్రతాపరమైన మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరిగింది. గతంలో దేశం నుంచి ఎగుమతిచేయడం సంక్లిష్టంగా ఉండేదని' పీయూష్ అరోరా వివరించారు. భవిష్య త్తులో ఎగుమతులు మరింత పెరుగుతాయని, తమకు ఈ విభాగంలో మారుతీసుజుకి, హ్యుండాయ్ లాంటి కంపెనీలు పోటీగా ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. వోక్స్‌వ్యాగన్ బ్రాండ్ కింద ఎగుమతులు 80శాతానికిపైగా పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు స్కోడా ఎగుమతులు నాలుగు రెట్లు పెరిగాయని స్పష్టం చేశారు. అందుకే దేశీయంగా ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి, ఎగుమతులపై దృష్టిసారించినట్లు పేర్కొన్నారు.



## ఢిల్లీవెరీ లాభాలు భేష్..

**ముంబై, ఫిబ్రవరి 3:** దేశంలో కొన్నాళ్లుగా స్టార్టప్ కంపెనీల హవా నడుస్తోంది. ఒక్కపక్క కొన్ని కంపెనీలు తమ వ్యాపారాలను నిలుపుకోవడానికి అవసరమైన నిధులు లేక ఆందోళన చెందుతుంటే, మరికొన్ని మాత్రం లాభాల్లోకి ప్రవేశిస్తూ పెట్టుబడిదారులకు కనకవర్షం కురిపిస్తున్నాయి. లాజిస్టిక్స్ వ్యాపారంలో స్టార్టప్ కంపెనీగా ఉన్న ఢిల్లీవేరీ నిలిచింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను కంపెనీ ఇటీవల ప్రకటించగా, తొలిసారిగా రూ.11.7కోట్ల నికర లాభాన్ని సాధించినట్లు కంపెనీ నివేదించింది. ఈ కాలంలో కంపెనీ ఏకీకృత నికర ఆదాయం రూ.2,194 కోట్లకు చేరుకుంది. ఇది గత త్రైమాసికంలో నమోదైన ఆదాయం రూ.1,941 కోట్ల కంటే 13శాతం అధికం. అలాగే యేడాది కిందట ఇదే కాలంలో కంపెనీ ఆదాయం రూ.1,823 కోట్లుగా నిలిచింది. యూనికార్న్ లాజిస్టిక్స్ సంస్థ 2024 జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో దాని నికర నష్టాన్ని రూ.103 కోట్లుగా నివేదించిన విషయం విదితమే. అలాగే 2023 త్రైమాసికంలో దాని నికర ఏకీకృత నష్టం రూ.195.6కోట్లుగా ఉంది. ప్రస్తుతత్రైమాసికంలో కంపెనీఎబిటా రూ.183కోట్లుగా ఉన్నట్లు ప్రకటించింది. కంపెనీ పీక్ డిమాండ్ ఉన్న సమయంలో కూడా నెట్‌వర్క్ నాణ్యత పటిష్టంగా కొనసాగించగలిగిందని కంపెనీ ఎండి అండ్ సిఇఒ సాహిల్ బారువా అన్నారు. కంపెనీ నిరంతరం మార్కెట్ డైనమిక్స్‌కు అనుగుణంగా మెరుగైన పనితీరును కనబరుస్తూ లాభదాయకతను సాధించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.